REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
B. SAMBHU PRASAD

Vol. 26 { మద్రాసు 5-12-39 మంగళవారము MADRAS, TUESDAY DECEMBER 5, 1939 { No. 216

ఆంధ్రుల అద్వితీయమగు
మ్యూచుయల్ భీమా సంస్థ
ఏజన్సీ అర్హతనైజరు మరతులకు, భీమా పథకాయములకు పే రెన్నిక గాంచిన
ఇండియస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ,లిమిటెడ్.
మచిలీపట్టణం

టెండరులు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

విశ్వవిద్యాలయ భవనములకు లైట్నింగు కండక్టర్లు అమర్చుటకు గాను సీల్డు టెండర్లు వాల్టేరులోని ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారుచే 1939-వ సంవత్సరము డిసెంబరు 12-వ తేది మంగళవారము మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకొనబడును. ఒకరూపాయి చెల్లించిన ప్లాను మరియు స్పెసిఫికేషన్ రిజిస్ట్రారునుండి బడయవచ్చును.

వాల్టేరు, 1—12—1939 } రిజిస్ట్రారు.

టెండరులు.

సీలువేయబడిన టెండర్లు ఈ దిగువ పనులకు కృష్ణా జిల్లాబోర్డు ఇంజనీరుగారిచే వారి ఆఫీసులో చిలకలపూడిలో 20—12—1939 తారీఖు సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

(1) కైకలూరు-కలిదిండిరోడ్డు 3/8 మైలులో పోలరాజుకాలవమీద రీ ఇనుఫోర్సుడు సిమెంటు కాంక్రీటు దూలములతో 25 అడుగుల పొడుగు గల ఒక ఖానా వంతెన కట్టుటకు (షుమారు ఖరీదు రు. 20,000/-)

(2) కైకలూరు త్రిప్పలు రోడ్డు 1/4 మైలులో పోలరాజు ముగుసుకాలవమీద ఒక్కొక్క ఖానా 14 అడుగులు చొప్పున ఆరుఖానాల వంతెన కట్టుటకు (షుమారు ఖరీదు రు. 14,500)

ప్లానులు, పని మొత్తముల అంచనా, పని వివరములు, టెండరు ఫారము అగ్రిమెంటు వగైరా రికార్డుల నకళ్లు ఒక్కొక్క పని రు. 5/- చొప్పున కృష్ణా జిల్లాబోర్డు ఇంజనీరు ఆఫీసు చిలకలపూడి మండి తెప్పించుకొనవచ్చును. ఈ మొత్తము తిరిగి వాపసు చేయబడదు.

చిలకలపూడి. 3-12-1939 } పి. కె. ముఖర్జీ, జిల్లాబోర్డు ఇంజనీరు, కృష్ణా.

నోటీసు

మదరాసు
హైకోర్టు జూడికేచరు
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్డిక్షన్
ఓ. పి. 260 నెంబరు ఆఫ్ 1939.

1886 సం॥ యాక్టు 22 లో సవరింపబడిన 191 ఇండియన్ కంపెనీస్ యాక్టు 7 విషయమున మరియు

ది ఆదోని మ్యూచుయల్ బెనిఫిట్ పర్మెనెంటు ఫండు లిమిటెడ్.
(మరియు మూలధనము తగ్గింపు) విషయమున,

పిటిషనర్లు: ది ఆదోని మ్యూచుయల్ బెనిఫిట్ పర్మెనెంటు ఫండు లిమిటెడ్ (మరియు మూలధనము తగ్గింపు) ఆదోని.

పైన ఉదహరించిన ఫండు మూలధనమును రూ 3,99,960 ల నుండి రూ 1,00,000 లకు తగ్గించవలెనని కోరు తీర్మానమును పృచ్ఛపరచుటకై పిటిషన్ పై కోర్టులో దాఖలు చేయబడినదని ఇందు మూలమున తెలియజేయడమైనది. 1939-వ సం॥ నవంబరు నెల 30-వ తేది ఈఫండు క్రెడిటర్లని ఆమోదింపబడిన వారి జాబితాను ఆదోనిలోని ఈ ఫండు ఆఫీసులో గాని లేక మదరాసు, 363 ఎస్ప్లనేడులో నున్న ఎటార్నీ ఆఫీసులో గాని ఒక రూపాయి చెల్లించి తనిఖీ చేయవచ్చును.

పైన తెలిపిన తేదినాటికి, ఇప్పుడు గూడ పై ఫండు క్రెడిటర్లుగా నున్నట్టియు, ఈ జాబితాలో చేరనట్టియు, జాబితాలో తమ పేరు చేరవలెనని కోరునట్టివారు 1939-వ సంవత్సరం డిసెంబరు 16-వ తేదిగాని లేక అంతకుముందుగా గాని తమ పేరు, అడ్రెసు క్లెయిము వివరములు, వకీలు, అటార్నీ లేక అడ్వకేటు ఉన్నచో వారి పేరు, అడ్రెసు, పిటిషనర్ల అటార్నీ, 363 ఎస్ప్లనేడు, మదరాసునకు తెలియజేయవలెను. అటుల చేయనిపక్షమున మూలధనము తగ్గింపు సూచనకు అభ్యంతరము తెలుపుటకు వీరికి అవకాశముండదు.

మదరాసు యీ 1939 సం॥ డిసెంబరు 5-వ తేది

మదరాసు, 5-12-39 } బి. ఎస్. నరసింహం, పిటిషనరు అటార్నీ.

అమృతాంజనము వారి
40 సం॥

తామరతైలము
తామరతైలము, తీట, ఏమరుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే దినములలో నిర్మూలము చేసి చర్మమును తిరిగి పూర్వస్థితికి తెచ్చును

పాడర్ బాక్స్

దంతచూర్ణము
పండ్లి పోటును బోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను నోముటకు బాగుగానుండును.
డబ్బి 1 కి 0-2-0.

బ్లాక్ స్టోన్ ఆయిల్ యింజన్లు
సింగల్ సిలెండరు హారిజాంటిల్ టైపు.



VOLKART BROS
ENGINEERS

వాల్కార్టు బ్రదర్సు,
ఇంజనీర్లు, 115/116 ఆక్మినియర్ స్ట్రీట్
మద్రాసు. బెంగుళూరు, కొచ్చిన్,
కోయంబత్తూరు, బెజవాడ.

నెం. 22.

శ్రీ దుర్గాకళామందిరము
1-12-39 శుక్రవారము
మొదలు
సరస్వతీటాకీస్ వారి గొప్ప తెలుగుటాకీ
ద్రౌపదీ
వస్త్రాపహరణం
కీ॥ శే॥ యడవల్లి, దొమ్మేటి,
మిస్టర్ సి. యస్. ఆర్;
వేమూరి గగ్గయ్య, చొప్పల్లి.
మిస్ కన్నాంబా, నగరాజకుమారి,
కీ॥ శే॥ రామతిలకం వగైరా.

ఫాన్సీ లివర్ రిస్టు వాచ్ రు. 2-12-0

చిన్నసైజు 5 సం॥లు గ్యారంటీ. నుంచ్రని రకము, చదరము ఒక వలచదరము ఖరీదు రు 2½. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వర్ణము గలది రు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలో నున్నమాదిరి లేడీవాచ్ రు 6/0 రాళ్లతోకూడ గోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/, పాలబర్పు ప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta.

కావలెను.

పట్టుబట్టలు, చీరలు అమ్ముటకు రు 100 లు శీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చు వేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు గట్టవలసిన అవసరము లేదు. తోడినవో ఉచితముగా నివరములు, కాంపిల్సు పంపబడును.

Alfred Palace, Ludhiana.

మీకు ఇదే మంచి సమయం

పగడాలు, నల్లపూసలు మొదలయినవి తావళములు చుట్టించుటకు, బహు చౌకలో మానద్దబంగారముతో సమానముగా ఛాయగలిగి, శాశ్వతముగా ఉపయోగించే తీగ దొరకును. తులము 1-కి రూ 5/- మాత్రమే. ఈ ధరలో ఇంత నాణ్యమైన తీగ మరెక్కడా లేదు. నల్లపసితో పట్టు నువిరా. అర్జరుతో పట్టు పంపువారికి పోస్టేజి ఉచితము.

పి. యస్. రాసు & కో., బెజవాడ.

NOTIFICATION

Honorary Medical Officers Qualified in allopathy willing to serve without honororium in the following institutions as per conditions laid down in G. O. No 305 P. H. dated 28-1-39 may apply in the Prescribed form noting Special Qualifications.

1. L. F Dispensary Chintalapudy.
2. ,, Kovvur.
3. ,, Attili.
4. ,, Achanta.
5. ,, Tadepalligudem.
6. L. F. Hospital Nidadavole.

Intending Candidates may apply before 31—12—39.

District Board Office, West Godavary, Ellore. Dated 8—11—39. | (Sd) M.Rangayya, President.

బుధవారము డిసెంబరు 6-వ తేది రాత్రి 9-30 గంటలకు | గురువారము డిసెంబరు 7-వ తేది సా॥ 6-15 రా॥ 9-30 | శుక్రవారము డిసెంబరు 8-వ తేది సా॥ 6-15 రా॥ 9-30

న్యూ ఎలిఫిన్‌స్టన్ New Elphinstone
అత్యద్భుత రంగప్రదర్శనము మదరాసు రానున్నది!
భారతకళా ప్రవీణుడగు ఉదయశంకరు ప్రదర్శించునది:
ఉదయ శంకరు
మరియు
20 మంది నృత్యము చేయువారు 20 మంది గాయకులు
క్రొత్త సంగీతము! క్రొత్త సాంప్రదాయకమైన నాట్యము!!
వేషము వేసుకొని ఆడే క్రొత్త ఆటలు!!! క్రొత్త సాంకేతికము!!!!
రేట్లు—రిజర్వుడు: రు. 7 మరియు 5/- అన్‌రిజర్వుడు: రు. 3/8; రు 2-4 & రు 1-2
స్త్రీ పాసులు పాంతము నిలిపివేయబడినవి
వసూలైన పైకమంతా భారతకళా పోషణకు వినియోగింపబడును
బుధవారము 6-వ తేది రాత్రి 9-30 గంటలకు ప్రారంభ ప్రదర్శనమునకు
గవర్నరుగారు విచ్చేయుదురు
గమనింపు:— శుక్రవారము కార్యక్రమము మార్చబడును.

మీ ప్రపంచ మంతా - మీ టేబిల్ మీదనే!

ఒక సెకండులో మీరు మీ మిత్రులతోగాని, డాక్టరుతోగాని, మిస్టుతోగాని, పోలీసుతోగాని టెలిఫోన్ డయలును త్రిప్పినంతమాత్రము చేసే మాట్లాడగలుగుట యెంత ఆనందమును కలిగించునో మీరు ఆలోచింపుడు! టెలిఫోను ద్వారా అనేకమందికి అందుబాటులో నుండుటచే ప్రాణమునకు రక్షణ, సుఖము, సంతోషము మరింత కలుగుచున్నవి.

రేట్లు:— నెలకు రు 16 అ నుండి రు 18 అ. సంవత్సరము రు 168 అ నుండి రు 192 అ. కనీసము మైలు 2 నెలలు. అమర్చుటకు ఫీజు రు 10 అ. చేతి మైక్రో సెట్ నెల 1-కి అదనముగా 8 అణాలు. టెలిఫోను ఉంచినచో మీకు చుంటియా లాభించును.



IT PAYS TO OWN A
TELEPHONE
INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT No. 3

జీవిత భీమాలలో
"భారత్"
దారి చూపుచున్నది
ప్రజా విశ్వాసముయొక్క ప్రబల నిదర్శనము
చెల్లించిన క్లెయిముల మొత్తము
రూ. 1,70,00,000 మించినది
లైఫ్ ఫండ్సు రూ. 1,95,00,000 మించినది
మొత్తము ఆస్తులు
రూ. 2,10,00,000 మించినది
1938 సం॥లో ముగించిన కొత్త వ్యాపారము
రూ. 2,25,00,000 మించినది
ది భారత్ ఇన్సూరెన్సు కంపెనీ,
లిమిటెడ్.,
THE BHARAT INSURANCE CO., Ltd.,
హెడ్ ఆఫీసు:—భారత్ బిల్డింగ్సు, లాహోరు.
ఇండియా అంతటను, బర్మా, సింహళము, తూర్పు ఆఫ్రికాలోను బ్రాంచీలు గలవు.
దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:—
మదరాసు, మధుర, ఎర్నాకులం, కొలంబో, బెంగుళూరు, రాజమహేంద్రవరము, సికింద్రాబాదు-నక్కన్.

ఆంధ్రదేశవార్తలు

తిరుపతి

బోర్డు

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, డిసెంబరు 3:—

నిన్న వుదయం సుమారు 5-30 గంటలప్పుడు చిత్తూరుజిల్లా అసిస్టాంటు కలెక్టరు శ్రీ టి.ఎస్. రాజగోపాలన్ ఐ. సి. యస్. ప్రొహిబిషన్ సూపరింటెండెంటు శ్రీ డి. వి. సుబ్బారావు గారు, తిరుపతి పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ బంకన్న నాయుడుగారు, ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్లు సుమారు 80 మంది కానిస్టేబిల్సుతోవచ్చి తిరుపతిలోని బ్యాంకరును మునిసిపల్ చైర్మన్ మన శ్రీ సి. యస్. శ్రీనివాసులు సెట్టి యింటిలో బ్రాందియుద్దు ఉన్నదనే అనుమానముతో యిరుపక్షపెట్టెను సోదాచేయగా యేమీన్నీ దొరకనట్లున్ను పశువుల కొట్టమునకు చేరిన తోలులలోని గంజాయి అభిని దొరికినదనియు తెలియుచున్నది. పోలీసు వారు విచారించుచున్నారు.

ప్రొద్దుటూరు

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి యుపన్యాసము

(స్వకీయవిలేఖరి)

ప్రొద్దుటూరు, డిశంబరు 3:—

నిన్నటిదినము సాయంత్రమందు జార్జి కోటా సేషన్ క్లబ్బునందు శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు కాంగ్రెసు చరిత్రను వెల్లడించుచు ప్రస్తుతం కాంగ్రెసువారు చేయవలసిన కార్యక్రమమును తెలియజేసిరి. శ్రీ బి. సి. శర్మగారు అధ్యక్షతవహించిరి. శ్రీయుత శాస్త్రిగారు ఇటీవల కాంగ్రెసు కర్కిం సంఘటనవారు చేసిన నిర్మాణ కార్యక్రమమును తెలుపుచు 1935 సం॥ యిండియా చట్టమెట్లు ప్రకృతము భగ్నము కాబడినదో వివరించిరి.

శ్రీ సుర్రణము

నిన్నటిదిన వుదయము లక్ష్మమ్మ యను 30 సం॥ వయస్సు గల స్త్రీ శవము గవర్నమెంటు వైద్యాలయమునకు శవపరీక్షకై తేబడెను. ఆ యువతి శరీరము బొల్లవరంవద్ద నుండు బావిలో తేలుచుండగా పోలీసువారిచే కనుగొనబడి ఇచ్చటికి తేబడినది. మరణమునకు కారణమును పోలీసువారు విచారించుచున్నారు.

జెజవాడ

(స్వకీయవిలేఖరి)

జెజవాడ, డిశంబరు 3:—

యం. వెంకటాచారిగారిని మద్రాసు ప్రభుత్వమువారు ఆర్డినెన్సుక్రింద 24 గంటలలో జెజవాడ వదిలి వెళ్లమనినదిగా వుత్తర్వులు యిచ్చిరనియు వారు వెంటనే గుంటూరు వెళ్ళిరనియు తెలియుచున్నది.

వన సమారాధన

జెజవాడ మునిసిపల్ వుద్యోగుల సంఘమువారున్ను, ఆహార పదార్థములసంఘమువారున్ను ఈరోజున వనసమారాధనల చేసిరి.

రైలు ప్రయాణీకుల సంఘం

ఆంధ్రరాష్ట్ర రైలుప్రయాణీకుల సంఘ కార్యనిర్వాహకవర్గమువారు సమావేశమై జనరు ఖర్చుల అంగీకరించుచూ కొన్నిచట్టు కమిటీలను చేసిరి.

సౌత్ యిండియన్ సంఘభవనము ప్రారంభోత్సవము

జెజవాడ సౌత్ యిండియన్ ఎస్టేసీఏషన్ నూతనభవన ప్రారంభోత్సవము ఈరోజు సాయంత్రం 6 గంటలకు చీఫ్ యింజనీయరు శ్రీ తిరోర గారిచే చేయబడెను. ఆ సందర్భమున అధ్యక్షతవహించిన సి. రాజగోపాలాచారిగారు, ఈ సంఘంవారికి దక్షిణదేశీయులకే కాక అందరికి వుపయోగము నిమిత్తం ఏర్పడినదనియు, దీనికి డబ్బునురించి అందరు అనుమానించిరిగాని యిది స్థాపించిన ముప్పది సంవత్సరములనుండి వసూలుఅయిన చందాల ధనమునుండియే కట్టించిరి గాని కంట్రాక్టర్లు యిచ్చినది ఏమీలేదు. ఏమం దర్శనులలో నయినను దక్షిణాదివారిచే నిర్మింపబడినదని జ్ఞాపకార్థము పుంచగలదని చెప్పి జార్జీ గారిని భవనము తెరువవలసినదిగా కోరగా వారు భవనము తెరచిరి. ఈ సందర్భమున సంఘమువారువచ్చిన అతిథులకు అల్పాహారమిచ్చుగానిచిరి.

ల్యాండు మార్టుగేజి బ్యాంకు

జెజవాడ ల్యాండు మార్టుగేజి బ్యాంకు ఎన్నికల సందర్భంలో సెల్లాగా బోపయ్యగారు జరపిన ఎన్నిక సక్రమమైనదనియు, అందు ఎన్నుకొనబడిన డైరెక్టర్లు ప్రస్తుతం పనిచేయవలసియున్నదని మద్రాసు ప్రభుత్వమువారు వుత్తర్వులుపంపిరని తెలియుచున్నది.

ధక్కరుబోపా నిధి

గుంటూరు జిల్లాలో ధక్కరు బోపా నిధికి యింతవరకు 425-8-0 వచ్చినట్లును యింకను కొందరు దాతృవనముల జేసినట్లును గుంటూరుజిల్లా హరిజన సేవక సంఘ కార్యదర్శి తెలుపుచున్నారు.

శ్రీకాకుళం

ఉపాధ్యాయుల సభ

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, డిసెంబరు 30.—

నిన్నమధ్యాహ్నం శ్రీకాకుళమునందు జరిగిన ఉపాధ్యాయుల సభలో విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పక్కి వెంకటరమణయ్యగారు భారతదేశోన్నతి ముంచుటకు మూల జీవనము ప్రాథమిక విద్యను ఉపాధ్యాయులు కేవలము వృత్తియనియు, జీవనోపాధికయనియుతలంచి విద్యాభివృద్ధిగావించుటకన్న భారతమాత పుత్రులమగు మనము తల్లికి సేవను మనపార యీ విద్యా విధానము ద్వారా చేయగలసదుమనియు, విద్యయే యేనియమందుమా ఆధారభూతమనియు మన దేశమున్న ఎంతయో వెనుకను ఏర్పడిన జపాన్ దేశమున 100 కి 98 మంది విద్యావంతులును మనదేశములో 100 కి పురుషులు 9 మంది స్త్రీలు 3 మంది మాత్రము విద్యయందు నాథ చదువు నేర్చినవారుగలరన్న, మనమెంత వెనుకబడియున్నదియు చెప్పి, బాలికలకు విద్యయందు ఎక్కువ శ్రద్ధ తీసుకోవలెననిరి.

గాంధీగారు చెప్పినట్లు మనము యింతటిదురవస్థలో నున్నామంటే మన సోదరులను 6కోట్ల అది అంగ్రులను అంటరానివారిగా నుంచుటయే కారణము. ఈ దురాచారము పూర్తిగా అడుగంటుటకే మీరంతా చూచి అదిఅంగ్రులను యితరులతో సమానముగను చూచుచు, వారికి విద్యాభివృద్ధికై ఎక్కువపాటుపడవలెనని చెప్పిరి.

శ్రీకాకుళం పార్లమెంటుసమావేశము

శ్రీకాకుళం యువకుల పార్లమెంటు కార్యవర్గసభినిన్న పార్లమెంటుభవనములో పార్లమెంటు అధ్యక్షులు శ్రీ. పి. యస్. ఆచార్య బి. ఎ. గారి అధ్యక్షతను జరుపబడి కాంగ్రెసు కార్యసంఘము వారు చేసిన యుద్ధ ప్రకటనకు తమ సానుభూతిని తెలుపుచు రాజప్రతినిధి ఇండియా కార్యదర్శి తగిన సమాధానములను యివ్వనందున వారి చర్యకు అసమ్మతిని తెలుపుచు మంత్రులు తమ పదవులకు రాజీనామా లిచ్చినందున, వారి కభినందించుచు,

కాంగ్రెసుమంత్రుల కార్యక్రమము మేరకు జనోపయోగములగు కార్యములను చేయుచుముఖ్యముగ మద్యపాన నిషేధమును యీ రాష్ట్రములో కొన్ని జిల్లాలలోనైనను ప్రవేశపెట్టవలెనని ప్రస్తుతము రాష్ట్ర పరిపాలన జరుపుచున్న గవర్నరుగారు కోరుచు, ప్రజాప్రభుత్వమునుహూపుమాప దలంచిన హిట్లరు చర్యను తీవ్రముగా గర్హించుచు తీర్మానముల జేసిరి.

మ్యునిసిపలు ప్రాథమికోపాధ్యాయుల సంఘము

ఏలూరు, డిశంబరు 1:—

ఏలూరు మ్యునిసిపలు ప్రాథమిక పాఠశాలలలో పనిజేయు యుపాధ్యాయులు, యుపాధ్యాయినులు మొన్న సాయంకాలము 5 గంటలకు, మ్యునిసిపలు కమిషనరు శ్రీ కె. వెంకటాద్రి చౌదరిగారి అధ్యక్షతను సమావేశమై యుపాధ్యాయుల యూనియన్ నొకదాని నేర్పరుచుకొని సదరు యూనియన్‌కు శ్రీ పై. పురుషోత్తంగారధ్యక్షులుగనూ, శ్రీ టి. అప్పలస్వామిగారు కార్యదర్శిగనూ, మహమ్మద్ యిబ్రహీంసాహెబుగారు సహాయ కార్యదర్శిగనూ, శ్రీ టి. చిన్నయ్యగారు కోశాధిపతిగనూ, మరి 14 మంది సభ్యులుగనూ గల కార్యనిర్వాహకవర్గము నొకదాని నెన్నుకొనిరి.

ఏలూరునందు కాంగ్రెసు ప్రచారము

ఏలూరు, డిసెంబరు 1:—

ఏలూరు పట్టణకాంగ్రెసు సంఘమువారిచే జరుపబడుచున్న కాంగ్రెసు ప్రచార సప్తాహము సందర్భమున పురమందు ప్రచారము విరివిగా జరుపబడుచున్నది. ఆ సుదినము దయము 5 మొదలు 6 గంటలవరకూ నగరసంకీర్తన జరుపబడుచున్నది. సాయంత్రములు సభలు జరుపబడుచున్నది.

ఏలూరులో శిశుప్రదర్శనము

ఏలూరు, డిసెంబరు 2:—

ఏలూరు మ్యునిసిపలు ఆరోగ్యశాఖవారిచే జరుపబడుచున్న, ఆరోగ్యపరిపోషణమల సందర్భమున నేటి ఉదయము పురవాలక సంఘమున శిశుప్రదర్శనము జరుపబడెను. సుమారు 5, 6 వందల మంది తల్లులు తమ శిశువులతో గూడి ప్రదర్శనమందు పాల్గొనిరి. శ్రీయుతులు మూల్పూరు చుక్కమ్మ, ఉమ్మర్ పరీక్షలిగార్లు ఉత్తమ శిశువుల నిర్ణయించిరి. వారికి బహుమతులు సంగబడెను. అనంతరము పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ డాక్టరు హా. వ. జోగయ్యశర్మగారు 400 మంది బాలబాలికలకు చాక్కాలు, గౌనులు పంచిరి.

ఈవత్సరము, శ్రీమతి గుండూరి రత్నమ్మ జమీందారిణి మెదగ్గ [illegible] అందు కో (జ్యోతులుల్లు ఆద్దెరు తీసికొనిన వారు) మూడేటి రామచంద్రరావు అందు కో లవారి వలన యుంచితముగా యివ్వబడియుండెను.

(స్వ. వి.)

ఉప్పాడ పంచాయతిబోర్డు

ఉప్పాడ, డిసెంబరు 1;—

మా పంచాయతీబోర్డు త్రాత్తసభ్యులతో సమావేశమై శ్రీ కర్రా మల్లికార్జునుడు గారిని మరియొకమారు అధ్యక్షునిగ ఏకగ్రీవముగ నెన్నుకొని కాంగ్రెసు సుచితకీర్తిని గౌరవించిరి.

(జ. వి.)

ఏజన్సీ వార్తలు (తూ॥ గో॥)

జిల్లా బోర్డు

(స్వకీయవిలేఖరి)

దుమ్మగూడెం, డిసెంబరు 2:—

ఏజన్సీ జిల్లాబోర్డు యిదివరలో జిల్లా కలక్టరుగారు ప్రసిడెంటుగను ట్రెజరీ డిప్యూటి కలక్టరు వైసుప్రసిడెంటుగను 9 మంది అనుద్యోగ మెంబర్లు, 5 మంది ఉద్యోగ రీత్యా మెంబర్లు మొత్తం 16 మందితో కాకినాడ ముఖ్యస్థానముగా వ్యవహరింపబడుచుండెను. యిప్పుడు కాకినాడ ముఖ్యస్థానము గూర్చి భద్రాచలం ముఖ్యస్థానముగ భద్రాచలం అసిస్టాంటు ఏజంటు ప్రసిడెంటుగను అనుద్యోగస్థులయిన 11 మంది మెంబర్లలో నుండిన వకరిని వైసుప్రసిడెంటుగను 5 మంది ఉద్యోగమెంబర్లతో నూతనముగా ఏర్పరచబడి 1-12-39 తేదినుండి భద్రాచలంలో పని ప్రారంభింపబడుచున్నది.

ఋణ పరిష్కారపు బోర్డు

ఋణపరిష్కారపు బోర్డు భద్రాచలములో 29-11-39 30,11-39వ తేదులందు సమావేశమై కొన్నిఋణములు పరిష్కరించినది.

గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘము

గుంటూరుజిల్లాలోని అన్ని గ్రంథాలయములకు వుచితముగా నిచ్చుటకు "శ్రీ గాంధి జయంతి" అను పుస్తకమును గుంటూరుజిల్లా కాంగ్రెస్ సంఘమువారు మాకు యిచ్చిరి. ఆ గ్రంథమునందు ఖద్దరు, మద్యపాన నిషేధము అహింసాధర్మ ప్రభావము, అస్పృశ్యతా నివారణము, హిందూ ముసాయిదీయ సభ్యులు మొదలగు విషయములుగలవు. కావలసినవారు 0-1-0 పోస్టుబిళ్ల తపాలా ఖర్చులకు నాచిరునామాకు పంపవలెను. తాలూకా గ్రంథాలయముల సంఘములవారు ఆయా తాలూకాలకు కావలసిన ప్రతులు తెప్పించి యిచ్చుట సులభము.

గ్రామసహకార పరపతి సంఘములవారు స్వయముగ జైలామార్పు జేసికొని గ్రంథాలయము స్థాపించుకొనవచ్చును ఈ గ్రంథాలయముల వారు రిజిష్టరుచేసికొనకనే ప్రభుత్వస్థానిక సంస్థల, విరాళముల పొందవచ్చును. ఇదివరకు గ్రామములలోనున్న గ్రంథాలయములకు సహకార సంఘములవారు విరాళము లీయవచ్చును.

శరణు రామస్వామి చౌదరి

అధ్యక్షులు.

జిల్లా గ్రంథాలయ సంఘము, కాంగ్రెస్ కార్యాలయము, తెనాలి. 3-12-39

శ్రీ సామి వెంకటాచలం శ్రేష్ఠిగారు

గుంటూరులో ఉపన్యాసములు

గుంటూరు, డిసెంబరు 3:—

నిన్న సాయంత్రం 5 గంటలకు శ్రీ సామి వెంకటాచలం శ్రేష్ఠిగారు శ్రీ మద్ది వెంకటరంగయ్యగారిచే 3 సం॥ల నుండి నడుపబడుచున్న శ్రీ కృష్ణాశ్రమమున ఈగి అనబడు హాలులో 40 విద్యార్థులు చేరుచున్న చేతిపనులను పరిశీలించి వారి నెంకను బాగుగా అభివృద్ధిచేసి దేశమున కాదర్శపురుషులుగా తయారు చేయవలెనని హెచ్చరించిరి.

సాయంత్రం 6 గంటలకు స్వరాజ్య మైదానములో శ్రీ మద్ది వెంకటరంగయ్యగారి యాధిపత్యమున నొక సభ జరిగెను.

అందు శ్రీ సామి వెంకటాచలం శ్రేష్ఠిగారు ఉపన్యసించుచు రాజకీయవిషయములలో ప్రస్తుత పరిస్థితులు చాల క్లిష్టము గానున్నట్లు చెప్పిరి.

అంతట హిందూ మహమ్మదీయ మైత్రి అవశ్యకమనియు, కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీయే మనకు కావలసిన రాజ్యాంగ విధానమును నిర్ణయించుననియు జెప్పి నిర్మాణ కార్యక్రమ ప్రాముఖ్యమును వివరించుచు నిట్లు చెప్పిరి.

నిర్మాణ కార్యక్రమము

ఈ స్థితిలో మహాత్మా గాంధిగారు చెప్పినట్లుగా మన మనస్సులను దృఢము చేసుకొని హరిజనోద్ధరణ, నిర్మాణకార్యక్రమము చేయుమన్నారు. వారి ఆదేశానుసారం మద్రాసు పట్టణములో చిరకాలమునుండి కాపురముండి సాహుకార్లవల్ల బాధలు పడుచు, విద్యాగంధము లేని వారి నుద్ధరించుటకై మేము పట్టుపట్టినాము. మరియు మద్రాసు తెలుసువారిదని నిరూపించుటకు జనాభాలెక్కలను తయారుచేయుటకును, మద్రాసులో వున్న లేబరుబాయర్ కిడివరలో చదువుకొనుటకు స్కూళ్లలో తెలుగు నేర్పించనందున వారికి తెలుగు నేర్పించుటకును పీటన్నింటికి 10 వేల రూపాయిలు ధనము వసూలుచేసుకొనుటకు వెళ్లినాము. ఈ పట్టణ వాస్తవ్యులు చాల ఉత్సాహములో పనిచేసి ఉదయం రెండు గంటలకాలములో 500 రూ॥ వరకు వసూలు చేయించినారు. మా॥ వచ్చినపనికి మీరందరు సహాయపడుదురని ప్రార్థిస్తున్నాను.

తరువాత శ్రీ తట్టా వెంకటరాఘవాచారిగారు ఉపన్యసించిరి.

హిందీ ఉపాధ్యాయుల మహాసభ

కె. సంతానంగారి అధ్యక్షోపన్యాసము

త్రివాండ్రం, డిసెంబరు 3:—

ఇవాళ ఇక్కడ జరిగిన తృతీయ అఖిల కేరళ హిందీ ఉపాధ్యాయులమహాసభకధ్యక్షతవహించిన కె. సంతానం, యం.యల్.ఏ.(కేంద్ర)గారు తమఉపన్యాసంలో ఇలా తెలిపారు:—

కేరళములో ఇంతవరకు 60 వేల మందికిపైగా హిందీశిక్షణ పొందినారనిన్నీ 5 వేలమంది బాలబాలికలు ఇప్పుడు చదువుచున్నారని తెలుసుకొనుటకు సంతోషమగుచున్నది. సంఖ్యలకన్న ఈ సుందరప్రదేశ ప్రజలకు మీ ఆదర్శమును నచ్చజెప్పుట ముఖ్యము.

ఆ ఆదర్శ మేదనగా ఉత్తరదక్షిణ హిందూస్థానమునకు ఐకమత్యమునందు మరియొకలంకె వేయుట మాత్రమే కాదిది. 35, 40 కోట్ల భారతీయప్రజలకు మరియొక సంవాదనామార్గము నేర్పరుచుట మాత్రము కాదు. ఈ కేరళమున వేలకొలది సంవత్సరములకుపూర్వము సంస్కృత భాషాప్రచారము చేసినవారిని మీరొక సామాన్యభాషను వ్యాపింపజేయుచున్నారా అని అడిగినచో వారు ఆగ్రహంతో కాదనియందురు. వారికార్యమది కాదు. వారొకనూత్న దృష్టితోవచ్చిరి. వారొక నవ్యసభ్యతా ప్రచారమునకుగాను వచ్చిరి. నూతన జీవితవ్యవస్థ స్థాపించుటకు వచ్చిరి. ఎంతవరకు వారు ఫలమందిరో, ఎందు విఫలులయిరో చెప్పుట కిది సందర్భంకాదు. గాని, ఈనాడు తన స్వస్థలములందుకంటె, సంస్కృతము ఈభాగమందు విస్తారంగా ప్రచారంలో నుండుట తథ్యము.

హిందీప్రచారాధ్యక్షులు అనువారితన భారతవర్షములోని ఉత్తమోత్తమ ఋషిచే రచితమనిన్నీ, దాని ఉద్దేశము భారతవర్ష పునరుజ్జీవన పురాతన సభ్యతకన్న అల్పముగాని మాత్మ సభ్యత స్థాపించుట యని నురువవద్దు. హిందీ కేవలము సామాన్యభాషకాదు. భారతీయ నవ్యసభ్యత కది తగినహక్కు. అది వివిధభాషలను ఏకీకరించుటేకాదు, వాటికన్న నూత్న జీవితమిచ్చి ప్రాణము పోయవలెను. వాటిలోని సత్యములను అదిగ్రహించి, యావద్భారతమునకు పంచిపెట్టవలెను. మీరు, ఉపాధ్యాయులు, కేరళమునకు, ఇతర భారతదేశమునకు మధ్య భావప్రచారకులుగా నుండవలెను.

హిందీ చదువుటవల్ల తమిళభాష మరింత సంపన్నమగునుకాని, అందుకు వ్యతిరేకంగా తెలుపుట తెలివితక్కువగూడాణ. హిందీవల్ల మళయాళభాషకు ప్రమాణముండునని చెప్పువాడెవ్వడును కేరళములో నుండరని నా నమ్మకము మీరు మీ కార్యమును దీక్షతో చేయుడు. మీరు భారతీయప్రజలకే గాక, వివిధ శాఖలలో పనిచేసే జాతీయ సేవకులకు ఐకమత్యము కూర్చువారుగా నుండగలరు.

శ్రీ యోగాశ్రమము

మచిలీపట్టణం, నవంబరు 30:—

ఈ యోగాశ్రమము రేపల్లెతాలూకా మునులతోట (మూస్టోట) గ్రామసరిహద్దులలో, కృష్ణానదీతీరమున నిర్మించబడినున్నది. దీని నిర్మాణకర్త శ్రీ యోగిరాపు వేంద్రగారు బందరు వాస్తవ్యులు 28 సం॥ ప్రాయముగలవారు. యోగిపుంగవులు దైవసేవ ప్రజాసేవయే తమ నిరంతర కర్తవ్యమని యెంచు యోగీశ్వరులు.

ఇచ్చట పెక్కుకుటీరములున్నవి. వాటిలో దేశదేశములనుంచి వచ్చిన దీర్ఘవ్యాధి పీడితులు పెక్కుమంది వున్నారు. వారల ప్రశ్నించి చూచితిని. వారివ్యాధుల పేర్లు యీదిగువ వ్రాసినాను.

1. కుష్టు, (2) బొల్లి (3) వుబ్బసము (4) క్షయ (5) మూర్ఛలు (6) పిచ్చి (7) సుఖవ్యాధులు మొదలగునవి, తామందఱు పేరు పొందిన వైద్యులచే వైద్యము జేయించికొని, పట్టణములు పెక్కులు తిరిగి తుదకు ఫలితము గానక, విసువుజెంది, వేదన యిచ్చటకు చనుబెంచివారమరనియు, తమతమ శరీరములలో వచ్చినవాటకంటె చాలసుఖముగావున్నవనియు, తనువుత్సాహమును మిక్కిలి వేడుకగా వెలిబుచ్చిరి,

(1) సూర్యకిరణ చికిత్స, (2) మృత్తికా చికిత్స, (3) జలచికిత్స, (4) వుపవాస చికిత్స, (5) వ్యాయామచికిత్స, (6) ఆహారచికిత్స, (7) నారింజచికిత్స, (8) క్షీరచికిత్స మాత్రమే ఇవటి చికిత్స పద్ధతులు. పై చికిత్సలు అన్నియు ప్రతి మానవుడును తానంతటతాను జేసికొనగలడు. ఒకసారి నిచట చికిత్స పొందినవాడు. తన జీవితమును యెటులు నడిపికొనవలెనో తెలిసికొనుటయేగాక, తన జీవితమును పొడిగించుకొనగలడు. స్వభావసిద్ధముగనే రోగముల వేలు తీసివేయుటం జేసి మరల తిరిగి వచ్చుట దుర్లభము.

శ్రీ పరమేశ్వరుడు, శ్రీ యోగి పుంగవునికి దీర్ఘాయురారోగ్యముల నిచ్చి ఆశ్రమమునిరంతరము వర్ధిల్లుటకుల జేయుగాక యని ప్రార్థించుచున్నాడను.

ఎం. హనుమంతరావు.

బహుమతి యొసంగవలసి వచ్చినప్పుడెల్లా

పార్కర్ వాక్యుమాటిక్ కోరుడు

వ్యాపారమున



అత్యంత ప్రియమైన కలము

నిన్నయము కలిగించు పార్కర్ వాక్యుమాటిక్...అందమున, ఆకారమున ప్రత్యేక అభివ్యక్తత గలది... అద్భుతముగా పనిచేయునది...బహుమతిగా ప్రసాదించుటలో మీరు అనుగాగము వెల్లడియగును.

జగద్విఖ్యాతి వహించిన పార్కర్ వాక్యుమాటిక్ చాల గొప్ప పెంపదినది. అన్నివిధముల దివ్యమైనది. వ్రాయునప్పుడు, ఆలోచించునప్పుడు ఈ కలము గూర్చిన ఉత్సాహమును కలిగించును.

బహుమతి యొసంగుటకు అవకాశము లభించినప్పుడెల్లా మీ మిత్రులకు, బంధువులకు ఈ అందమైన కలమే యొసంగుడు. దీనిచే బాగుగా ఎక్కువగా వాంఛించుచుందురు. దీనిని బహుమతిగా యొసగిన మీ అనురాగము వెల్లడియగును.

ఆకారమున ప్రత్యేక అధ్యాత్మ అందము మత్తియుతో తియారైనది. బంగారముతో కూడినది. నాజూకుగా పన్నగా ఉండును. శ్రేష్ఠమైన భాగములు నమ్మకముగా పనిచేయును.

14 క్యారెటు బంగారము. గీతగీసిన చెడిపోని నిబ్ మీద మిరిడియం వున్నది. కాగితముపై మొత్తగా వ్రాయును. ఇదివరలో ఉండే పంచిన తొలగింపబడినది. పార్కర్ డబుల్, పేటెంటు డబుల్ స్టాండర్డ్ అమర్చబడినది. అందుచే సీరా ఎక్కువ పట్టును. లోని సీరా పైకి కన్పించును. వ్రాసేవారికి తెలియకుండా సీరా అంతపోయి.

కేటి కలముల గుణగణములను నల్లి పేర ప్రతిష్ఠగల పార్కర్ రెండు రకములు [illegible] మేజరు, మాస్టర్ వాక్యుమాటిక్—దీనిలోను, పార్కర్ కలము, పెన్సిలు సెట్టులు; మేజా సెట్టులు మున్నగునవన్నియు గమనింపుడు, వివిధ పనులకు, వివిధ పోడాలకు తగిన రకములున్నవి.

బహుమతులకు, స్వంత ఉపయోగమునకు శ్రేష్ఠమైన ఈ కలములలో ఏదో ఒకటి కోరుడు బాణము మాదిరి ఉన్న క్లిప్, ప్రపంచమున గొప్పదైన కలమును సూచించు పేరు "పార్కర్ వాక్యుమాటిక్" అక్షరములను గమనింపుడు.

Parker VACUMATIC

REGISTERED TRADEMARK

కలములు: ఎస్. ఆర్. మాస్టర్ రు 36/-;
మేజరు రు. 31-8-0; స్టాండర్డు రు 27/;
జూనియర్ రు 18/-

రిప్రెజెంటేటివులు: డాడ్జి అండ్ సైమర్,
(ఇండియా) లిమిటెడ్.
బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, కరాచీ,
లాహోరు, మదరాసు.

లోని సీరా పైకి కన్పించును.

నిగారుకలుగా మెత్తగా వ్రాయు పార్కర్ 14 క్యారెటు గట్టిబంగారు నిబ్ మిరిడియం పాయింటుతో వ్రాసి అనుభవింపుడు.

71-28

బరంపురం

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం పంతులుగారి ఉపన్యాసం

బరంపురం, డిశంబరు 2:—

స్థానిక ఆంధ్రభాషాభివర్ధనీ సమాజములో నిన్నటిదినము శ్రీ వరహగిరి జోగయ్యపంతులు గారి అధ్యక్షతన జరిగిన ఒక బహిరంగసభ యందు శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం మాజీప్రధానమంత్రివిశ్వనాథదాసుగార్లు యుద్ధపరిస్థితులు సరించియు, భారతీయుల కర్తవ్యమును సరించియు ప్రసంగించిరి. ప్రధానమంత్రిత్వము వదిలిన పిమ్మట విశ్వనాథదాసుగారు బరంపురమునకు వచ్చుట యిదే ప్రథమదఫా. ఈసందర్భమున పురజనుల తరపున శ్రీ ఇమ్మడిశెట్టి రామమూర్తి (పురపాలక సంఘాధ్యక్షులు) సన్మాన పత్రమును సమర్పించిరి. పిమ్మట ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీవారు గా వించిన యుద్ధ తీర్మానము చదివి సభికులకు వినిపించబడెను.

శ్రీ విశ్వనాథదాసుగారు ఓడ్రులో ఉపన్యసించుచు కాంగ్రెస్ శాసనసభలకు వెలుపల ద్విసుజీకృతోత్సాహముతో పని చేయుటకు తరుణమాసన్నమైనదని హెచ్చరించిరి. కాంగ్రెసునందు యింకను సభ్యులు కానివారందరు సభ్యులై కాంగ్రెసును బలపరచి, దాని ఆజ్ఞలకు ఎదురుచూడవలసియున్నది. కాంగ్రెసు తప్పనుకు వేరే గత్యంతరములేదు. మహాత్మునికంటె మనకు సరియైన నాయకుడులేడు. మహాత్ముని ఆశయ. ఆజ్ఞలప్రకారము సర్వదా నడుచుకొనుటకు మనం ఎల్లవేళలా సర్వజనసిద్ధమైయుండవలెను. కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానము ప్రకారము ప్రతికాంగ్రెసు సభ్యుడును మారు ప్రశ్నలేక సంచరించుటకుసంకల్పించుకొనవలెను. మనకు నీతి, నిష్ఠ, ధర్మం, యీ మూడున్నుకదు ముఖ్యము. ఒరిస్సారాష్ట్రము గత రెండు మూడు సంవత్సరముల క్రింద యున్న స్థితిలో లేదు. బహు నాగరికతా దేశమైనది. ఎంతో మార్పు చెందినది. పీడ్రత్వియను నిజత్వము వహించినది. దేశసేవ, ప్రజాసేవ ప్రతివాడును గావించ బద్ధకంకణుడు కావలెను.

త్యాగనుఅనునది కడు అవసరము. పరోపకారచింత కలిగి స్వార్థమును వీడవలెను. అని యుద్బోధించిరి. ఫైజుకేసును గూర్చి శ్రీ నరసింహము గారికి వదలి తాము ముగించిరి.

పిమ్మట శ్రీ చెరుకువాడ వెంకట నరసింహరావు పంతులుగారు తిమ్మసహజబాక్ రుకినిపుణతతో సుమారు గంటన్నర కాలం ప్రస్తుత యుద్ధ వ్యవహారముల గురించియు, బ్రిటిషు ప్రభుత్వమువారు భారత స్వాతంత్ర్యమునెడల వహించుచున్న ప్రాతికూల్యతను గురించియు సాకల్యముగ చర్చించి, స్వరాజ్యం సిద్ధించే పర్యంతం మహాత్ముని నాయకత్వంక్రింద కాంగ్రెసు ఆదేశానుసారం నడవడం మన విధ్యుక్తధర్మమని పల్కిరి. (స్వ. వి.)

మదనకామేశ్వర లేహ్యం



బలవర్ధకమయినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, కుక్షినష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.

3 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీరు 1-4-0 వి. పి. 0-7-0

(1) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

ప్రజాపరిషత్తు

(గొల్లపూడి సీతారామశాస్త్రిగారు)

ప్రజాపరిషత్తును ఏర్పరిచి తద్వారా భావి భారత రాజ్యాంగవిధానమును ఏర్పరచవలెనని కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు తీర్మానించియున్నారు. యుక్తవయసువచ్చిన స్త్రీ పురుషులందఱు ప్రతినిధుల ఎన్నికలలో పాల్గొనవచ్చునని సూచించినారు. ప్రజాపరిషత్తుగాక వివిధ రాజకీయకక్షుల సమావేశ మొనర్చి దానిలో రాజ్యాంగ విధానమును నిర్మించవలెనని కొందఱు సలహా చెప్పుచున్నారు. 1928 వ సంవత్సరములో ఐకమత్య సభఒకటి జరుపబడి అందులో హిందూ మహమ్మదీయ ప్రాతినిధ్యముయొక్క సంఖ్యాతి భాగమునుగూర్చి అభిప్రాయభేదమునుగల్గి ఆప్రయత్నము వృథాయైనది. అపుడు కీర్తిశేషులగు శ్రీమోతీలాలు నెహూరీగారిచేత తయారుచేయబడిన విధానము గ్రంథస్థమైయున్నది. లండనులో 19-30, 1931 లో జరిగిన సుండ్రబల్ల సభలకు రాజకీయపక్ష ప్రతినిధులే పిలువబడిరి. అట్టి పంథాలోగల చిక్కులన్నియు అపుడు స్పష్టమయ్యెను. దేశములో యిదివరకున్న యిక్కుంటేర్పడు రాజకీయకక్షలన్నిటికి ప్రాతినిధ్యమిచ్చి యొడలు ఇప్పుడు శరణు ఐకమత్యసభకూడ నిరుపయోగమేయగును. ఏలయన ప్రజలలో నీ కక్షలకు ఎంత పలుకుబడి ప్రచారముగలదో, తెలియుట ఆవశ్యకము. అందుచేత ప్రత్యేకముగా చేయబడిన ఎన్నికలలో యెన్నుకొనబడినవారే ఈ ప్రజాపరిషత్తులో కూర్చుందుటకు అర్హులు. కానిపక్షమందు వారి సహకారము లేనిది, ఈ యెన్నికలు జయప్రదముగా జరుపబడవు మఱియు యెన్నికలన్నగా యెంతయో వ్యయప్రయాసలు అగును. భరతఖండములోని పదకొండు రాష్ట్రములలో 37వ సంవత్సరములో జరుపబడిన యెన్నికలలో ఎన్నుకొనబడిన ప్రతినిధులు ఏ రెండు వేలోగలరు వారినందఱను నొకచోట సమావేశపరచి వారిలోనుండి కూడు నూట యేబదిమందిని యెన్నుకొనవలెను. (సింగిల్, ట్రాను స్వరబుల్ వోటు) మార్చదగు సమ్మతి పద్ధతిన ఎన్నికలు జరుపవచ్చును. అట్లు ఎన్నుకొనబడినవారు ఐకమత్యసభగాని, ప్రజాపరిషత్తుగా గాని పని చేయవచ్చును. అవసరమని తోచినయెడల స్వదేశసంస్థానములలోని శాసన సభలలో నుండు సభ్యులను పిలువవచ్చును. పిరండలు కూడి యోచించిన పిమ్మట కాంగ్రెసుకార్యనిర్వాహక వర్గమువారు సూచించిన పద్ధతిని ప్రజాపరిషత్తును ఎన్నికొని కార్యక్రమమును ముగించవచ్చును. దానికి అవసరమగు సమ్మతి దార్లు జాపితాలు తయారుచేయుటకు, ఎన్నికప్రదేశములనిర్ణయించుటకు కొంతకాలము పట్టవచ్చును. భారతదేశములోని ప్రజాభిప్రాయము స్పష్టముగా వెంటనే బ్రిటిషు ప్రభుత్వంవారికి తెలియుట అవసరమే గనుక పైచెప్పిన సలహాను ఆలోచించవచ్చును. దీని అమలు జరుపుటకును ఎన్నియో చిక్కులు గలవు కాని ప్రయత్నము చేయుట మంచిదేయని పెద్దలు యోచించుచున్నారు.

(అమలాపురంతాలూకా) మురమళ్ళ

ది 2-12-39 సం॥ రం తేదీ మధ్యాహ్నము 3 గంటలకు మా మురమళ్ల పంచాయితీబోర్డు అధ్యక్షుని యొక్కయు ఈ పాధ్యక్షుని యొక్కయు ఎన్నికలు జరిగినవి.

శ్రీ డాక్టరు కొండల మహంతి నారాయణరావుగారు అధ్యక్షులుగను, శ్రీ కుంచనపల్లి వెంకటరత్నంగారు ఉపాధ్యక్షులుగను ఎన్నుకొనబడిరి. పిమ్మట అధ్యక్షు ఉపాధ్యక్షులను పుష్పమాలలతోడను, కర్పూర మాలలతోడను అలంకరించి, బ్యాండు మేళములతో మహా వైభవముగ గ్రామమంతయు నూరేగించిరి. పిమ్మట అల్పాహారపు విందొసగబడెను. (ఉ. వి.)

దక్షిణయింకియా సంక్షిప్త లేఖకుల అష్టమ మహాసభ

నెల్లూరు, డిసెంబరు 2:—

పై మహాసభ కార్యదర్శి శ్రీ విశ్వనాథం బి. ఏ. బి. యల్ గారు నెల్లూరుకుండి యిట్లు వ్రాయుచున్నారు.

దక్షిణయింకియా సంక్షిప్త లేఖకుల అష్టమ మహాసభ నెల్లూరులో వి. ఆర్. కాలేజిహాలు నందు డిశంబరు 25, 26 తేదీలలో జరుగును. గౌ॥ వి. రామదాసుపంతులుగారు అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించియున్నారు. రావు బహదూర్ ఏ. యస్ కృష్ణరావుపంతులుగారు మహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులై యున్నారు. సమావేశప్రారంభసుల పేరు తరువాత ప్రకటింపబడును మహాసభకు హాజరుకాదలచు ప్రతినిధులు ఒక రూపాయి ప్రతినిధి రుసుము, రెండురూపాయలు బత, భోజనఖర్చులకుగాను డిశం 21 వ తేదీలోగా జాయింటుసెక్రటరీ శ్రీ కే. సీతారామయ్యగారికి పంపప్రార్థనలు. తీర్మానాలను, వ్యాసాలను పైతేదీలోగానే కార్యదర్శికి అందజేయవలెను. సంక్షిప్తలేఖకులవృత్తికిసంబంధించు అనేకముఖ్యవిషయములు దేశభాష సంక్షిప్తలేఖనము అభివృద్ధిగూర్చిన విషయములు చర్చింపబడును. పై సంఘముయొక్క వార్షిక సర్వసభ్యసమావేశముకూడా డిశం 26 వ తేదీని మహాసభలోలోలోజరుగును.

విద్యార్థినాయకుల మరతులు లేకుండ విడుదల చేయాలి

ఒంగోలు, డిసెంబరు 2:—

కాకినాడలో, విద్యార్థిసంఘ కార్యదర్శిని, తదితరులను, గుంటూరులో శ్రీ గోపాలకృష్ణయ్యగారిని నిర్బంధించిన వార్త యిప్పటి విద్యార్థులలో తీవ్రసంచలనము గలుగజేసెను. నిన్న సాయంకాలము 4 గంటలకే మ్యునిసిపల్ హైస్కూలు వద్దనుండి, 300 మంది విద్యార్థులు, బారులు తీరి జాతీయపతాకములతో నినాదములతో పురమునందలి ముఖ్యవీధులనుండా వూరేగింపు తిరిగి జరిపిరి.

సాయంత్రము కొండమీది దేవాలయములవద్ద కె. యల్. నరసింహంగారిఅధ్యక్షతను గొప్పసభ జరిపి, విద్యార్థిసంఘపు కార్యదర్శి పి. ఎస్. శర్మగారిని, వారితోగూడా నిర్బంధించబడిన యితర కామ్రేడ్స్‌ను ఏ షరతులేకుండా వెంటనే విడుదలచేయాలని, గుంటూరులో నిర్బంధింపబడిన కామ్రేడ్ నాదిలాల గోపాలకృష్ణయ్య అందుముండే నిర్బంధింపబడిన ప్రభల కృష్ణమూర్తి వగైరాలను వెంటనే విడుదలచేయాలని తీర్మానాలు, ఏకగ్రీవముగా ఆమోదించబడినది (ఉ. వి.)

ప్రొద్దుటూరు తాలూకా కాంగ్రెసు సంఘము

ప్రొద్దుటూరు, డిసెంబరు 2:—

ప్రొద్దుటూరు తాలూకా సంఘ సాధారణ సమావేశము 10-12-39 వ తేదీ ఆదివారం సాయంత్రము నాలుగు ఘంటలకు అధ్యక్షులవారి ఇంటిలో జరుగును. అని గాడిచర్ల మధుసూదనరావుగారు తెలుపుచున్నారు. నవంబరు 29 తేదీన జరిగిన సాధారణ సమావేశములో, భారత స్వాతంత్ర్యాశయముపట్ల బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని నిరసించుచు తీర్మానము గావింపబడెను.

గుంటూరుతాలూకా దొండపాడు గ్రామ కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు ఆంధ్ర విజయ భారతీ గ్రంథాలయమునందు 1 తేది సమావేశము

యి ఈ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొనిరి. అధ్యక్షులు: కొమ్మినేని శివరామకృష్ణయ్య, కార్యదర్శి: కొత్తపాలెం వెంకయ్య, సెలకుదిటి బాగేశ్వరరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు గూడూరు సుబ్బారావు గార్లను కార్యనిర్వాహక సభ్యులుగాను యేకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. (ఉ. వి.)

కాకినాడ బ్యాంకు గుమాస్తా ఖూనీకేసు

ప్రిలిమినరీ విచారణ

(స్వకీయవిలేఖిని)

రాజమహేంద్రవరము, డిశంబరు 4:—

కాకినాడ బ్యాంకు సమస్తా ఖూనీకేసులో రాజమండ్రి స్టేషనరీ సబుమేజస్ట్రేటుగారగు శ్రీ. కె. ఎస్. ప్రకాశరావు బాయుడుగారు డిశంబరు 1, 2, తేదీలలో 15 సరు సాక్షులను విచారించిరి.

ఈ కేసులో ముద్దాయిల పేర్లు:—(1) బోట రామారావు, (2) కె. సుందరరాజు (చనిపోయినాడు) (3) కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తి అనే రాజారావు, (4) రామాయణం సత్యనారాయణ, (5) ఆర్. మునికృష్ణరాజు.

ప్రాసిక్యూషన్ పక్షమున 41 వ సాక్షిగా కాకినాడ వాస్తవ్యులును, ఉపాధ్యాయులు వనసిరిపురుల సుబ్రహ్మణ్యముగారిని విచారించిరి. 3, 4 ముద్దాయిలు తమకు తెలుసునని యును, 3 వ ముద్దాయిని చిన్నప్పటినుంచి రాజా రావు అని పిలిచేవారమని యును, 3, 4 ముద్దాయిలు చిన్నప్పటినుంచి స్నేహితులనియు, 3 వ ముద్దాయిని తమ తమ్ముడు పెళ్లికి పిలిచితిమనియును, 3 వ ముద్దాయితో 4 వ ముద్దాయిహడ వచ్చెననియు, ముట్టి సుబ్బారావుగారు పోయినప్పుడు వారింటి ప్రాంతములకు తాము వెళ్లితిమనియు, రివాల్వరుతోలు కేసు కర్రిరామారావుగారి పాకిదొడ్డిలో దొరికినదనియు తాము కర్రి రామారావుగారు సెం 2 టవుస్ పోలీసు సబు ఇనస్పెక్టరుగారికి తోలు కేసును దాఖలు చేసితిమనియు చెప్పెను.

క్రాసులో తోలుకేసు ఉదయము 6 గం. కనిపించినదని కర్రిరామారావుగారు చెప్పిరనియు, నేనుండగా కర్రిరామారావుగారే పోలీసువారితో యీవిషయము చెప్పిరనియు, మధ్యవర్తి రిపోర్టు సాయంకాలము 6 గంటలు దాటినతరువాత వ్రాసిరనియు, చిన్నప్పటినుంచి తాము, నాల్గవముద్దాయి ఒకటేపీఠిలో నున్నామనియు, నాల్గవముద్దాయి, తాము కలిసి బడిలో చదువుకొంటిమనియు చెప్పెను.

కాకినాడ మునిసిపల్ ఆఫీసు సూపరింటెండెంటు శ్రీ రామారి సత్యనారాయణమూర్తిగారి ప్రాసిక్యూషన్ పక్షమున 42వ సాక్షిగా పరీక్షచేసిరి జనన మరణములలో రిజిష్టరులో శ్రీ కొమ్మిరెడ్డి వెంకటనరసింహరావుగారు 12-11-32 తేదిని చనిపోయినట్లు వ్రాయబడియున్నదని తెల్పిరి.

కాకినాడ జిల్లా మేజస్ట్రేటుకచ్చేరిలో సమస్తాగానున్న శ్రీ యస్. కామేశ్వరరావుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 43వసాక్షిగా పరీక్షచేసిరి. ఆరమ్ను రిజిష్టరు సబట్టి శ్రీ కొమ్మిరెడ్డి వెంకటనరసింహరావుగార్కి రివాల్వరు లైసెన్సు యివ్వబడెననియు, 1932 లో కూడ రిన్యూఅయినదనియు, తరువాత రిజిష్టరులో "చనిపోయినారు బ్లాంకు" అని వ్రాయబడినదనియు తెల్పిరి. రివాల్వరు ఆరు బొమురులదనియు, 320 బోరు కలదనియు చెప్పిరి.

క్రాసులో 320 బోరు అంటెలలో రెండు అను సంఖ్య దిద్దబడినదనియు, 8 అను అంకెను దిద్ది రెండు అను అంకెగా మార్చిరో లేదో తాము చెప్పలేమనియు తెల్పిరి.

కాకినాడ సబుమేజస్ట్రేటుకోర్టులో రెండవ సమస్తాగానున్న శ్రీ చి. కె. వైద్యనాథనంగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 44 వ సాక్షిగా పరీక్ష చేసిరి. ఈకేసు కాకినాడ సబుమేజస్ట్రేటుగారి ఎదుట మొదట దాఖలు చేయబడినదనియు, పోలీసువారి కోరికపైన కత్తి వగయిరాలను పరీక్ష నిమిత్తము కెమికల్ ఎక్జామినరు గారివద్దకు పంపితిమనియు చెప్పిరి.

బందరులో హెల్త్ రాజుచెట్టి కలెక్టరీకి మేనేజరుగానున్న శ్రీ జి. వెంకట్రావుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 45వ సాక్షిగా పరీక్ష చేసిరి ఈ కేసులో అయిదవ ముద్దాయిగానున్న యల్. మునికృష్ణరాజు 4ను కంపెనీ 1½ సంవత్సరములు టాలీసమస్తాగా పనిచేసినదనియు, 5-5 39 వరకు పనిచేసినదనియు, ఆ స్టేంజెన్సు రిజిష్టరు కలదనియు నుడివిరి.

క్రాసులో టాలీసమస్తా మునికృష్ణరాజు నేనజీతగాడు కాదని చెప్పిరి

బందరు వాస్తవ్యులును, చాకలి కులస్థులనగు చిన్నాపురపు పేరయ్యగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 46 వ సాక్షిగా పరీక్ష చేసిరి. ఆయిదవ ముద్దాయి బట్టలను తాము ఉతికెడివారమనియు, కోర్టులో చూపించినబట్టలలో వారిబట్టలేవనియు లేవనియు చెప్పెను.

బందరులో రిజర్వు కనిస్టేబులుగా నున్న కొటారి వెంకబసవయ్యగారిని ప్రాసిక్యూషను పక్షమున 47 వ సాక్షిగా పరీక్ష చేసిరి. రివాల్వరులను డిస్ట్రిక్టు ఆఫీసులో డిపాజిట్టు చేసినప్పుడు రిజిష్టరులో చేయస్తామనియు, 1932 నుంచి కాని, ఆనరిమిలాముకాని నెంబరు 474. లెబర్లీ. 320 బోరుగల రివాల్వరు కృష్ణా డిస్ట్రిక్టు ఆఫీసులో డిపాజిట్టు కాలేదనియు తెలిపిరి.

కృష్ణాజిల్లా మేజిస్ట్రేటు కచ్చేరిలో సమస్తాగా నున్న యం. సత్యనారాయణగారిని ప్రాసిక్యూషను పక్షమున 48 వ సాక్షిగా పరీక్ష చేసిరి. 1932 సరకు శ్రీ కొమ్మిరెడ్డి వెంకటనరసింహారావుగారి అగ్రహారం బరు రివాల్వరుకు లైసెన్సుయివ్వబడెనని తెల్పిరి.

క్రాసులో సక్కిలో రివాల్వరుల లిస్టు అచ్చులోనున్నదని కూడ, కృష్ణా మేజిస్ట్రేటు సంతకము కూడ అచ్చులోనున్నదనియు, యీ ఆరు ఛాంబరు రివాల్వరు మాత్రము వ్రాతలోనున్నదనియు, వ్రాతప్రక్కన ఏ ఉద్యోగి సంతకము లేదనియు చెప్పెను.

కోయంబత్తూరు ఎగ్రికల్చరల్ కాలేజిలో సమస్తాగా నున్న కె. సుబ్రహ్మణ్యముగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 49 వ సాక్షిగా పరీక్ష చేసిరి. మూడవముద్దాయి కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తిగాదు కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో 1936. 9 లో నడివిరనియు, 4-7-38 తేదిని కాలేజిలో జేరినదనియు, 1939 ఏప్రిల్‌లో విశ్వవిద్యాలయ పరీక్షలైనపిమ్మట యింటికి వెళ్లిపోయిరనియు తెల్పిరి. కాలేజి ప్రిన్సిపాలుగారి సంతకముతోనున్న యొక ఉత్తరమును దాఖలుచేసిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 50 వ సాక్షిగా ఏలూరులో పోలీసు సబుఇనస్పెక్టరుగా నున్న పై. అప్పయ్యనాయుడుగారిని పరీక్షచేసిరి. 20-8-39 తేదిని ఐడెంటిఫికేషను పేరేడు జరిగినదనియు, అందు 35 ప్రాసిక్యూషన్ సాక్షియీ కేసులో దాఖలుచేయబడిన రివాల్వరును అయిదు రివాల్వరుల మధ్య గుర్తించెననియు తెల్పిరి.

ఎలూరు కాపరుస్థులును, రివాల్వరు ఐడెంటిఫికేషనులో మధ్యవర్తిగా నున్నట్టియు శ్రీ నడుపూరి రత్నంగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 51 వ సాక్షిగా పరీక్షచేసిరి. క్రాసులో మిగత రివాల్వరులు యీ కేసులో దాఖలుచేయబడిన రివాల్వరుకన్న శుభ్రముగా నుండెననియు, యీ కేసులో దాఖలుచేయబడిన రివాల్వరు లాంచము పెద్దదిగా నుండెననియు చెప్పెను.

భీమవరములో సామాన్యగుమాస్తాగానున్న వాడపల్లి వెంకన్నగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 52 వ సాక్షిగా పరీక్షచేసిరి. భీమవరములో కుపాకుల ఐడెంటిఫికేషను జరిగెననియు, ప్రాసిక్యూషన్ పక్షమునసాక్ష్యమిచ్చిన 36వసాక్షి యీకేసులో దాఖలుచేయబడిన రివాల్వరును స్వీకరించెననియు చెప్పెను. క్రాసులో రెండు రివాల్వరులు మాత్రమే ఐడెంటిఫికేషనులో పెట్టబడెననియు యీకేసులో దాఖలుచేయబడిన రివాల్వరు పొడవుగా నుండెననియు రెండవది లావుగాను, పొడుగుగాను నుండెననియు చెప్పెను.

భీమవరములో పోలీసు సబు ఇనస్పెక్టరుగా నున్న కె. రాజగోపాల మిందలియాయ్యగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 53 వ సాక్షిగా పరీక్ష చేసిరి. భీమవరములోరివాల్వరుల ఐడెంటిఫికేషను జరిగినదనియు, యీ కేసులో దాఖలుచేయబడినట్టియు, శ్రీ కొమ్మిరెడ్డి వెంకటనరసింహరావుగారికి జెందినట్టియు రివాల్వరును ఐడెంటిఫికేషనులో గుర్తించినదనిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 54 వ సాక్షిగా కాకినాడలో రిజర్వు కానిస్టేబులుగా నున్న జవ్వాది సూర్యనారాయణగారిని పరీక్షచేసిరి. 29-6-39 తేదిని మూడవ ముద్దాయికి వారి అన్నగారి కమూరుడు తెచ్చిన అన్నము గిన్నెలలో ఒకటానికి చీటి అంటింపబడియుండెననియు, తాము అనాడు సబు జయిలులో గార్డు డ్యూటి మీద యుంటిమనియు, యీ విషయమును హెడ్డు కనిస్టేబులుగారికి చెప్పగా సబు జయిలు సూపరింటెండెంటుగారు తెలియపరచిరని తెల్పిరి.

క్రాసులో యీ విషయము ఇంట్రీబుక్కులో వ్రాసిరో లేదో తెలియదనిరి

బెజవాడ వాస్తవ్యులును, సుబ్బాల ఎస్టేటు సీనియరు ప్రొప్రయిటరునగు శ్రీ ఊటుకూరి సుబ్బారావుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 55 వ సాక్షిగా పరీక్షచేసిరి. గత నూర్చివేలలో తమయింట గొంగతనము జరిగెననియు, అందు కొంతసామాను పోయెననియు, పోయిన సరకులలో దంతపు పిడిగల కత్తి వగయిరాలు కలవనియు, తమయింటిలోని దొంగతనము సంగతి పోలీసువారికి రిపోర్టుచేసితిమనియు, యీ కేసులో దాఖలుచేయబడిన దంతపు పిడిగల కత్తి తమదేయనియు, తమ తక్కినసామానును 18-6-39 తేదిని నాగెళ్ల అన్నలాగ్గమ్మగారింటివద్ద దొరికెననియు చెప్పెను.

ఏలూరు తిరిగి డిసెంబరు 12 వ తేదికి వాయిదా వేయబడినది.

ప్రాసిక్యూషన్ పక్షమున సబ్లిక్కు ప్రాసిక్యూటరుగారను శ్రీ చావలి సూర్యనారాయణగారు పని చేయుచున్నారు. ఒకటవముద్దాయికి డిఫెండరులేదు. రెండవముద్దాయి చనిపోయినాడు. మూడవముద్దాయి కె.పి.చక్రపాణినాయుడుగారు పనిచేయుచున్నారు. నాల్గు, ఐదుముద్దాయిలకు జి. భాస్కరరామమూర్తిగారు పనిచేయుచున్నారు.

చాలమంది త్వరలోనే ముసలివారగుదురు

పాచిపట్టిన ప్రేగులు వీరి యౌవనమును హరించివేయును

వయస్సు రాకుండానే చాలమంది ముసలివారగుచున్నారు. శరీరమున విషపదార్థములు చేరియుండుటే ఇందులకు కారణమని వైద్యప్రముఖులు తీవ్ర పరిశోధన ఫలితముగా ప్రకటించియుండిరి. మానసులకు వార్ధక్యమును చేకూర్చు విషపదార్థములు పెద్దప్రేగులలోనే ఉత్పత్తియగు నని గ్రహించిరి. శరీరములోని విసర్జనపదార్థములు 40 అడుగుల పొడుగున ఉన్న చిన్నప్రేగుల నుండా వచ్చిన తర్వాత ఈ పెద్దప్రేగులలో నిల్చియుండును. ఈ పదార్థము పూర్తిగా కనీసము దినమున కొకసారియైనా పోవలెను. వయస్సువచ్చిన కొలది ఈ పెద్దప్రేగులలో పని భాగమున కాగులేక కొటిల్ మాదిరి పాచిపట్టును. నిల్వయున్న విసర్జన పదార్థములు పెద్దప్రేగులకు అంటుకొనియుండును. దీనినుండియే విషపదార్థములు పెలువడును. చెడిన దంతములుండి వెలువడుచుండు విషపదార్థములు మాదిరి విషపదార్థములే దీని నుండి గూడ వెలువడుచు, శరీరమును మెదడును బలహీనపరచును. చెన్నగ కాళ్లకు నొప్పులు ప్రారంభ మగును. తలదిమ్ముగా నుండును. నిద్ర సరిగా పట్టదు. అజీర్ణ మేర్పడును. త్వరగా అలసట వచ్చును.



పాచిపట్టిన ప్రేగులను సరిచేయు టెట్లు

వైద్య ప్రముఖులు 1400 మంది శ్రీమంతులను పరీక్షించి, వివిధ విరేచనకారి పదార్థముల గుణమును పరిశోధించిరి. వీటిలో ఒక్కటి గూడ కీళికి సంతృప్తికరముగా లేదు. ఆహారములోని సారమునంతను శరీరము గ్రహించక ముందే దానిని వెడలగొట్టేవి కొన్ని ప్రేగులకు హాని చేకూర్చునని మరికొన్ని. క్రూషెన్ సాల్టు ఆదర్శప్రాయమైన విరేచనకారి అని నిర్ధారణ చేసిరి. దీనిని ఉదయమునసే కనకటపుపై సేవింపవలెను. విషపదార్థములను మెల్లగాను, పూర్తిగాను ఇది తొలగించును. పెద్దప్రేగులను పరిశుభ్రపరచును.

క్రూషెన్ సాల్టు వాడేవారు అత్యధిక సంఖ్యాకులు ప్రపంచమున వివిధ ప్రాంతములందు గలరు. వీరు చాల పటుత్వము గలిగియున్నారు. వీరి ప్రేగులు చాల పరిశుభ్రముగా నున్నవి. వీరు ప్రతివేకువను ఉదయమున టీలో గాని, వేడినీటిలో గాని కొంచెము క్రూషెన్ సాల్టు వేసించుచుందురు. కెమిస్టులందరి యొద్దను, బజారులలోను క్రూషెన్ సాల్టు అమ్మెదరు.

రాయలసీమ బ్యాంకు లిమిటెడ్.

బళ్ళారియందు ఇండియా గవర్నమెంటు కంపెనీ చట్టము ననుసరించి 1939-వ సం॥ నవంబరు 25-వ తేది శనివారమునాడు రిజిష్టరు చేయబడినది.

రిజిస్టర్డు ఆఫీసు విలాసము:
హనుమంత విలాస్, కృష్ణమాచారి కోట్లు, బళ్ళారి.

డైరెక్టర్లు:

బళ్ళారిజిల్లా ప్రతినిధులు:
1 శ్రీ. పోలంగిరి సీతారామరెడ్డిగారు, బి. ఎ. బి. యల్., వకీలు, యం. యల్. ఏ. [చేర్మన్, డైరెక్టర్ల బోర్డు.
2. శ్రీ. ముల్లంగి సూరప్పగారు, మర్చెంటు.
3. శ్రీ. పత్తి సోమరాయప్పగారు, బ్యాంకరు అండ్ మర్చెంటు.

అనంతపురం ప్రతినిధులు:
1. శ్రీ. మూడేళ్లి నారాయణరావుగారు, బి. ఎ., బి. యల్., యం. యల్. బి. వకీలు.
2. శ్రీ. మూలా లక్ష్మీనారాయణస్వామిగారు, బ్యాంకరు అండ్ మర్చెంటు, తాడిపత్రి.
3 రావ్ బహదూర్ డి. నారాయణరావుగారు, రిటైర్డు డిస్ట్రిక్టు కలెక్టరు, గుత్రాసు.

కర్నూలు ప్రతినిధులు:—
1. శ్రీ. మేడం వెంకయ్యశ్రేష్ఠిగారు. బ్యాంకరు అండ్ మర్చెంటు, కర్నూలు.
2. శ్రీ. దేశపాండె సుబ్బరావుగారు, వకీలు, లాండ్ హోల్డరు, నంద్యాల.

కడప ప్రతినిధులు:—
1. శ్రీ. కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారు, మర్చెంటు, మునిసిపల్ చేర్మన్, ప్రొద్దుటూరు.
2. శ్రీ. శీరా సుబ్బరావుగారు, బి. ఎ. బి. యల్., వకీలు, కడప.

చిత్తూరు ప్రతినిధి:—
1. శ్రీ. యం. అనంతశయనం అయ్యంగారు, బి. ఎ. బి. యల్., ఎం. యల్. ఏ. (సెంట్రల్) వకీలు, చిత్తూరు.

బళ్ళారి.
30-11-1939.

బి. వి. శేషగిరిరావు, బి. కాం.
సెక్రటరి, రాయలసీమ బ్యాంకు లిమిటెడ్.

కండ్లుమూసికొనిపరిశీలించినను క్రొత్తరకము
లిస్టరీన్ టూత్ పేస్టు
నాణ్యము స్పష్టమగుచున్నది



ఆంధ్రపత్రిక

౧౯౩౯ వ సం॥ డిశంబరు నెల 5-వ తేది

మంగళ వారము

గాంధిజీనాయకత్వము

గాంధిమహాత్ము డొక్కడే భారత స్వరాజ్య సంరంభమును దౌర్జన్య రహితమార్గముల నడుపగల నాయకుడు. ఆయనయందు సత్య అహింసలు మూర్తీభవించియున్నవి. ఆయన నను సరించువారును సత్య అహింసలయందు సంపూర్ణవిశ్వాసము గలవారై, మనోవాక్కాయ కర్మలందు అహింసనే ఆరాధించు చుండవలెను. అప్పుడే ఆయన యీయుద్యమమును నడుపునట్లును, యీ భారమును వహించునట్లును జెప్పుచున్నారు.

ఆయన ప్రతివారమును హరిజన్ పత్రికలో వ్రాయు వ్యాసములను జదివి వాని యర్థమును గ్రహించిన యెడల ఆయన కోరెడి శిక్షణము కాంగ్రెసువాదులలో గలుగగలదని చెప్పుటకు సందేహము లేదు. "కాంగ్రెసువాదులు ప్రతివారమును మనకు నుత్తరువుల నిచ్చు ప్రకటనపత్రముగ నెంచి తిప్పకుండా హరిజన్ పత్రికను చదివెదరని నమ్ముచున్నాను." అని గాంధిమహాత్ముడే కిందటివారము హరిజన్‌లో వ్రాసెను.

హరిజన్‌లో నెపుడు వ్రాసిన ను సత్యము, అహింస, ఖద్దరు, అస్పృశ్యతానివారణము మున్నగు నిర్మాణ కార్యక్రమాంశములగూర్చియే గదా, వీనిలో క్రొత్త దేమున్నదని అనుకొనవచ్చును. కాని యింతవరకును స్వరాజ్య సంరంభమున యీ కార్యక్రమ ప్రాముఖ్యము కాంగ్రెసువాదులలో నగ్రగణ్యులకే తెలియలేదన్న నతిశయోక్తికాదు. గాంధిమహాత్ము డీవిషయముల తరచి తరచి ఆలోచించి యిపుడు వ్రాయువ్యాసములను జదువగా నూతనాంశములు నూతనాలోచనలు గాన్పించును. ఆ విషయములు నిత్యపాఠకులు సులభముగ గ్రహింపగల్గునరు మా నమ్మకము.

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు ప్రచారకులకును గాంధిమహాత్మునకును జరిగిన సంభాషణవివరములును వానిపై మహాత్ముడు హరిజన్‌లో వ్రాసిన ప్రధానవ్యాసమును పత్రికయందు ప్రచురించియుంటిమి. గాంధిమహాత్మునియందు సంపూర్ణవిశ్వాసము లేనివారు, ఆయన చెప్పెడి రాటమునందు, సత్య అహింసలయందు విశ్వాసము లేనివారు ఆయనతో చర్చించి, ఆ వాదమును గ్రహించి ఆయననాయకత్వము నంగీకరించిరి. భారతదేశమున నితరరాష్ట్రములందును ఇట్టి పరివర్తనమే కలుగవలెను. కాంగ్రెసు వర్కింగుకమిటీ భవిష్యత్కర్తవ్యమున మహాత్ముని యిచ్ఛనే అనుసరణీయముగ నిర్ణయించిన విజ్ఞత్వము అప్పుడు అర్థముకాగలదు. ప్రస్తుత మేర్పడిన క్లిష్టపరిస్థితిలో అనవసరమైన రాయబారములను జరిపి అవి విఫలమైనయెడల సత్యాగ్రహ సంరంభమును నడుపుట కాయనకే అధికారమును కాంగ్రెసు వర్కింగు కమిటీ యిచ్చుటయు యుక్తముగ నున్నది. ఇదివరలో శాసనసభలందు జేరి మంత్రిపదవుల నంగీకరించుటకు ముందు సత్యాగ్రహోద్యమమును తాత్కాలికముగ నాపినదియు గాంధిమహాత్ముడే. దాని నిపుడు ఆరంభింపవలె నన్నను ఆయనయే యుత్తరువు నీయవలెను. అందుకు దేశమును సిద్ధముచేయకుండ తొందరపడి యుత్తరువుల నియరని ఆయన వ్రాయుచున్న వ్యాసములు స్పష్టముచేయుచున్నవి. సత్యాగ్రహయోధులు యెట్టి శిక్షణమును బడయవలెనో వ్రాయుచుండిరి. సత్యాగ్రహ సంరంభము శాంతముగ దౌర్జన్య రహితముగ జరుగవలె నని మహాత్మునితోబాటు కాంగ్రెసువాదు లందరును అంగీకరించునెడల అందుల కాయన పెట్టెడి షరతుల నన్నింటిని గూడ అంగీకరింపక తప్పదు.

"దండధరుడై యుద్ధమును జేయు సిపాయికి కనీసగుణసంపద కొంత యుండవలెనన్నట్లే సత్యాగ్రహికిగూడ అహింస కనుకూలమగు గుణసంపద కొంత యుండవలెను. నూలువడుకుటలో అత్యంతమగు ప్రతిభ యుండి దానికి గావలసిన తంతు అంతయును యెరిగియుండుట ముఖ్యమైన గుణము. సత్యాగ్రహి యెప్పుడును నిర్మాణ కార్యమును జేయును. లక్షలాదిమంది నూలువడుకుట కంటె చేయగల నిర్మాణకార్య మింకొకటుండదు..... నే నిదివరలో వేలసార్లు చెప్పిన మాటలనే యిపుడు చెప్పుచున్నాను. లక్షలాదిజనము స్వరాజ్యముకొరకై నూలు వడికినయెడల సత్యాగ్రహముతో నవసరముండదు. ఇటువంటివి మన ప్రయత్నమును ప్రపంచ మెప్పుడును జూచియుండదు. శత్రువును మనవైపునకు త్రిప్పుకొనుట కదియే గట్టిపద్ధతి" అని గాంధిమహాత్ముడు వ్రాసిన వాక్యములు తీవ్రముగ నాలోచింపవలసి యున్నవి. భారత రాజకీయ వేత్తలు కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీని గురించియు అది యేవిధముగ సాధ్యమగుననియు నాలోచించు చుండవచ్చును. భారత దేశమునకు దగిన రాజ్యాంగవిధాన మెట్టి దని తలపోయుచుండవచ్చును. కాని రాటమును గురించిన ఆలోచన పూర్తియైన తరువాతనే యీ ఆలోచనలు పనికి రాగలవు. ప్రతి రాష్ట్రమును విదేశము నుండి వచ్చినట్టిగాని, యీ దేశముననే తయారైనట్టిగాని మిల్లుగుడ్డపైనాధార పడక కావలసినంతనూలు వడుకుచున్న యెడల మహాత్మునకు తృప్తి గల్గుననియు, అప్పుడే చారినాయకత్వము లభించగలదనియు, అప్పుడే దౌర్జన్య రహితయోధులు సిద్ధము కాగలరనియు వారి ఆదేశమైయున్నది. ఇదియంతయు ఒక వృద్ధపితామహుడు చెప్పెననిగాక స్వాతంత్ర్యమును గావలెనన్న కారణముచేత చేయవలె నని వారికోరిక. ఈ ఆదేశమును దేశము గ్రహించి పనిచేయునని నమ్మెదము.

ఆంధ్రదేశము గాంధిమహాత్ముని నాయకత్వమును అంగీకరించుటలో నగ్రగణ్యముగ నుండెను. నేమను అందేమాత్రమును వెనుదీయ దనియు, మహాత్ముడు కోరినటుల సత్యాగ్రహయోధులను తయారుజేయు ననియు, యిటీవలను రాటము వెలయునను నియు, ప్రతికాంగ్రెసువాదియు విధిగా రాటమును ద్రిప్పుననియు నమ్ముచున్నాము. ఇపుడు అఖిలభారత చరఖాసంఘ విక్రయశాలలందున్నునిలువయున్న ఖద్దరు నంతను కొనుటలో ఆంధ్రులు తోడ్పడవలెను. నిర్మాణకార్యక్రమ ప్రబోధమును జేయవలెను. ప్రతి మ్యునిసిపాలిటీయు, జిల్లాబోర్డును యీ కార్యక్రమమునందు జేయదగిన సహాయము నంతను జేయవలెను. ఇపుడు విరామమును బొందుచున్న కాంగ్రెసు శాసనసభ్యులందరును తమతమ నియోజకవర్గములం దహర్నిశలును ప్రచారము చేయుచు మహాత్ముని నాయకత్వము యొక్క అర్థమును బోధించుచు సత్యాగ్రహయోధులను సిద్ధముచేయవలెను. అప్పుడే వారు కర్తవ్య నిర్ణయమున దోడ్పడినవా రయ్యెదరు. గాంధిమహాత్మునినాయకత్వము సఫలముకాగలదు.

జాతిసమితికి విజ్ఞప్తి

ఫిన్లాండు ప్రభుత్వపు విజ్ఞప్తితో జాతిసమితి తిరిగి ప్రపంచదృష్టిలోనికి వచ్చినది. అంతర్జాతీయ వివాదముల పరిష్కరించి, యుద్ధముల కవకాశములు లేకుండ జేయుటకును, బలవంతములగు దేశముల దురాక్రమణనుండి ఇతర రాష్ట్రములగాపాడుటకును సమష్టిగనం దరుకలసి ప్రయత్నించుటకును జాతిసమితి మొదట నేర్పరచుకొనబడినను, ఆ యాదర్శమును సాధించుటయందు సమితి నిర్మాణము పూర్తిగ విఫలమగుట జగద్విదితము. సమితి యేర్పడినప్పిమ్మట గత పదివత్సరములలో సమితిసభ్యుల లోనే అనేకదురాక్రమణలు జరిగెను. అబిసీనియా ఆక్రమణ సందర్భమున సమితిరాష్ట్రములు ఫలవంతమగు చర్య దీసుకొనజాలకపోయెను. ఇక మంచూరియా లాగుకొనబడినపుడుగాని, చైనా యుద్ధమునకు గురిచేయబడినపుడుగాని, సమితి ఏమియు చేయజాలకపోయెను. ఐరోపాఖండమున సమితి కార్యాలయపు కండ్ల యెదుటనే ఆస్ట్రియా ఆక్రమింపబడినపుడు, జెకోస్లావాకియా కబళింపబడినపుడు, పోలండుపంచుకొనబడినపుడు, ఆల్బేనియా అదృశ్యము గావింపబడినపుడు, జాతిసమితి కార్యాలయ భవనమునందు వాని పేరే వినిపించలేదు. ఆంగ్ల ఫ్రాసు జర్మనీ దేశములు కిపుడు జరుగుచున్న మహాసంగ్రామము సందర్భమునగూడ సమితి ప్రసక్తి ఏ మాత్రము వినిపింపలేదు. ఈ విధముగ బలవత్తరమగు రాష్ట్రములకు సంబంధించిన యుద్ధములందు సమితియొక్క నిస్సహాయస్థితి అనేక పర్యాయములు ప్రకటితమైనది. దీనితోబాటు జాతిసమితినుండి జపాను జర్మనీ మొదలగు దేశము లుపసంహరించుకొనుటచేతను అమెరికా సంయుక్తరాష్ట్రము లసలే చేరక దూరముగ నుండుటచేతను సమితి పలుకుబడిగూడ సన్నగిల్లెను. ఇట్టి స్థితిలో ఆపత్సమయమున ఫిన్లాండు గావించిన విజ్ఞప్తివలన, సమితినుండి సకాలమున వారి కెట్టి సహాయము లభింపగలదో సంశయాస్పదము.

కాని, ఫిన్లండుప్రభుత్వము విజ్ఞప్తిపై సమితి సమావేశము నేర్పరుచుట నాక్షేపించుచు సోవియటు విదేశాంగ మంత్రి మాలటావుగారు గావించిన విచిత్ర విమర్శనమాత్రము ప్రపంచమంతను విస్మయపరచును. సోవియటు ప్రభుత్వము, ఫిన్లండు ప్రజలతో యుద్ధము జరుపుటలేదట. ఫిన్లండును యుద్ధముచే బెదరించుటలేదట. విజ్ఞప్తి నంపినది ప్రజాప్రభుత్వము గాదట. తాము క్రొత్తగా టెరిజకోయం దేర్పరచిన ప్రభుత్వమే సరియగు ప్రజాప్రతినిధ్యమగు ప్రభుత్వమట. అట్లగుచో సరిహద్దునుదాటి, ఫిన్లండు నాక్రమించుచున్న రష్యాసైన్యములు ఫిరంగిగుండ్లతో డనుమారణయంత్రములతోడను గావించుచున్నపని యేమి? ఫిన్నిషునగరములపైనను గ్రామములపైనను భయంకరమగు బాంబులవర్షించుచున్న రష్యను విమానదళ మొనర్చుచున్నపని యేమి? ఫిన్లండు ప్రజలపైనను, ప్రభుత్వముపైనను ఇది యుద్ధము కానిచో మరి దీనిపేరేమి! ఇదియంతయు కలుగక క్రీడ లని ప్రపంచము భావింపవలెనని మాలటావుగారి యుద్దేశమా! సోవియటులచే నాక్రమింపబడిన ప్రాంతమున నేర్పడిన క్రొత్త ప్రభుత్వమును, సోవియటులు ముందు ముందు తమఖడ్గబలముచే ఫిన్లండు అంతటిపైనను విధింపవచ్చును. కాని ప్రస్తుతమునాత్రము హెల్సింకియందలి ప్రభుత్వమే ఫిన్లండుజాతీయప్రభుత్వమను విషయమును ప్రపంచముగాదనజాలదు. స్వచ్ఛందముగ నెన్నుకొనబడిన శాసనసభయందలి ప్రజాప్రతినిధులచే నా ప్రభుత్వ మేర్పడి యున్నది. రష్యా ఆదరణక్రింద నేర్పరుపబడిన ప్రభుత్వముం కట్టి లక్షణములు లేవు. కనుక, జాతిసమితి నేడీ యాక్షేపమును ప్రకటించుచు అన్నిస్థలములందు ఫిన్లాండు సైనికులు ధైర్యసాహసములగ నున్నను ఫిన్లాండు ప్రజలు తెలియుచున్నారు.

రాజకోట

రాజకీయ సంస్కరణముల సమర్థన

గాంధిమహాత్ముని విమర్శకు సంస్థానాధికారుల జవాబు

రాజకోట, డిసెంబరు 4:—

గాంధిమహాత్ముడు రాజకోట సంస్కరణములనగూర్చి హరిజన్‌లో వ్రాసిన విమర్శకు ప్రత్యుత్తరంగా రాజకోట దర్బారు వారీక్రింది ప్రకటనను జేయుచున్నారు.

1. రాజకోటలో స్థిరంగావున్నవారికిన్నీ, మూడేళ్లకు తక్కువగాకుండా యీ సంస్థానంలో నివసిస్తున్నవారి కందరికిన్నీ కూడా అనగా 21 యేళ్లకు తక్కువగాని వయసుగలవారి కందరికీ వోటింగుహక్కు యియ్యబడెను.

2. రాజకోటలో సంస్థానం పాస్తులున్నవారిలో యీ సంస్థానంలో నివసించకుండా వున్నవారికి మాత్రమే పాస్తులుమంజూరు వర్తిస్తుంది. దీనివల్ల వోటరులసంఖ్య వెనుకటికంటె చాలా అధికమయింది.

3. యీసారు జాతీయ నిర్మాణశాఖలు ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులను వశపరచబడెనని మిక్కిలి గొప్పయాధ్య. దీనినిగురించి గాంధిగారు మాకు వర్తించారు. ఈశాఖలన్నీ శాసనసభకే బాధ్యులై వుటాయి. మరేసంస్థానంలోను యిటువంటి గొప్పశాఖలు ప్రజాప్రతినిధులను వశపరచబడి వుండలేదు.

4. ఇప్పటి ప్రజాప్రతినిధి సభను పలహోనెస్టవానికి మాత్రమే అధికారం వుండేది. ఇప్పటి సభకు శాసనాలను చేయడానికి సంపూర్ణమైన అధికార వుంది. ఆదాయవ్యయ పట్టికమీద వోటుచేయడానికి కూడా ప్రజాప్రతినిధిసభకు అధికారం వుంది.

5. ఇప్పటి సభలో సభ్యులసంఖ్య వెనుకటి సభలో సభ్యులసంఖ్యకంటె చాలా తక్కువగా వుందని గాంధిగారు వ్రాశారు. ఇప్పటి సభలో 60 మంది సభ్యులున్నారు. వెనుకటిసభకు అధికారులేవు గనుక సభ్యులసంఖ్య హెచ్చుగా వుంటేనేమి. ఇప్పటిసభకు అధికారాలు వున్నాయి గనుక సభ్యులసంఖ్య మిక్కిలి హెచ్చుగా వుంటే సరిగా ఆలోచించడానికి వీలుగావుండదు. జనసంఖ్యను బట్టిచూస్తే ప్రతినిధులసంఖ్య 60 మందికంటె చాలా తక్కువగానే వుండాలి బరోడా గ్వాలియరుసంస్థానాలలో ప్రజాప్రతినిధి సభలలో సభ్యులసంఖ్య జనసంఖ్యను బట్టిచూస్తే చాలా తక్కువగానే వుంది.

6. సభ్యులందరూ ఎన్నుకొనబడినవారుగానే వుండాలి. సభ్యులలో కొందరిని నియమించడం సరియైన పద్ధతి కాదని గాంధిగారు వ్రాశారు. సభ్యులను నియమించకపోతే ధనవంతులు, భూస్వాములు, విద్యాధికులు మొదలయినవారికి సభలో ప్రాతినిధ్యం వుండదు.

ఢెబరీగారు తనతో చెప్పినప్రకారంజరగలేదని గాంధిగారువ్రాస్తూ సభ్యులలో అశ్మగౌరవంకల వారందరూ అసహాయోద్యమమును ప్రారంభించవలెనని గాంధిగారు వ్రాశారు. సంస్కరణాలను గాంధిగారు సాకల్యంగా చదివివుంటే యీలాగు వ్రాసివుండరు. ఈ సంస్థానంలో మిక్కిలి కొద్ది మందికంటె తక్కినప్రజలందరికి యీ సంస్కరణల వల్ల పూర్తిగా సంతృప్తి కలిగింది. వారందరూ రాజుగారికి అధికమైన కృతజ్ఞతను తెలుపుతున్నారు.

హోసుబాలు ధనజీ మాలవ్యా, పోసకులాల పురుషోత్తం ఆనంద, ముల్లా వాజీ, డా॥ డి. జె. గజ్జరు, చోటాలాలు పోసకులాలుగా, సౌభాగ్యచందు మోడీగార్లను గాంధిగారికి వెనుక ప్రతినిధి సంఘసభ్యులనుగా నామాంచారు. వీరందరూ ఆశ్మగౌరవం కలవారే. వీరందరూ కూడా యిప్పుడు సంస్కరణాలను మనఃపూర్వకంగా ఆమోదించారు.

ఢెబరు జట్టువారు మాత్రమే అసంతృప్తిని వెల్లడించారు. వారి ప్రోత్సాహంవల్లనే గాంధిగారిప్పుడు సంస్కరణాలను నిరసిస్తూ హరిజన పత్రికలో వ్రాశారు. భాయసు తెగవారు కూడా సంతృప్తిని తెలిపారు. ముస్లింసంఘంవారు కూడా సంతృప్తిని వెల్లడించారు. హిందువులలో ప్రధాన సంఘాలవారున్నూ, వ్యవసాయదారులున్నూ కూడా సంతృప్తిని తెలిపారు. వ్యవసాయదారులున్నూ భాయసులున్నూ ఢెబరు జట్టువారి పద్ధతులను తీవ్రంగా నిరసిస్తున్నారు. ఇటుపైని అల్లరులు జరిగితే వాటికి ఢెబరుగారే బాధ్యులవుతారని కూడా భాయసులు ప్రకటించారు. వ్యవసాయదారులు ఢెబరు జట్టువారినుంచి రక్షించవలెనని రాజుగారిని కోరారు అని అధికారులు ప్రకటించారు (అ. ప్రె.)

సంగీకరించాడు. సర్లిండు విజ్ఞప్తిని చర్చకు దీసుకొనునెడల, రష్యాగూడ సమితినుండి విడిపోవునని బెదరించుచున్నాడు. ఎవరికివారు తమవిషయము వచ్చినపుడెల్ల సమితినుండి విడిపోవుచుండుచో ఇక సమితియొక్క ప్రయోజన మేమియో దెలియకున్నది. కాని రష్యా అంతవరకు వెళ్ళనవసర మగునని భావింపనక్కరలేదు. జాతీసమితి చర్చలు ముగిసి, కార్యక్రమాపమునకు దిగువరికి, రష్యా తనపనిని ముగించుకొనవచ్చును. అపుడు సమితి ఏమి చేసినను కేవల గతజల సేతుబంధనము మాత్రమే యగును.

ప్రజాప్రతినిధి పరిషత్తు

భారతదేశానికి కావలసిన అధినివేశ ప్రతిపత్తి ఎటువంటిది?

డా॥ పట్టాభిసితారామయ్యగారు

IV

సంపూర్ణస్వాతంత్ర్యమనేది మనం [illegible] సిన సాధనమే గాని కాలపరిణామంవల్ల [illegible] మాన్యకాదు. ఆధునిక సంస్థానికి యుద్ధంలో ఏ దేశమున్ను మిగిలిన ప్రపంచంతో సంబంధం లేకుండా తనుండజాలదనిన్ని భారతదేశమూడా ఏకాకిగా నుండజాలదనిన్ని అన్ని దేశాలకు పరస్పర వ్యవహార సంబంధములు నిరాకరామ పేరువలె అల్లుకొనియున్నవనియు తెరచు చెప్పుచున్నారు. అన్ని దేశాలతో సంబంధాలేకుండా విడిగా మూలపడి కూర్చుండడమే నాగరకతా నికాపం లేకపోవడము భిన్నజాతులను సమన్వయం చేయగల్గుటయే విజ్ఞాన సంస్కార మనియెంచుకొనుము. స్వాతంత్ర్యము అనగా సమగ్రమైన సమస్వభావముతో అధికదేశాలవారుగాని, భిన్నసోదరులుగాని ఇరుగు పొరుగువారుగాని పరస్పరాశ్రితులై వ్యవహరిస్తూ ఉండడమే స్వతంత్రంగా జీవించడమనియెంచుకొనుము. అటువంటి సత్యాన్ని బ్రిటిష్ వారి అధినివేశ రాజ్యమండలిలో చేరిరాజ్యము లందు క్రమంక్రమంగా సంపూర్ణవృద్ధి నొందియున్నది. లాహోరు కాంగ్రెసు సభలో మనము సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనని తీర్మానము చేసియుండిన దాదిగా పైజెప్పిన సమస్వభావ వృద్ధి పొందియుండెను. లాహోరు కాంగ్రెసువారికి "స్వరాజ్య"మనే పదమునకు సరియైన నిర్వచనము లేకుండెను. సాధ్యమైనయెడల సామ్రాజ్యాంతర్గతమైనయెడల స్వాతంత్ర్యమనియు, లేదా అవసరమైనచో సామ్రాజ్యాతీతమైన స్వాతంత్ర్యమనియు స్వరాజ్యమునకు అప్పటికి అర్థం చెప్పబడుచుండెను. 1921 సం॥లో లండనునందు బ్రిటిష్ వలసరాజ్యాల మహాసభ జరుగనున్న సమయంలో 1920 సంవత్సరము నందు స్వరాజ్యమును గూర్చిన ఊహ మనకు తట్టెను. ఆ వలసరాజ్యాల సభ 1928 సం॥లో తిరిగి సమావేశమైనప్పుడు, అధినివేశము నే పదమునకు మనకిప్పుడు బాహాటంగా తెలిసిన నిర్వచనము నిరూపింపబడెను. భారతదేశం కూడా, ఒక భాగస్వామిగా (అనగా ఇంగ్లాండుతో సమానభాగస్వామిగా) సామ్రాజ్యంలో చేరియుండవలెననియు, ఎట్టకేలకు, అధినివేశమను మాట భారతదేశానికి గూడా సంపూర్ణమైన సార్థకనామధేయము కావలెననియు, బ్రిటిష్ రాజకీయవేత్తలు, భారతదేశమును గురించి ప్రస్తావించుచున్నారు. అయితే యీ భాగస్వామ్యము ఎటువంటిది? భారతదేశమే భారతీయులకును బ్రిటిష్‌వారికిని సమానంగా భుక్తము కావలెనని అర్థమా? అటువంటి భాగస్వామ్య మైనయెడల దాని కొక నమస్కారము. కాని, ఆరీతిగా గాక, బ్రిటిష్ సామ్రాజ్యాధీన రాజ్యమండలిలో చేరిన (కామనువెల్తులో చేరిన) వివిధ రాజ్యములతో గల పరస్పరాశ్రయలాభమును పొందుటకు ఇంగ్లాండున్ను ఇండియాయున్ను సమానభాగస్వాములుగా నుండవలెననే యెడల, అటువంటి సామ్రాజ్యమండలిలో భారతదేశం నిరభ్యంతరంగా సంతోషపూర్వకంగా చేరియుండుటకు అంగీకరింపగలరు. కాని అట్టి సామ్రాజ్యమండలిలో చేరిన దేశమేదియును పరాధీనమైనదిగా నుండకూడదు. అటువంటి బ్రిటిషు సామ్రాజ్యమండలిలో, బ్రిటిష్-భారత సామ్రాజ్యమండలిగా వ్యవహరింపబడి ప్రపంచములోనికెల్ల అగ్రగణ్యమైన సామ్రాజ్యమండలిగా వర్తింపగలదు. అందువల్లనే, సెప్టెంబరు 14 తేదిని, మేము ప్రకటించిన అభిప్రాయ పత్రికయందు సామ్రాజ్యంలోచేరిన ఇతరభాగములకుకూడా స్వాతంత్ర్య విమోచన కలుగజేయబడవలెనని వెల్లడించియుంటిమి. భారతదేశానికి ఏరోజున స్వాతంత్ర్యం-ఏరూపంగానయితేనేమి-ని రూపింపబడునో ఆరోజునాడే సామ్రాజ్యంఅనేది ఉండనేకూడదు. ఇదంగతి మాకు తెలియును. కనుక భారతజాతి తనదృష్టిలో ఉంచుకొన్న ఆదర్శలక్ష్య మిదియే. ఈ లక్ష్యమును అహింసా సత్యములనెడి ఉత్తమ ధర్మసూత్రములచే భారతజాతి సాధింపదలంచియున్నది. సామ్రాజ్యమనే పదము, పరిపాలనాయంత్రము అనే పదము, గౌర్జన్యాధికారము అనే పదము పర్యాయపదములుగా సమానార్థద్యోతకములుగా నున్నవి. బ్రిటిష్ మకుటములో భారతదేశమే అత్యంత దీప్తిగల రత్నమాణిక్యముగా నున్నదని లోకమంగీకరించియున్నది. అంతే కాదు, ఆ కిరీటముయొక్క యావత్తు నక్షత్రకిన్నిన్ని, శిల్పమునకున్ను యీ యమూల్యరత్నమే ఆ శిల్పచమత్కారమునకు ఆధారభూతమైన నాయకమణిగాను, కొలికి పూసగాను ఉన్నది. కర్జను ప్రభువు చెప్పినట్లుగా, "భూగోళములోని మానవ ముఖ్యఖండమునకంతకును యీదేశము ఆయువుపట్టువంటి స్థానముగా నున్నది." అందువల్ల భారతదేశ ముక్త ద్రప్రపత్తిగా పలుముఖములతన ప్రతాపమును సాగింపవీలైన కేంద్రముగా చెలసియున్నదను ఖ్యాతి పొందినది ఈ దేశమునకు దగ్గరగానగాని దూరంగానగాని చుట్టుపక్కలనున్న రాజ్యాలవారిపై భారతదేశ ప్రభుత్వము తన రాజకీయాధికార ప్రాబల్యమును ప్రసరింపజేయ గల్గుటవల్లను, ఆ చుట్టుపక్కల రాజ్యాలవారి బాగోగులు భారతదేశము నను [illegible] పైజెప్పి [illegible] తీరు తెల్లమగుచున్నవి. కర్జను ప్రభువు ఇంకను యీ విషయమై ప్రస్తావించును నిరోకమాట చెప్పెను. "అఖిలప్రపంచ వ్యాప్తమైన బ్రిటిషు సామ్రాజ్యం చక్రవర్తియగు భారతదేశము కేంద్రస్థానమైయున్నది. అంతేకాగా, "ఇంగ్లాండులో మన్న బ్రిటిష్ విదేశాంగ కార్యాలయమూ నికి తత్సమానమగు భారతశాఖగా ఇంకొకటి లోపల విదేశాంగ వ్యవహారశాఖవర్తించుచున్నది" అని కర్జనుప్రభువు చెప్పియుండెను.

భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి యివ్వబడినయెడల, అప్పుడు బ్రిటిషు సామ్రాజ్యము యొక్క పశ్చాద్భాగంలో ఏర్పడిన వ్యవహార మంత్రకేంద్రంగా ఉండజాలదు. భారతీయులు హిందూమహాసాగరమందలి 1857 సంవత్సరమునందు తమకు బాటుచేసి స్వాతంత్ర్యపోరాటము చేసియుండిన పూర్వమున్ను, 1885 సం॥ మొదలు 1920 సం॥వరకు విద్యావంతులైనవారు శాసనబద్ధబలంతో పోరాటము సాగించియుండిన పూర్వమున్ను, తక్కువగా ప్రజాబలమైన ప్రస్తుత పోరాటము సాగింపబడక పూర్వమున్ను, బహుకాలము క్రిందట 1858 సం॥లో మాక్స్‌ముల్లరు యీ క్రిందిరీతిగా ప్రకటించియుండెను:—

"భారతదేశానికి బ్రిటిషు ప్రముఖులు తెచ్చిపెట్టిన క్రొత్త క్రొత్త సాధింకవ్యవహార పద్ధతులయొక్క ఫలితము భారతీయులు పొందవలెనంటే, ఇంగ్లాండులోనే ప్రస్తుతం పరిపాలనాధికారం వహించియున్న తెరగనుల వారుగాయు వారిస్థానే పాశ్చాత్యులకు పాలకులుగాయు అధికారము వహింపవలెను; లేదా, హిందూదేశీయులే తగినంతబలము చేకూర్చుకొని తమపైనున్న ఆంగ్లేయ పరిపాలనాధికారమునే పడిగొట్టవలెను."

నేటి పరిస్థితులను బట్టి చూడగా, మొదట చెప్పబడినది సంభవింపలేదు. రెండవది మాత్రము చాలావరకు నడుస్తున్నది. కనుక, భారతీయుల జన్మహక్కును భారతీయులకిచ్చుటకు బ్రిటిషువారు అంగీకరించవలెను. అట్టిది బ్రిటిష్ వారితో ఘర్షణలుకావలసిన వ్యవహారమైయున్నది. అధినివేశ ప్రతిపత్తియే యీ వ్యవహార పరిష్కారముయొక్క పర్యవసానము. ఇంతకు పూర్వము ఇతరదేశాలలోని ఇతరజాతులవారు కూడ తమ స్వాతంత్ర్యమును తాము సాధించియుండిరి. ఒకొక్కక శతాబ్దంలో ఒకొక్క రాజకీయ సిద్ధాంతము సర్వోత్కృష్టమైన మహోపదేశంగా లోకంలో వ్యాపించుండిన రీతిగానే, యిప్పుడు యీ యిరువదవ శతాబ్దంలో ఒకొక్కటి పుష్కరం గడచినకొలది భిన్నజాతుల సోదరభావముతో కూడిన విశాలదృష్టితో సర్వంగా సమన్వయింపబడిన మానవ స్వాతంత్ర్యభావము నానాటికి నూతన రూపమునుదాల్చి క్రమవికాసమును పొందుచున్నది. భిన్నరాజ్యాల సాముదాయికమండలియనునది పైజెప్పిన పరమావధికొకసోపానముగా నున్నది. కనుక, యీ సాముదాయిక రాజ్యమండలియందు అంతర్భాగములుగా చేరియున్నట్టి సామ్రాజ్యపేరువరకు శాఖలుగా లోబడియున్న యీ రాజ్యములు ప్రస్తుతము "అధినివేశము"లను పేరుతో వ్యవహరింపబడుచున్నవి. అక్రమేణ ఆధీనస్థితినుండి సంపూర్ణస్వాతంత్ర్యము నెట్లు క్రమేపి పొందగల్గెనో ఆ క్రమపరిణామాభివృద్ధిని కొంచెం వివరంగా పరిశీలించుట మన ప్రస్తుతాశయమునకు ప్రయోజనకరముగ నుండగలదు.

లండనులో బొంబాయివెండి వ్యాపారం

లండను, డిసెంబరు 4:—

బొంబాయిలో బంకసాలలనుండి సప్లయి చేయబడు వెండికి లండనుబజారులో గిరాకి ఎక్కువైనది. నేడుమాత్ర చాలఎక్కువగ వ్యాపారము నడచినది. బొంబాయివెండి కావలెనని కోరుకూ, ఆర్డర్లిచ్చేవారికి పదను వెంకిసప్లయి చేయుట కొంతవరకు నిలువపలసినదని గత శుక్రవారము వాడు లండనులోని వెండి బంగారు విక్రయ సంఘంవారు తీర్మానించిరి. ఈవిధంగా తీర్మానించినందులకు బొంబాయి వెండివర్తకులు ఆశ్చర్యము కల్పించుకొని ఇట్టితీర్మానం చేయుటకు వ్యాపారపు మర్మములకు సంబంధించిన చిక్కులే కారణములు. ఆర్డరిచ్చినవారికి వారము రోజులలోగా సరుకు సప్లయి చేయుట లండను మార్కెటులో మామూలు పద్ధతిగ వుంటున్నది. కాని గత శుక్రవారము వారు బొంబాయి వెండి కొరకై బేరాలు ఎక్కువ గిరాకీగా తగులుటవలన ఆర్డరు లిచ్చినవారందరకును సరకు సప్లయి చేయుటకు రమారమి మూడు వారాలవరకు వ్యవధి కావలసినంత చిక్కు ఏర్పడినది. దీనికి లండను వర్తకులు ఒప్పుకోలేదు. ఆర్డరు లిచ్చిన తోడనే ఆర్డర్లన్నీ సహా బ్యాంకు హామీలు ఇచ్చినవనే తప్ప ఇంతవరకు సప్లయి చేయుటకు వాగ్దానపడ నేరదు. అందువల్ల గత శుక్రవారము అట్టి తీర్మానము చేయబడెను. (రూటరు)

రైటి ప్రభుత్వమును రషియా అంగీకరింపదు

'ప్రజాప్రభుత్వము'తో సంప్రదింపులు జరుపబడునని మాల్టావు ప్రకటన

రషియాదాడి—ఫిన్లండు తీవ్రప్రతిఘటనము

మంచుకొండల యుద్ధకార్యమునకు అవరోధ మేర్పడుట

ఫిన్లండు వ్యవహారమున స్వీడను జోక్యము కలుగజేసికొనునా?

రాజీరాయబారములకు మాల్టావు ప్రత్యుత్తరము

లండను, డిసెంబరు 4:—

ఫిన్లాండు స్వాతంత్ర్యమును భంగపరుపనట్టి రషియా కోరికల గురించి సంప్రదింపులు జరుప ఫిన్లాండుప్రభుత్వమువారు సిద్ధముగనున్నట్లు మాస్కోనగరమునందలి స్వీడనురాయబారి మాల్టావుగారికి తెలియజేసిరి. హెలిసింకిలో ఏర్పడిన ప్రభుత్వమును రషియా ప్రభుత్వమువారు అంగీకరించుటలేదనియు, కావున ఈ ప్రభుత్వవర్గముతో సంప్రదింపులు జరుప వీలులేదనియు మాల్టావుగారు ప్రత్యుత్తర మొసగినట్లు తెలియుచున్నది. హెలిసింకి ప్రభుత్వమును ఓడగొట్ట టెరిజోకిలో కుసినెనుగారి నాయకత్వమున స్థాపింపబడిన ప్రజా ప్రభుత్వమును ఖాయపరుప రషియా సంకల్పించుకొన్నట్లు మాల్టావుగారు తెలిపిరి.

స్వీడను జోక్యము కలుగజేసికొనునా?

స్టాకుహోం, డిసెంబరు 5:—

రషియా ఫిన్లాండు దేశముల కేర్పడిన సంఘర్షణమునందు స్వీడనుప్రభుత్వమువారు ప్రత్యక్షముగ జోక్యము కలుగజేసికొనవలయునను అభిప్రాయము స్వీడనుప్రజలలో నూటికి 70 మందికి కలదు. అన్నిపక్షములవారికి ప్రాతినిధ్య మున్నట్లు కొయిలినను మంత్రివర్గము నేర్పరచుటకై ప్రయత్నములు జరుగుచున్నవి. ఆ కొయిలినను మంత్రివర్గముకూడ ఎంతో కాలము అధికారమునందుండదనియు, బలవత్తరమగు ప్రజాభిప్రాయము ఫలితముగ యుద్ధకార్యమున ఫిన్లాండుకు సహాయపడువిధానమునుపరింపగల ప్రభుత్వవర్గము త్వరలోనే ఏర్పడగలదని ఊహింపబడుచున్నది.

స్వీడను ప్రజల సానుభూతి

స్టాకుహోం, డిసెంబరు 4:—

వందలకొలది ఫిన్లాండుప్రజలు సరిహద్దులను దాటి స్వీడను ప్రవేశించుచున్నారు. సరిహద్దులయందున్న స్వీడను అడవులలో వీరు మజిలీ చేయుచున్నారు. ఫిన్లాండు అనాథులకు సహాయము చేయుటకై స్వీడను విదేశాంగమంత్రి పాండ్లిమారుగారి భార్య అధ్యక్షతను ఒక కేంద్రసంఘము స్థాపింపబడినది. పెద్ద మొత్తములు విరాళములుగ బ్రోగుచేయబడుచున్నవి. వందలకొలదిమంది వాలంటీరులు చేరుచున్నారు. ఉమడబ్బుతో ఆయుధములను కొని ఫిన్లాండునకు పంపి సేనలలోచేరి యుద్ధముచేయ సిద్ధముగనున్నట్లు దాదాపు 1500 మంది స్వీడనుప్రజలు ఫిన్లాండు రాయబారికి తెలిపియున్నారు. ఫిన్లాండు వ్యవహారమున స్వీడను జోక్యముకలుగజేసికొనవలయునని కోరుచు స్వీడను విద్యార్థులు ఒక మహజరును స్వీడనురాజుకు పంపిరి.

రోము సానుభూతి

రోము, డిసెంబరు 4:—

నేటిదినము వందలకొలది ఇటలీ విద్యార్థులు ఫిన్లాండు రాయబారి కార్యాలయము ఎదుట సంఘముగ కూడి సోవియటుదాడిని ఖండించుచు ఫిన్లాండుకు సానుభూతి ప్రకటించిరి. ఫిన్లాండు రాయబారి ఈ సానుభూతిప్రకటనకు కృతజ్ఞతలు తెలిపిరి. రషియా రాయబారి కార్యాలయము చుట్టు పైనికులు కాపలాకాయుచున్నారు.

ఇటలీలో జర్మనిప్రతినిధి బర్లిను

ప్రయాణమగుట

రోము, డిసెంబరు 4:—

ఫిన్లాండు విషయమై ఇటలీప్రభుత్వపు అభిప్రాయములను జర్మనిప్రభుత్వమువారికి తెలుపుటకు రోమునగరమునందలి జర్మని రాయబారి హర్వాన్ మాకెన్సెనుగారు నేడు బర్లినుకు ప్రయాణమై వెళ్లిరి.

విదేశీయులు ఫిన్లాండు వదలిపోవుట

లండను, డిసెంబరు 4:—

వందలకొలది జర్మనిప్రజలతోను, 100 మంది ఇటలీప్రజలతోను రషియారాయబారి కార్యాలయమునకు చేరిన 40 మంది రషియనులతోను టోనా అను జర్మనినావ నేడు హెలిసింకిలేవుమండి ప్రయాణమయ్యెను. విదేశీయులను ఫిన్లాండునుండి ఇతర దేశములకు సంపుటకు ఆయా దేశముల రాయబారులు తగు ఏర్పాటులు గావించుచున్నారు.

బ్రిటిషుప్రజలు దాదాపు అందరు ఇప్పటికే ఫిన్లాండు వదలియున్నారు. నేడు మరికొన్ని కుటుంబములు ఆబోను ప్రయాణమైపోయినవి. వారు రేపటిదినము ఆబోనుండి స్వీడనుకు వెళ్లెదరని తెలియుచున్నది.

మంచువల్ల యుద్ధము ఆగిపోవుట

లండను, డిసెంబరు 4:—

చలి అధికమగుటచేతను మంచు అధికముగ కురియుచుండుటవల్లను యుద్ధకార్యమునకు ఆటంక మేర్పడినదని హెలిసింకినుండి వచ్చిన వార్తల వల్ల తెలియుచున్నది. ఉత్తరమున మాత్రము ఉభయ సేనలకు సంఘర్షణము జరిగినది. ఇతర రంగములందు ఎట్టి సంఘర్షణము జరుగలేదు.

ఫిన్లాండు ప్రతిఘటనము

ఫిన్లాండు సైనికులు గొప్ప ధైర్యసాహసములను ప్రకటించు చు అనేక స్థలములయందు రషియా దాడిని ప్రతిఘటించుచున్నారని వివిధ రంగములనుండి వచ్చిన వార్తలవల్ల స్పష్టమగుచున్నది. ఈ విషయమును రషియా సైనికాధికారులుకూడ అంగీకరించుచున్నారు. కరెలియను ఇస్తుమస్ వద్దను లతోగ సరస్సు ప్రాంత్యమునను, రషియాసేనల దాడిని ఫిన్లాండువారు అరికట్టగలిగిరి. ఈ ప్రాంతములందు సరియైనరోడ్లు లేనందున రషియావారు ఆయుధ సామగ్రిని సరకులను తీసికొనుపోవుట కష్టతరమగు కార్యమగుచున్నది.

హెలిసింకి నగరము

హెలిసింకి, డిసెంబరు 4:—

ప్రభుత్వవర్గము ఇంకను హెలిసింకి నగరమునందేయున్నది. ఆకాశమంతయు మేఘములతో నిండి దట్టముగ మంచుకురియుచుండుటను హెలిసింకి ప్రజలు చూచి స్టాలినువిమానములు ఈ మంచులో రాజాలవని పెద్ద నిట్టూర్పు విడిచిరి. కాని మంచు కురియుట తగ్గి ఎండ రాగానే రషియా విమానములు ప్రత్యక్షమగునను విషయము వీరిమదులు లేదు. అయినను మంచు వెనక లాలోచించు కొనుటకు పరస్పరపు ఏర్పాటులు నుగిసుకొనుట ఇంతమాత్రము వ్యవధి కలిగినందులకు ఫిన్లాండు ప్రజలు సంతసించుచున్నారు.

వైమానికదాడులయందు మరణించినవారు

లండను, డిసెంబరు 4:—

రషియా వైమానికులు ఫిన్లాండు పై జరిపిన దాడుల యందు సుమారు 74 సరు మరణించిరనియు 248 మందికి గాయములు తగిలెననియు ఒక అధికార ప్రకటన గావింపబడినది. విమానములనుండి తుపాకి గుండ్లు ప్రేల్చుట వల్ల 38 మంది మరణించిరి.

240 మందికి గాయములుతగిలినవి. ఈ వైమానిక దాడులయందుసామాన్యప్రజలే మరణించిరనియు ఒక సైనికకేంద్రముకూడ ఎదిరింపబడలేదనియు ఫిన్లాండుఅధికారులు ప్రకటించుచున్నారు.

యుద్ధక్రమము

మాస్కో, డిశంబరు 4:—

లెనిన్‌గ్రాడు పైనికాధికారులు ఈ క్రిందిప్రకటన గావించుచున్నారు:—

మురమాన్సుకుజిల్లాలో రష్యాసేనలు ఫిన్లాండు సేనలను ఓడించి నన్నంటిశత్రువు చుచున్నవి. పెట్సమో రేవుప్రాంతము ఫిన్లాండువారు వెదజల్లిన మందుగుండులను రషియాయుద్ధనావలు తీసివేయుచున్నవి. ఉత్తరబోలి, కెరలియను, ఇస్తుమస్ ప్రాంత్యములందు రషియాసేనలు సరిహద్దులనుండి దాదాపు 35 మైళ్లు ముందుకునడచినవి. లతోగ సరస్సు సమీపమునున్న సాల్మినగరము రష్యాసేనల స్వాధీనమైనది. పెట్సమో ప్రాంతమునకు మరికొన్ని రషియాపైనికదళములు పంపబడినవి.

ఫిన్లాండుఅధికారుల కథనము

హెలిసింకి, డిసెంబరు 4:—

యుద్ధపరిస్థితులు ఫిన్లాండునకు అనుకూలముగ పరిణమించుచున్నవని ఫిన్లాండు అధికారులు తెలుపుచున్నారు. లతోగసరస్సు ప్రాంతమున మంచు అధికముగ కురియుచుండుటవల్ల రషియాసేనలు ముందుకు నడువజాలకున్నవి. ఈసారి ఫిన్లాండు ప్రజలకు సహజమైనదనుటచే వారికెట్టి అసౌకర్యము కలుగలేదు. విమానములనుండి పారషూటులలో రషియాసేనలను ఉత్తర ఫిన్లాండునకు చేర్చ రషియావారు ప్రయత్నించిరి గాని ఈ ప్రయత్నములు వ్యర్థమైనవి. పారదూట్రులను ఫిన్లాండువారు ధ్వంసమొనర్చిరి. కేలమను దిగిన రషియా పైనికులను ఫిన్లాండు పైనికులు నంటనే ఖైదు చేయుచున్నారు. పెట్సమోప్రాంతమున కూడ రష్యాసేనలు యథాస్థానమున నిలచియున్నవి. లతోగసరస్సువద్ద మంచువల్ల పెక్కుమంది రష్యాపైనికులు మరణించిరని తెలియుచున్నది. కెరలియను ఇస్తుమస్‌లో 31 వేలమంది ఫిన్లాండుపైనికులు దాదాపు రెండింతలుండు రష్యా పైనికులను ఎదిరించి పోరాడుచున్నారు. రష్యాసేనల సంఖ్య అధికముగ నున్నను ఫిన్లాండుపైనికులు ధైర్యసాహసములతో పోరి ఎదిరించుచున్నారు. పదివేలమంది ఫిన్లాండుపైనికులు సాల్మిజార్వి ప్రాంతమునకు పంపబడిరి.

సాల్మిజార్వినికిలుగనులు

హెలిసింకి, డిసెంబరు 4:—

సాల్మిజార్వి ప్రాంతమునందలి నికిలుగనులు శత్రువులపరము కాకుండ ఫిన్లాండువారే తగులబెట్టి ధ్వంసమొనర్చిరని ఈ ప్రాంతములనుండి వచ్చినవారు చెప్పుచున్నారు.

రష్యా యుద్ధనావకు దెబ్బ తగులలేదు

టాలిను, డిసెంబరు 4:—

పాంగో ప్రాంతమున కిరావు అను రష్యా యుద్ధనావను ఫిన్లాండు పేరంగుండ్ల దెబ్బతగిలినదని ప్రకటింపబడిన వార్త నిరాధారమైనదని తెలియుచున్నది.

బ్రిటిషు మరఫిరంగులు



బ్రిటిషు సముద్రతీరమున మరఫిరంగులను సాధనచేసిచూచుట.

సమితిసంఘసమావేశము

జరుపుట అనవసరము

మాల్టావుగారి బ్రాడ్‌కాస్టు ప్రకటన

11, 15 ఆర్టికలుల వివరణము

లండను, డిసెంబరు 5:—

సమితిసంఘమును సమావేశపరచుట కార్యదర్శి మాల్టావుగారు గావించినప్రకటనకు ప్రత్యుత్తరముగ మాల్టావుగారు బ్రాడ్‌కాస్టు ద్వారా ఈ క్రింది ప్రకటన గావించిరి:—

సమితి నిర్మాణము 11-వ ఆర్టికలు ననుసరించి సమితిసంఘమును సమావేశపరచుట కేవలము అనవసరమని రషియా ప్రభుత్వమువారి అభిప్రాయమై యున్నది. ఫిన్లాండుతో రషియావారు యుద్ధమునకు గడంగలేదు. యుద్ధము జరుపునట్లు ఫిన్లాండు ప్రజలను బెదరించలేదు. సమితి సమావేశమును జరుపవలయునని సమితి సంఘమునకు విన్నపము పంపినవర్గమువారు నిజముగ ఫిన్లాండుప్రజల ప్రతినిధులు గారు. ఈ ప్రభుత్వవర్గమును రషియా అంగీకరించుటలేదు. ఫిన్లాండులో ఏర్పడిన ప్రజాప్రభుత్వముతో రషియా ప్రభుత్వమువారు పరస్పరము ప్రయోజనము గావించుకొనుటకు ఒక ఒడంబడిక చేసికొనియున్నారు. ఫిన్లాండుకు రషియాకు నీర్వహించిన తగాదాల విషయమున ఈ ప్రభుత్వవర్గముతోనే రషియా ప్రభుత్వమువారు సంప్రదింపులు జరిపెదరు. ఈ కారణములవల్ల ఈవిషయమై జరుగు సమితిసంఘపు అసెంబ్లీ సమావేశములందు రషియా ప్రభుత్వమువారు పాల్గొనరు.

బెల్జియం అధ్యక్షత వహించును

జెనీవా, డిసెంబరు 4:—

డిసెంబరు 9 వ తేదిని జరుగు సమితిసంఘసమావేశమునకు బెల్జియంప్రతినిధి అధ్యక్షత వహించునని తెలియుచున్నది.

ఆర్జెంటైను విదేశాంగమంత్రిసందేశము

బునోసారిస్, డిసెంబరు 4:—

సోవియటుప్రభుత్వమువారు ఫిన్లాండుపై దౌర్జన్యము సలిపినందున రషియాను సమితిసభ్యత్వము నుండి తొలగింపవచ్చునని ఆర్జెంటైను ప్రభుత్వము వారి అభిప్రాయమై యున్నట్లు ఆర్జెంటైను విదేశాంగమంత్రి సమితికార్యదర్శికి ఒక తంతివార్త పంపిరి.

11, 15 ఆర్టికలుల వివరణము

సమితి నిర్మాణము 11, 15 ఆర్టికలు లనుసరించి సమితిసంఘము అసెంబ్లి సమావేశములు జరుపవలయునని ఫిన్లాండు ప్రభుత్వమువారు సమితి కార్యదర్శికి ఒకవిన్నపము పంపిరి. ఈ ఆర్టికలలు సంగ్రహముగ ఈదిగువ వివరింపబడినవి:—

11 వ ఆర్టికలు

యుద్ధము, యుద్ధమునకు దారితూపు పరిస్థితులు, సమితికి సంబంధించిన విషయము అని ఇంగు మూలముగ ప్రకటింపబడినది. ఇట్టి పరిస్థితులలో శాంతిని సంరక్షించుటకై సమితివారు ఉచితమగు చర్య తీసికొనెదరు. ఇట్టిపరిస్థితు లేర్పడినప్పుడు ఏ ఒక్క సభ్యరాజ్యము కోరినను సమితికార్యదర్శి వెంటనే సంఘసమావేశము జరుపవలెను. అంతర్జాతీయ శాంతిని భంగపరుచునట్టి విషయ పరిస్థితు లేర్పడినప్పుడు, ఆ విషయమును సమితి సంఘమునకు ఎరుకపరుచుహక్కు ప్రతి సభ్యుని కలదు.

15 వ ఆర్టికలు

సభ్యరాజ్యములలో ఇరువురకు తగాదా ఏర్పడినప్పుడు ఈ తగాదా విషయమై పూర్తి వివరములను ఏ పక్షమువారైనను సమితికార్యదర్శికి పంపవచ్చును. ఈ విధమున ఒక సభ్యరాజ్యము తగాదావిషయమై విజ్ఞప్తి పంపిన సమితిసంఘము వెంటనే సమావేశమై విచారణ జరిపెదరు. ఈ తగాదాను పోస్కుమను విధమున పరిష్కరింప సమితిసంఘమువారు ప్రయత్నించెదరు. ఉభయపక్షములు ఈ పరిష్కారము సమ్మతించిన, పరిష్కారము అమలుజరుపబడును.

ఇట్టి పరిష్కారముకుదరనిచో తగాదా వివరములు పరిష్కారసూచనలను సమితివారు ప్రకటించెదరు.

ఈ పరిష్కారసూచనలు సమితి సంఘసమావేశమున చర్చకుతేబడును. తగాదాపడిన రాజ్యముల ప్రతినిధులు తప్ప ఇతరరాజ్యముల ప్రతినిధులందరు ఈ పరిష్కారసూచనలను ఏకగ్రీవముగ ఆమోదించిన, ఈ పరిష్కారమును అంగీకరించు రాజ్యముతో సమితి సభ్యు లెవ్వరును యుద్ధమునకు గడంగకుండెదరు. ఏకగ్రీవముగ అభిప్రాయము కుదురనిచో సభ్యరాజ్యములు తమకు ఇష్టము వచ్చినరాజ్యమునకు సహాయపడవచ్చును. అవసరమైనచో సమితిసంఘమువారు ఈతగాదావిషయమున అసెంబ్లిసభికు సంపవచ్చును. అసెంబ్లి సమావేశమునకూడ పైనివివరింపబడిన కార్యక్రమమే అనుసరింపబడును

బ్రిటను ఫ్రాన్సు రషియా సంప్రదింపులు

భగ్నమగుటకు కారణము

లండను, డిసెంబరు 4:—

బ్రిటను ఫ్రాన్సు రషియా ప్రతినిధులు మాస్కోలో జరిపిన సంభాషణలు భగ్నమగుటకు ప్రధాన కారణము బాల్టికురాజ్యముల విషయమై రషియాసూచనలను బ్రిటను ఫ్రాన్సులు అంగీకరింపకుండుటయే యని రూఢిగ తెలియుచున్నది. బాల్టికసముద్రమునందలి ఓసెలు, డాగో, ఆలండుద్వీపములందు నావికాకేంద్రములను ఏర్పరచుటకు బాల్టికురాజ్యములు ఫిన్లాండు అంగీకరించునట్లు బ్రిటను ఫ్రాన్సులు ప్రోత్సహించవలయునని రషియా కోరెను

ఈ కోరికను బ్రిటను ఫ్రాన్సులు అంగీకరింపలేదనియు ఈ కారణమువల్ల ఈ సంభాషణలు భగ్నమైనవనియు రూఢిగ తెలియుచున్నది.

అమెరికా - జాపాను సంప్రదింపులు

టోకియో, డిసెంబరు 4:—

అమెరికను రాయబారి గ్రూగారు విదేశాంగ మంత్రి నొమురాగారితో నేడు 100 నిముషములు సంప్రదించిరి. అమెరికా - జాపాను సంబంధము గూర్చి ఉభయులకు మేలుగానుండు విషయములు గూర్చి సానుకూలంగా చర్చించిరని తెలియుచున్నది.

పర్యవసానాజిజ్ఞ సౌకర్యముల ఒడంబడిక యీ సంవత్సరాంతో ముగియనున్నది. కావున దాని పునరుద్ధరించుకొనుటగూర్చి వీరు చర్చించిరనియు తూర్పు ఆసియాయందు క్రొత్తవిధానము చీనాలోని అమెరికా బాధ్యతులకు లోటు కలిగించునని నొమురాగారు బోధపరచిరనియు, నిచి నిచి షింబాం పత్రిక దెల్పుచున్నది. (రూటరు)

జర్మనీ - ఇటలీ సంప్రదింపులు

లండను, డిసెంబరు 4:—

డాలీ లేగారు, జర్మను కార్మిక నాయకుడు ఇటలీ ప్రభుత్వంవారు ఆహ్వానింప రోమునగరమునకు పోయెను. కొన్నిరోజులచట నుండును.

రోమునగరమునందున్న జర్మను రాయబారి నేడు బెర్లిను పోయెను. (రూటరు)

హార్గ్నలు ఉపెపు మరణం

టోకియో, డిశంబరు 4:—

చీనా విరుదును కవియు (పూర్వం యుద్ధనాయకుడును) అను హార్గ్నలు ఉపెపుగారు చనిపోయిరి. (రూటరు)

పశ్చిమరంగం

—(*)—

జార్జిరాజు స్వయంగా చూడబోవుట

సర్ జాను సైమనుగారి హెచ్చరిక

లండను, డిశంబరు 4:—

తమ సైన్యములను చూచుటకై రాజుగారు ఫ్రాంసు చేరిరని అధికారరీత్యా ప్రకటించబడెను.

నేడు మధ్యాహ్నము ఒక బ్రిటిషు డిస్ట్రాయరు (యుద్ధనౌక)నుండి రాజుగారు ఫ్రాంసులో దిగిరి. సెలవులో ఇంగ్లాండునందున్న వారి తమ్ముడు గ్లౌసెస్టరుడ్యూకుగూడ రాజుగారి వెంటవచ్చెను.

తుపానుగాలిలో ఇంగ్లీషుచానెలు దాటుట

ఫ్రాంసు రేవునందు రాజుగారు దిగినపుడు ఎట్టి ఆడంబరోత్సవము లేకుండెను. నల్లుగు ఫ్రెంచి స్త్రీలు తప్ప జనులసంపు లేకుండెను. వారు చేరుమార్గమున నీమిచు స్వాగత మొసంగిరి.

జైకపుంటగోర్టుగారు రాజుగారికి స్వాగత మొసంగి మోటారులో జనరలు హెడు క్వార్టర్సు శిబిరమునకు నొంపోయిరి.

రాజుగారు యుద్ధరంగమున కాల్బలములను, విమాన దళములను చూచుటకు ఏర్పాటు చేయబడెను

ప్రస్తుతము ఫ్రాంసులో చాల చలిగా నున్నది. ఇంగ్లీషు చానలును రాజుగారు దాటినపుడు చాల గాలిమూర ముండెను. రాజుగారు నాకానళాధికారి దుస్తులు ధరించి, ప్రయాణము పొడుగునా స్టీమరు పైన కనబడుచునే ఒడ్డున నిలచిరి.

కొన్ని సమయములందు కెరటములు స్టీమరు పైభాగమున పడుచుండెను. వెంటనున్న యుద్ధనౌకలు చేరువవచ్చి కెరటముల బాధలేకుండ చేయుచుండెడివి.

ఫ్రాంసు యుద్ధనౌకలును, విమానములును ఫ్రాంసు తీరమునందు ఎదురుగా వచ్చి సన్మానించినవి. రాజుగారిపెంటమంత్రి ప్రభువుగారుగూడ వచ్చిరి. వారిసంచారమునందు రాజుగారి నంటియుండురు. (రూటరు)

పారిసు, డిసెంబరు 4:—

పశ్చిమరంగమున చెప్పదగ్గ విశేషమేమి లేదని ప్రకటింపబడెను.

అక్కడక్కడ ఉభయపక్ష సేనలు గుపాకులు పేల్చుకొన్నవి. (రూటరు)

సర్ సైమనుగారి ఉపన్యాసము

ఉభయులంకలసి జయింతుము

ప్యారిస్, డిసెంబరు 4:—

సర్ జాను సైమనుగారు నేడు యిచటికి వచ్చిరి. లేనాడుగారితో లండనులో జరిపిన సంభాషణలు కొనసాగించుటకు వచ్చిరి. సైమనుగారు రేడియో ఉపన్యాసమునందు యిట్లు దెలిపిరి.

"ఈ యుద్ధంలో మనం చేయుచున్న త్యాగం వృథాకాదని మేము నమ్ముచున్నాము. యుద్ధరోపునకుగల ముప్పుతొలగింపగా తొలగిపోవును. మా సైన్యంలో మేలిమిసరకపుడీ మీమాగినాటు శిబిరశ్రేణిలెంత మీసైనికులతో చేరియున్నారు. కాని వేలకొలదియున్న యీసైన్యము ముందుగ సంపబడిన తొలిజట్టే యింకను అధికంగా సంపబడును. జర్మనీనుండి ఉత్తరమున స్కాట్లండు తీరమువరకు బ్రిటను ఫ్రాన్సు వైమానికులు చేయుచున్న పనులు, మనదళములు శత్రుదళములకన్న మిన్నయనిరూపు చేయుచున్నవి.

"మనసుధీయులుమకలని యుద్ధంలో జయము గాంచును, యూరోపులో శాంతిస్వేచ్ఛనొరకు పాటుపడుచున్న దేశములన్నింటికి జయకీర్తిని కూడ అవకాశమిత్తును, అని సర్. సైమనుగారు ముగించిరి. (రూటరు)

12½ లక్షల బ్రిటిషుసైన్యం

లండను, డిశంబరు 4:—

బ్రిటిషు కార్మికశాఖామంత్రి బ్రౌనుగారు రేడియో ఉపన్యాసమునందు, యిప్పుడు ఇంగ్లాండులో 12½ లక్షల సైనికులు ఆయుధసహితులై తయారుగానున్నారని దెలిపిరి. ఇక్కడ పని జనుకపడలేదు. యువకులు తమ విధి చేరక్షేత్రపుట ఆతురత గన్పరచుచున్నందున మా పని సులభమగుచున్నది. సైనికులు వడివడిగా చేర్చుకొనబడుచున్నారు. 1914 లోకన్న యిప్పుడు అధికంగా చురుకుగా పని జరుగుచున్నది. ఆయుధము, మందుగుండు తయారుచేయు కార్మికజనము కూడ గత యుద్ధప్రారంభమునందుకంటె ఎక్కువగనే యున్నారు."

25 లక్షలమంది 1914 లో కన్న యెక్కువగా యిప్పుడు ఆయుధములు తయారుచేయుటయందు నిమగ్నులై యున్నారు జర్మనీయుద్ధం ప్రారంభమునుటకు కొన్ని సంవత్సరముల నుండి నిరుద్యోగులను యుద్ధపామగ్రి తయారుచేయుటకు వినియోగించి, యుద్ధమయమునందుండవలసిన మితివ్యయవిధానము అనుసరించుచున్నది. కాని యుద్ధమువలన జర్మనీ నిరుద్యోగసమస్య పూర్తిగ పరిష్కరింపబడలేదు. బ్రిటనులో నిరుద్యోగసంఖ్యలు సరిగా నిరంగా తయారుచేసినవి. అని బ్రౌనుగారు దెలిపిరి. (రూటరు

నౌకా విధ్వంసములు

నిన్నను ఐదు

జర్మను 1, బ్రిటిషు 3, స్వీడను 1

గతవారం 12

బ్రిటిషువారివి 6 ఇతరులవి 6

జర్మనునౌక తమగని తగిలి మునుగుట

లండను, డిశంబరు 4:—

నేరోక జర్మను కాపలానౌక నేడు ఒక మందుగని తగిలి లాంగిలాండుదీవి దక్షిణమున మునిగిపోయెను. అందున్న 50 మందిలో యిరువురు మాత్రము యిప్పటికి రక్షింపబడిరి. జర్మనీవారు వేసిన మందుగనులు తగిలి మునిగిపోయిన జర్మను నౌకలలోయిది వాల్గనని.

"డారికుస్టారు"

లండను, డిశంబరు 4:—

"డారికుస్టారు" అను జర్మనీ స్టీమరుచే ఎదుర్కొనబడి మునిగినట్లు వార్తవచ్చినదని అడ్మిరాలిటీవారు ప్రకటించిరి.

"డారికుస్టారు" అను సౌతు అట్లాంటికు స్టీమరు ఆస్ట్రేలియా న్యూజిలాండులనుండి ఇంగ్లాండు వచ్చుచుండగా "అడ్మిరలువాంటీరు"చే ముంచబడినదని తెలియుచున్నది. అది 10,000 టన్నుల ప్రమాణం గలది. 70 మంది నావికులు కలరు. ప్రయాణికులు ఉన్నారో లేరోగాని, ఆర్గురికి స్థానంగలదు.

"హాంస్టర్లీ"

"హాంస్టర్లీ"యను స్టీమరు నార్వేకు సముద్రతీరమున నేడు మునిగిపోయెను. ఒక లస్కరు కనబడలేదు. తక్కిన 22 నావికులు రక్షింపబడిరి.

"ఎస్కిడాను"

"ఎస్కిడాను" అను 3829 టన్నులస్టీమరు మందుగని తగిలి మునిగిపోయెను. స్కాట్లండుతీరమువేపుకు అందలి 29 సరు నావికులు చేరిరి.

"రుడోల్ఫు"

స్వీడను బొర్గస్టీమరు హార్టిలి ప్రాలు నుండి మాంట్రియోల్ పోవుచు, ఇంగ్లాండు తీరమునందు మందు గనితగిలి మునిగిపోయినది. నావికులు పడవలలోపున నావికులందరు సురక్షితులై బయటపడిపోయిరి.

గతవారపులెక్క

2/12 తేదితో అంతమయ్యేవారమునందు ఆరు బ్రిటిషుస్టీమరులు మొత్తం 23,282 టన్నులవి మునిగిపోయినవి. తటస్థరాజ్యములవారివి ఆరు స్టీమరులు 30,932 టన్నులవి మునిగిపోయినవి.

నవంబరులో సెప్టెంబరులోమునిగిన నౌకలలో 1/3 భాగం టన్నులమునిగెను. అనగా మందుగనులను తొలగించుకార్యము చాలబాగుగ జరుగుచున్నదన్నమాట. జర్మనులు క్రొత్తగనులను వేయజాలనున్నారు. నీటిలోవిమానములు నీటిలో ఆకస్మికశక్తిగలగనులను నాటినపుడు వానిని నాశనంచేయుటకు రహస్యసాధనము కనుగొనుట ఉపయోగింపబడుచున్నది. మంచిసలితము చేసూరుచున్నది.

జలాంతర్గాముల నాశనంచేయుట

శత్రువుల జలాంతర్గాములు నన్ని నాశనము చేయుబడినవో సరిగా చెప్పుట కష్టము కాని చాలవఱకు ముంచబడుచున్నవి. జర్మనీ క్రొత్త నాటిని అంతవఱకు నిర్మింపలేకున్నది.

144 జలాంతర్గాములైనవి

శత్రుజలాంతర్గాములు నాలుకులు 144 సరు బ్రిటనులో భయిరుచేయబడినవి ప్రకటించబడెను. 33 జర్మను పర్యటకనౌకలు (171,390 టన్నులు) మునగగొట్టబడినవి.

పర్యటకనౌకలు మునుగుటవలన 410 మంది బ్రిటిషువారు మరణించిరి.

నల్లరు జర్మనులు తమజలాంతర్గాములపాలి నుండ్లచేతనే చనిపోయిరి.

శత్రుజలాంతర్గాము భయినీలు 144 ఉన్నంతమాత్రమున వారి నీటి అడుగునపోవు స్టీమరులు ఎన్ని మునిగినపోయినవో సరిగా చెప్పలేదని రూటరు వారు కావిచేయుచు ప్రాయనున్నారు. జలాంతర్గాములు మునుగవు దుస్థితి నావికులు ప్రమాదకరమైనవి. జలాంతర్గాములలో పని చేయువారికి ఏడేండ్లు శిక్షణ యుండవలెను. జర్మనీ యుద్ధము ప్రారంభించుటకు పక్షము దినములు ముందుగనే జలాంతర్గాములను పలుతావులం దుంచెను. వాటిలో చాల ముంచబడినవి. మిగిలినవి కదల లేకుండ బంధించబడినవి. సులభముగా ముంచివేయబడగల స్థితిలో నుంచబడినవి. క్రొత్త జలాంతర్గాములలో చేర్చబడుచున్న నావికులు అనుభవము లేని పిన్నవయస్కులు.

నవంబరు 26 వ తేదినుండి డిశంబరు 2 వ తేదీ వరకు లేస్సనదిలో ప్రవేశించిన నౌకలలో 99% వంతు సురక్షితముగా చేరినవి. (రూటరు)

బ్రిటిషు నిరుద్యోగులు

లండను, డిశంబరు 4:—

యుద్ధసమయమున్నప్పటికి నిరుద్యోగులసంఖ్య నవంబరు 18 తేదిన 1293,000 అని దేనను. అనగా అక్టోబరు 16 కన్న 28000 తక్కువ. నిరుటితో పోల్చిచూచిన 425,000 తక్కువ. బొగ్గుగనులు, ప్రత్తి వ్యాపారము, ఇంజినీరింగు, గృహనిర్మాణము, సుంకాలయందు పనివారు ఎక్కువ చేర్చుకొనబడుచున్నారు. (రూటరు)

కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ-నిర్మాణ విధానము

శ్రీ ప్రకాశంపంతులుగారి పరిశీలన

నిర్మాణ కార్యక్రమావశ్యకత

చెన్నపురి, డిసెంబరు 4:—

కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ ఏర్పడటానికి చట్టప్రకారము ఏవిధాన మవలంబింపబడవలెనో భారతదేశపరిస్థితు లెంతవరకు అందులకనుకూలించునో, హిందూ ముస్లింసమస్యాపరిష్కార మే తీరున జరుగదగునో ఈ మొదలైనవిషయములన్నిటిని గురించి శ్రీ టి. ప్రకాశంపంతులుగారు భావగర్భితమైన చక్కనియుపన్యాసమును నిన్న సాయంత్రం పౌరసభ్యులు మధ్యలో కావించిరి.

శ్రీ చింజవరాపు రంగారావుగారు ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారిని ఉపన్యసించ వలసిందిగా కోరుచు పంపులుగారు ఆంధ్రదేశానికి సహజమయిన నాయకులనిన్నీ వారినాయకత్వంక్రింద ఆంధ్రత్వంబిజృంభించి దేశమునుద్ధరి తోడ్పడగలదని ఆశించిరి.

దేశమునకు రాజ్యాంగాన్ని నిర్మించే సంస్థ కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ. ఈరాజ్యాంగవిధానంక్రింద చట్ట నిర్మాణ సభలు ఏర్పడవచ్చును. కాని కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ చట్టనిర్మాణ సభలవంటిది మాత్రం కాదు. ప్రజలను పాలించే ప్రభుత్వాలికిన్నీ, పరిపాలింపబడే ప్రజలకున్నూ, మధ్య సంఘర్షణ లేర్పడినప్పుడు పాలితప్రజలలోనే ఒకరొకరి మధ్య అంతఃకలహము లేర్పడినప్పుడు అమలులోనుండు పరిపాలనా విధానము ప్రజల సమ్మతి పొందజాలనప్పుడు కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీని సమావేశపరచవలసిన అవసరం కలుగుతుంది. లోగడ కొలది వారములలో మన దేశానికి నిన్నీ, బ్రిటిషు ప్రభుత్వానికిన్నీ రాజ్యాంగ విధానాన్ని గురించి దేశసారములు అనేకంగా జరుగుతున్నవి. అనేక దశలు దశాంతరాలు ఏర్పడినవి. మనదేశ మనది ఒక విచిత్రదేశం. మనదేశపరిస్థితులు కూడ్డా చాలా విచిత్రమైనవే. ఇతర దేశాలకు మనకు చాలా భేదం వున్నది. కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీలు ఏర్పడుచున్నయీయర దేశాలకు మనదేశానికి ఏవిధమైన పోలికా లేదు. ఇతర దేశాలలో ప్రజలవలనించిన ఉద్యమములూ మన స్వాతంత్ర్యసమరములో మన పాలనించిన పద్ధతులకు చాలా భేదమున్నది. గత 20 సం॥ లుగ మన స్వాతంత్ర్యపోరాటం అపూర్వం పౌరసంగానే జరుగుచున్నది.

ఘోర సంగ్రామాలు, శీఘ్రతర విప్లవాలు జరిగిన మిమ్మట లక్షలాది ప్రజల ధన, మన, ప్రాణములకు వినాశన మేర్పడిన అనంతరం, దేశానికి స్వాతంత్ర్యము సంస్థాపింపబడిన పరిస్థితుల్లో కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీలద్వారా రాజ్యాంగ నిర్ణయం జరగటం చరిత్ర ప్రసిద్ధం. మన దేశంలో సుమారు 32 సంవత్సరాలు కాంగ్రెసు తీర్మానాల ద్వారానూ, విజ్ఞప్తుల ద్వారానూ చట్టబద్ధమైన ఆందోళనను కొనసాగించింది. కాని, గత 20 సంవత్సరాలలో సంపూర్ణ దౌర్జన్యరాహిత్య సిద్ధాంతంపైన శాసనోల్లంఘనాది సాధనాలద్వారా స్వాతంత్ర్యోద్యమం నిర్వహింపబడింది. 1921-22 లో వేల్సు యువరాజు ఈదేశానికి వచ్చినప్పుడు, బహిష్కారంతో ఆ వుద్యమం ప్రారంభమైంది. లక్షల కొలది స్త్రీపురుషులు జెలశాలలకు వెళ్లారు. నాయకులంతా నిర్బంధింపబడ్డారు. బ్రిటిషు వారికి భారతీయులకు సంధిఏర్పడి కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ సమావేశపరచబడవలసిన తరుణమది. హిందూముహమ్మదీయమైత్రి సుస్థిరముగా స్థాపితమైయున్న సమయ మది. కాని భారత స్వాతంత్ర్యవిరోధులు ఈ హిందూముహమ్మదీయ మైత్రిని భంగపరుపవలెను. అప్పటికి ఉద్యమం నిలిపివేయబడినప్పటికినీ ప్రజల స్వాతంత్ర్యేచ్ఛ ప్రజలనిరోధకశక్తి ఏమాత్రంలేదు. మళ్లీ 1930 సం॥లో గాంధిమహాత్ముడు దండిప్రస్థానంతో ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించినంతనే దేశమంతా జాగృతమవుచరించింది. జైళ్లన్నీ దేశభక్తులతో నిండిపోయినవి. కొందరు యువకులు ప్రాణాలంకోల్పోయిరి. అపేక్షలు విఫలాంగమైనవి. గాంధీ-ఇర్విన్‌సంధితో ఈ యుద్యమం విరమింపబడుచుండగా అనంతరం కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీద్వారా రాజ్యాంగవిధానం ఏర్పరుచబడవలసిన్నది. కాని, నాందు తేలులు సమావేశపరచటానికి పరిస్థితులన్నీ తారుమారైనవి. 1932 లో తిరిగి ఉద్యమం ప్రారంభమైంది.

అటులేరునాత కాంగ్రెసు విధానం కొంత మారింది. భారతస్వాతంత్ర్యవిరోధులకు చట్ట సభలలో తాటియరాదని కాంగ్రెసు నిశ్చయించి, శాసనసభలకు అభ్యర్థులను నిలిపెను ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసుకు మెజారిటీలు లభించినవి. 2 సం॥ల మూడు మాసములు కాంగ్రెసు మంత్రివర్గములు అధికారంలో వుండి అక్టోబరు 30 నేదిని రాజీనామాలు పెట్టి వలుపలికి వచ్చెను. నాటినుండి బ్రిటిషు ప్రభుత్వంతో రాయబారాలు నడుస్తూనే వున్నవి.

ప్రస్తుత పరిస్థితుల్లో కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీప్రయత్నం ఫలించలేదని గాంధిమహాత్ముడు నొక్కి చెప్పతున్నాడు. ఈ అసెంబ్లీని సమావేశపరిచే విధానం ఏమిటి? కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంవారు చాలా మెలుకువతో అతి జాగరూకతతో ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నారు. బ్రిటిషువారికిన్నీ, భారతీయులకున్ను ఏవిధమైనవిధి లేనిచో ఈ కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీని సమావేశపరచుట ఎలాగో? ఇదిచాలా ముఖ్యమైన ప్రశ్న. ఇతర దేశాలలో మాదిరిగా మనకు బ్రిటిషువారికి యుద్ధంజరిగి, సంధిఏర్పడిందా? 1921 సం॥నుంచి బ్రిటిషువారికిన్నీ మనకున్నూ సంగ్రామం జరుగుతూనే వున్నది. నెపోలియన్ యుద్ధంలాగా ఈయుద్ధం ఎడతెగనియుద్ధం కాకపోవచ్చు ఈ 20 సంవత్సరాలల్లో మధ్య మధ్య విరామాలుండవచ్చు. కాని, అవి తాత్కాలిక్కవిరమణములే. స్వాతంత్ర్యతృష్ణ చల్లారనేలేదు. స్వాతంత్ర్యప్రయత్నం ముగియనేలేదు. బ్రిటిషువారితోగా నిరోధించినను, ఎన్నెన్ని నిర్బంధశాసనాలు అమలులో పెట్టినను ప్రజలు స్వతంత్రం కోసం పరస్పరమూ కోల్పోటానికి సంసిద్ధంగానే వున్నారు. కాంగ్రెసువారు మంత్రిపదవుల నాక్రమించిన 27 మాసముల కాలంలో కూడ బ్రిటిషు ప్రభుత్వంతో స్వతంత్రపోరాటం విరమింపబడలేదు. కాంగ్రెసువారు అధికారం చేలాయించి, సుఖించనుదానికే అభిలాషతో మంత్రిపదవులను అంగీకరించలేదు. యుద్ధసైనికులవలెనే మంత్రిపదవులను నిర్వహించారు. పరిపాలనాపదవులను బట్టి కొన్ని సందర్భాలలో నిర్బంధచర్యలుగ ఆక్షేపింపబడిన పనులు కొన్ని చేయవలసివచ్చినప్పటికినీ, మొత్తంమీద కాంగ్రెసు మంత్రులు తమ ధర్మమును సక్రమంగా నెరవేర్చారనే చెప్పవలెను. ప్రభుత్వంలోవుండే మంత్రులు అనేకమైన చట్టసంబంధమైన సమస్యలపైన పోరాటం సాగించారనే విషయం ముందుముందుగానే విషయప్రపంచానికి తెలియగలదు. కాంగ్రెసు మంత్రివర్గాలు 8 రాష్ట్రాలలో ఉపసంహరింపబడినవి అనిన బ్రిటిషు ప్రభుత్వంపైన పరోక్ష నిరాకరణం ప్రయోగింపబడినట్లేనని కాంగ్రెసు వర్కింగు కమిటీవారు ప్రకటించిరి. గవర్నరులు, వారి సలహాదారులు ప్రస్తుత ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నారు. వారి ననవలసిన పనిలేదు. వారు పైకులవంటివారు ఏవాజైతే మంత్రులు రాజీనామాలు పెట్టారో అనాడే సివిలియన్ ఉద్యోగులంతా యేకీభవించి అధికారం చెలాయించ మొదలిడినారు. ఆ విధంగానే ప్రజా ప్రతినిధులైన మంత్రులును తదితరులును లోకీభవించి సైనికులవలె ముందు నడువవలెను. కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీని సమావేశపరచవలెనని కోరటంచేత కాంగ్రెసువారికి మిలితాద తత్వం ఏర్పడిందనిగాని, శాసనోల్లంఘనాది తీవ్రతర కార్యక్రమాన్ని కాంగ్రెసువారు విరమించారనిగాని ఎవ్వరును తలంచనక్కరలేదు.

కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా లిచ్చిన అనంతరం కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ సమావేశపరచటం ఎలాగు అనే విషయంలో కాంగ్రెసు నాయకులు నైతం తీవ్రంగా ఆలోచిస్తున్నారు. బారిస్టరు అను నొక గ్రంథకర్త కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీని గురించి ఈవిధంగా వ్రాశారు. భారతదేశానికి తోడ్పడే తలంపుతోటే ఆయన కొన్ని సూచనలను చేశారు. కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ సమావేశపరచటానికి ముందు కొన్ని మరతులు పూర్తికావలసియుండునని బారిస్టరుగారు వ్రాసిరి.

(1) కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీని సమావేశపరుపగలందులకుగాను భారత ప్రతినిధులతో సంప్రదింపులు జరుపవలసినదిగా బ్రిటిషు ప్రభుత్వము రాజప్రతినిధికి ఉత్తరువొసంగవలెను. ఇండియా కార్యదర్శి రాజప్రతినిధికి అలాంటి ఉత్తరువును ఒసంగినాడని నేనమకొను. హోరు, జట్లాండు ప్రభువుల ప్రకటనలను చూచినతరువాత ఆవిధమైనదేమీ కనకాశపేలేదు.

(2) అన్ని రాష్ట్రాలలోను ఎన్నికలు జరుపగలందులకుగాను రాష్ట్ర ప్రభుత్వాలు లేక, రాష్ట్రములలోని అసెంబ్లీ సభ్యులవారు ప్రత్యేక సంఘములను ఎన్నుకొనవలెను కాని, వివిధ రాష్ట్రములలోని మంత్రివర్గములు ఉపసంహరింపబడినవి. రాష్ట్రప్రభుత్వము లమలులో లేనేలేవు.

(3) యుక్తవయస్కులను వారందరికిని వోటింగు అధికారమేర్పరచి, ఎన్నికలుజరుపుట.

(4) ఎన్నికలే రాష్ట్ర ప్రభుత్వములద్వారా నిర్వహింపబడవలెను.

(5) రాష్ట్రీయ రాజ్యాంగ నిర్మాణసంఘము ఏర్పరుపబడవలెను. ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పైన ఈ సంఘములన్నియు కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీకి ప్రతినిధులు నెన్నుకొనవలెను.

(6) పై సూత్రాల నంగీకరించినపక్షమున అజేయపద్ధతిపైన సంస్థానాధీశులనుకూడ ఇందు చేర్చుకొనుట.

(7) కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీద్వారా రాజ్యాంగ ప్రణాళికఏర్పడి, అమలులోనికివచ్చే పర్యంతం రాష్ట్రప్రభుత్వాలే సంపూర్ణబాధ్యతాయుత ప్రభుత్వాలుగా వ్యవహరించవలెను. కాన్‌స్టిట్యూయంటుఅసెంబ్లియందు 600 మంది సభ్యులుండవలెను.

కాంగ్రెసు ప్రభుత్వాలు అమలులోవున్నట్లే భావించి వారన్నవారుగా సైమూదవలనుచేసి యుండిరి. కాని కాంగ్రెసు ప్రభుత్వాలు అమలులో లేనప్పుడు మధ్యాంతరసీమిత్రి?

సాధారణంగా ఇతర దేశాల్లో ఇలాంటి పరిస్థితులలో అవలంబించే మార్గాలేమనగా, (1) సాధారణమైన అసెంబ్లీ ద్వారానే (కొన్ని ప్రత్యేకనిబంధనలతో) (2) ప్రజాభిప్రాయమును బట్టి (3) ఫెడరల్ రాజ్యాంగ మండలి ప్రభుత్వములలో అధిక సంఖ్యాక ప్రభుత్వముల ఆమోదము ననుసరించి (4) లేక ప్రత్యేక సంప్రదాయము ద్వారా గాని.

ఈ నాలుగు పద్ధతులలో మన కనుకూలించునదెవ్వి?

మన శాసనసభలు సజీవముగానే వున్నవి. రద్దు చేయబడ లేదు. కాని, వీనికి కొన్ని అంతర్ధాన లవసరము. ప్రజాభిప్రాయమును బట్టి (రెఫరెండము) కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ ఏర్పాటు చేయటము కూడా సాధ్యమే. మనకు ఫెడరేషనే లేదు. కావున ఫెడరలు ప్రభుత్వాల మాటే లేదు. అందు చేత ప్రజాభిప్రాయమును తెలిసి కొనిగాని, లేక ప్రత్యేక మనకన్వెన్షన్ ద్వారా గాని అయ్యది జరుగవలెను.

1921 సం॥ సహాయనిరాకరణం తదనానాలుగైదేండ్లకు నేషనల్ కన్వెన్షన్ జరిగెను. బెసెంటుగారు ఇండియా కామన్ వెలువిల్లుకు కామన్సుసభలో ప్రవేశపెట్టెనను. కాని, కాంగ్రెసువారు ఆమె అభిప్రాయములతో శిక్షితం చేయ పోవుటంజేసి అది సాంతంగా కొనసాగలేదు. దేశబంధుదాసు ఒకరాజ్యాంగప్రతిపాదకను తయారుచేసెను. కాని అదికూడ కొనసాగలేదు. కాంగ్రెసు-ముస్లింలీగువారు రుధిరములూ ఒడంబడిక చేసుకొన్నచో, బ్రిటిషువారు భారతస్వాతంత్ర్యాన్ని గురించి వాగ్దానం చేసెదమనిరి. కావున భారతదేశానికి బ్రిటిషువారికి మధ్యసంధి ఏర్పడినట్లు భావించి కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ ఏర్పాటున నువ్వమింపవచ్చును. యుక్తవయస్కులందరకు వోటింగు అధికారముతో కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీనిఏర్పరచి, సమస్యను పరిష్కరించటానికి రాజీనామాగారి, ముస్లింలీగుకు ఏవిధమైన ఆక్షేపణయు నుండరాదు. ఉభయసంఘములకు ఒడంబడిక కుదిరివచ్చినట్లయితే అది బ్రిటిషు పార్లమెంటుచే నామోదింపబడవలెను.

ఈ సమస్యాపరిష్కారం తోబాటు మన గ్రామములను పునరుద్ధరించవలెను. ప్రతిగ్రామము, ప్రతిపౌరా, ప్రతితాలూకా, ప్రతిజిల్లాయున్ను స్వయంపమృద్ధంగావుండవలెను. అందుకు ప్రజలందరు, కాంగ్రెసు ప్రతినిధులందరున్నూ నిర్మాణ కార్యక్రమంపైన తమదృష్టిని కేంద్రీకరించవలెను. దీనితో హిందూ ముస్లింసమస్యకూడ పరిష్కారం కాగలదు. మనకు రాజ్యాంగవిధానం ఏర్పడినంత మాత్రాన ప్రయోజనంలేదు. ప్రజలు స్వయం సహాయంపైన ఆధారపడి గ్రామములు స్వయం సమృద్ధి కలిగివుండినచోనేగాని ఈ ప్రజాస్వామ్యములవలనకూడ ప్రయోజనంలేదు. హోరు ఇండోచైనాలోకియా, ఆస్ట్రేలియా కెనడాలైనదేశాలే ఇందుకు నిదర్శనం అనిరి.

వందనములతో సభ ముగిసెను.

జర్మనీ యేర్పాటులు గట్టిచేయుట

బ్రిటనుకు దిగ్బంధన

అన్ని దేశాల స్టీమరులను ముంచదలచుట

లండను, డిసెంబరు 4:—

ఇంగ్లాండు చుట్టు ముట్టడిని దిట్టపరచుటకు జర్మనీ మరికొంత నిస్తీర్ణము నిషేధస్థలముగ ప్రకటించుటకు నిశ్చయించినట్లు బెర్లిను లో వదంతు లున్నవని స్వీడిషు పత్రిక బెర్లిను విలేకరి తెల్పుచున్నాడు.

ఆ విస్తీర్ణములో ప్రవేశించు ఏదేశపు స్టీమరులైనా సరే హెచ్చరిక చెబుకకుండా ముంచివేయబడును. (గూబరు)

చీనాకు విమానంటపా

రంగూనునుండి క్రొత్తమార్గం

రంగూను, డిసెంబరు 5:—

చీనాలో 13 రాష్ట్రములకు విమానంటపా సరాసరి యిక్కడనుండి పంపుటకు సర్వీసు ఏర్పాటు చేయబడినదని నేడు ప్రకటింపబడుటచే చీనా-ఇండియాలు చక్కరయినవి. వారానికి రెండుసారులు రంగూనునుండి హాంకాంగు, మానోయిమీదుగా ఇంపీరియలు ఎయిరువేసు వారు టపాతీసుకొని పోవుదురు. అవున్నబరువు గల లేఖకు 0-15-0 అణాలవిళ్లలు అధికంగా అంటించవలెను. (అ. ప్రె)

సంపూర్ణ స్వాతంత్ర్యమా!

లండను 'టైమ్సు' ఆదుర్దా

డొమినియనుస్టేటసు యేర్పడే మార్గముల సూచన

కాంగ్రెసు డిమాండు పరిశీలన

లండను, డిసెంబరు 5:—

భారతదేశం విషయంలో బ్రిటిషు యుద్ధాశయములను ప్రకటించవలెనని కాంగ్రెసు కోరినప్పుడు వారి యుద్దేశము లెటువంటివో వివరించుచు లండను టైమ్సు భారతీయ విలేఖరి పంపినవ్యాసము పై ఆ పత్రిక ప్రధాన వ్యాసమును యిట్లు వ్రాయుచున్నది:—

కాంగ్రెసుకోరికల అసామాన్య సారాంశములతో గూడుకొని యున్నది. ఈ దేశంలోను, భారతదేశంలో గూడా వామపక్షంవారు ప్రోత్సహించే అంశాలకన్న యెక్కువ విషయాలందులో ఉన్నవి. ఈ వామపక్షంవారు భారత భావిరాజ్యాంగం మాట మాట్లాడేటప్పుడు దానిని ఆచరణలో పెట్టటానికి అడ్డుగా కొన్ని కష్టములున్నవనే మాటను యేమాత్రం లక్ష్యపెట్టడంలేదు. అందుచేత భారతపరిస్థితులు చక్కబడుటలేదు. వాటిని పోగొట్టుటకు కొంత ప్రయత్నంచేయక తప్పదు. అట్లా చేసినప్పుడు భారతదేశంలో అన్నిపక్షములవారు యీ దేశంలోని ప్రజలతో గలసి యుద్ధనిజయానికి పాటుపడగలరు.

కాంగ్రెసు నాజీజమును ఖండించుచున్నది. గాంధిజీ బ్రిటను ప్రాంతుల యెడల తన సానుభూతి మానవ కారుణ్య కారణముల చేత యేర్పడ్డదని, చెప్పినప్పుడు వారు భారతదేశంలో సామాన్యంగా ప్రజాభిప్రాయాన్నే ప్రకటించుచున్నారు. అయినప్పటికి దురదృష్టవశాత్తు భారతదేశంలో ఉన్న అతివాదవర్గమంతా కలసి బ్రిటిషు ప్రభుత్వం వెంటనే భారత భావిరాజ్యాంగ పరమార్థాన్ని గురించి ప్రకటన చేయవలెనని పట్టుపట్టటంనేటి గాంధిజీ వైఖరికిగల అంతర్జాతీయ ప్రాముఖ్యం తగ్గిపోయినది. భారత రాజ్యాంగపరిణామము డొమినియనుస్టేటసు అని అధికారులు స్పష్టముగా నెంతకాలము క్రిందనో ప్రకటించిరి. ఈ మధ్యనే ఆ విషయమును పైప్రాయి స్పష్టముచేసినప్పటికి కాంగ్రెసు తృప్తిపడలేదు. బ్రిటిషు అధికారులు మత కారణములనేక కష్టము లున్నవనులలో అసలు సారాంశములను కలవరపరచి భారతరాజ్యాంగాభివృద్ధినీ కారణముల నొకసారుగాచెట్టి సాగనిచ్చుటలేదని గట్టిగా చెప్పనారంభించిరి. నిజంగా యిట్లాగట్టిగా చెప్పటంతోనే కలవర మేర్పడినది. డొమినియనుస్టేటసు ప్రజలపై కర్షింపబడగినది కాదనన్ని, పరిస్థితులలో నది దానంతట నదియే యేర్పడునని రాజ్యాంగ వేత్త లంగీకరించెదరు. భారతదేశమునగల రాజకీయపక్షము లన్నియును యేవిధమైన రాజ్యాంగము కావలెనని అంగీకరించినపుడు వెంటనే డొమినియనుస్టేటసు వచ్చితీరును. అందులో కష్టమేమీలేదు. అప్పుడు బ్రిటిషు ప్రభుత్వము ఆకోరికను తిరస్కరించుటకు గాని, ప్రతిఘటించుటకుగాని కోరదు, అట్టి అధికారమునగలిగియుండదు.

కెనడాలో, దక్షిణాఫ్రికాలో అల్ప సంఖ్యాకు లున్నప్పటికిన్ని డొమినియనుస్టేటసు యివ్వటానికి ఆటంకము కలుగలేదని చేసే వాదము నిజమైనదే. కాని ఆ దేశాలలోని అల్ప సంఖ్యాకులు తమ రాజ్యాంగముతో సంతృప్తి చెంది కాని క్రింద పనిజేయుటకు ఒప్పుకొనిరి. భారత దేశములోని అల్ప సంఖ్యాక జాతులవారు యిక్కడుండు యే రాజ్యాంగము క్రింద ఉండ నోరెదనో అందుకు వలయు పరిస్థితు లేర్పడేటట్లు చేయవలెను. కొంచెం ఆలోచించినట్లయితే బ్రిటిషుప్రభుత్వ విధానంతో అప్పుడే నిర్దుష్టమైన ఫలితములు గలిగినవి. ఇప్పుడు కాంగ్రెసు వర్కింగుకమిటీ మంత్రులను పైటికి రమ్మన్నప్పటికి, యెనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రులు రాజీనామాలనిచ్చెను. దానితోనే మత విద్వేషము లెక్కువయ్యెను. అధికసంఖ్యా నిర్ణయంప్రకారం రాజ్యాంగనిర్మాణం జరిగితే యికముందు మతభేదాలు లేకుండాపోవునని కాంగ్రెసు నాయకులు అనుకొనుట కేవలం అసందర్భంగా ఉన్నది.

ముందు మతములన్ని అంగీకరించి తరువాత సంస్థానాధీశులు గూడా అంగీకరించిన యెడల దానివీద ఆధారపడే రాజ్యాంగాభివృద్ధిసూచనలు బ్రిటిషు పార్లమెంటులో సుళువుగా నంగీకరింపబడును. బ్రిటిషు కామనువెల్తులో భారతదేశము సంపూర్ణస్థితిని పొందుటకు బ్రిటిషు ప్రజాభిప్రాయబలముతో పార్లమెంటుగూడ తోడ్పడును గాన అందు కెట్టిఅభ్యంతరమును ఉండదు. (గూటరు)

రష్యాను సమితినుండి వెడలగొట్టవలెను

సమితి కార్యదర్శికి ఉరుగ్వే సందేశము

మాంటెవీడియో, డిసెంబరు 5:—

రష్యాను సమితిసభ్యత్వమునుండి తీసివేయవలయునని, అట్లు జరుగనిచో ఉరుగ్వే ప్రభుత్వమువారు సమితి సభ్యత్వమును మానుకొనునని యు దక్షిణ అమెరికాయందలి ఉరుగ్వే ప్రభుత్వమువారు సమితి కార్యదర్శికి ఒక సందేశము పంపిరి.

దక్షిణాఫ్రికా రాజ్యముల మంత్రులు సంప్రదింపులు

సాంటియాగో, డిసెంబరు 5:—

బొలీవియా పెరు పెరుగ్వేలా ప్రభుత్వముల రాయబారులు నేటిదినము చిలీ విదేశాంగమంత్రిని సందర్శించి ఫిజ్లాండుపై దాడి జరిపినందులకు రష్యాసంబంధమును ఆక్షేపింప లేమ ప్రభుత్వములు తీర్మానించుకొనినట్లు తెలిపిరి.

ఇంగ్లాండులోనికి ఇనుము వగైరా దిగుమతులు

లండను, డిసెంబరు 4:—

రేపటినుండి ఇనుము ఉక్కుసామానులు అనేక రకములైనవి ఇంగ్లాండుకు రేవుసుంకములు లేకుండా దిగుమతిచేయబడును. అని ఇంగ్లాండు ప్రభుత్వం ప్రకటించెను. ఇనుప దూలములు, చువ్వలు రేకులు, పట్టాలు తీగెలు, ఇనుము దుక్కలు వగైరాలు పై చెప్పిన సామానులలో చేరియున్నవి. (రూటరు)

ఆరోగ్య ప్రచారము

ఈక్రింది కార్యక్రమము ననుసరించి కార్పొరేషను ఆరోగ్యశాఖవారు ఆరోగ్యవిషయక ఉపన్యాసము లాచరింతురు.

ఉత్తర రేంజి:—రేపు 6 తేదీ సాయం. 6-30 గం. "పరిశుభ్రత" మంగపతినాయకర్ వీధి "సైఫాయిడు" కపాలేశ్వరరావు అగ్రహారం.

దక్షిణరేంజి:—బలవర్ధకము ఆహారము. దేవరాజు మొదలివీధి 34 డివిజను నీటి సప్లయి (20 వ డివిజను)

రాకపోకలు

చెన్నపురి, డిసెంబరు 5:—

ఆల్ ఇండియా రేడియో చీఫ్ ఇంజనియరు సి. డబ్ల్యు. గాయడర్ గారు నిన్న సాయంత్రము బొంబాయి నుండి వచ్చిరి.

ఎఫ్. ఎం. డోలీగారు బెజవాడ నుండి నేటి ఉదయం వచ్చిరి.

డా॥ కజిన్సుగారు నిన్న ఉదకమండలం వెళ్ళిరి.

శ్రీ సూరంటి బాబినీడుగారు నెల్లూరు నుండి నేడు మదరాసు వచ్చిరి.

రిపబ్లికన్ మంత్రిగా నుండిన శ్రీ టి ప్రకాశం పంతులుగారు ప్రస్తుతం త్యాగరాయ నగరంలో 1-వ బజులుల్లా వీధి 28 వ యింటి యందున్నారు.

గవర్నరు, సలహాదార్ల సమావేశము

2½ గం॥ ల సేపు జరుగుట

చెన్నపురి, డిసెంబరు 5:—

మద్రాసు గవర్నరుగారు, సలహాదార్లు ముగ్గురును, ప్రధాన కార్యదర్శి స్ట్రాథీగారును సెక్రెటేరియట్‌లో నేడు 11 గం॥ లకు సమావేశమై రెండున్నర గంటలసేపు సంభాషణల సలిపిరి.

అగ్నిప్రమాదంలో 12 లక్షలు నష్టం

బొంబాయి, డిసెంబరు 5:—

ప్రీయరురోడునందు ఒక గిడ్డంగి కాలిపోవుటచే 12 లక్షలు నష్టమవచ్చెను. వస్త్రములు ధాన్యం కాలిపోయినవి. 12 ఫైరుయింజనులు ఏడుగంటలసేపు పనిచేసి మంటలార్చినవి. బొంబాయిలో ఇంత పెద్ద అగ్నిప్రమాదం యిదివరకెన్నడు జరుగలేదు. (అ. ప్రె.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, డిసెంబరు 5:—

బొంబాయి ప్రత్తి మార్కెటులో నేటి మధ్యాహ్నము 2.40 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్-మే 1940	288	0 0
ఉప్రా	డిసం-జనవరి 1940	250	0 0
,,	మార్చి	253	0-
బెంగాలు	డిసం-జనవరి 1940	203	0 0
,,	మార్చి	206	0-

(అ. ప్రె.)

కోడూరు చండాదారుల కొకమనవి

మా ఆంధ్ర దైనికపత్రిక, సచిత్ర వారపత్రిక, మరి భారతిమాసపత్రికలను పైస్థలమున వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మా తిరుపతి న్యూస్ వెండరుగారగు యస్. అబ్దుల్ అజీజ్ గారినే పైస్థలమునకు మా న్యూస్ వెండరుగ 1-12-39 తేదీ మొదలు నియమించినారమని తెలియగోరెదము.

మేనేజరు.

మద్రాసుకు క్రొత్తషెరీఫ్

జి. ఎ. బాంబ్రిడ్జిగారు నియమింపబడుట

చెన్నపురి, డిసెంబరు 5:—

చెన్నపురికి 1940 సంవత్సరమునకు. బిన్నీ కంపెనీ మేనేజింగుడైరెక్టరగు జి. ఎ. బాంబ్రిడ్జిగారు క్రొత్తషెరీఫ్‌గా నియమింపబడిరి. ఇంతవరకు మాసానేజ్ గారు షెరీఫ్‌గ నుండిరి.

ఉద్యోగ నియామకములు

చెన్నపురి, డిసెంబరు 5:—

పి. వి. బాలకృష్ణ అయ్యరుగారు సెలవుమీద రాగానే మాహెర్ ఐ. సి. ఎస్. గారి స్థానే టిన్నెవెల్లిజిల్లా సెషన్సుజడ్జిగా నియమింపబడిరి.

పోలీసు డెప్యూటీ కమిషనరు

చెన్నపురి, డిసెంబరు 5:—

కె. పి. జనార్దనరావుగారు సెలవుపై వెళ్లుచున్నందున వారిస్థానే కైంబ్రాంచి డెప్టి పోలీసు కమిషనరుగ నియమింపబడిన టి. ఎస్. సంజీవపిళ్లగారు నేడు చార్జి గైకొనిరి.

ఉదయశంకరుని రాక

ఉదయశంకరుడు, తన నటబృందంతో నేడు సెంసుపూరు ఎక్సుప్రెసులో మద్రాసుకు వచ్చెను స్టేషనువద్ద పలువురు మిత్రులు, కళాభిమానులు వారికి స్వాగతమొసంగిరి. రేపుమాత్రి 9-30 గంటలకు మొదటి ప్రదర్శనము ఎలిఫిన్‌స్టన్‌లో జరుగును.

క్రొత్త అస్సాం మంత్రులు

ప్రమాణ స్వీకారము

షిల్లాంగ్, డిసెంబరు 5:—

నేడు మధ్యాహ్నం 12-30 గం॥ లకు, ఈ క్రింది అస్సాంరాష్ట్ర నూతన మంత్రివర్గ సభ్యులు అస్సాం గవర్నరుగారిఎదుట రాజభక్తి ప్రమాణమును గైకొనిరి. ఖాన్‌బహదూర్ సయ్యదుర్ రహమాన్, మౌల్వీఅబ్దుల్ గూతీస్ చౌధరీమిస్ నూలిస్ జస్టిస్. ఈ మంత్రివర్గములో మనయొకరిని చేర్చుకొనవలసియున్నది. (యు. ప్రె.)

పంజాబు గవర్నరు పదవు

లాహోరు, డిశంబరు 5:—

గవర్నరుగారు నేడుదయం సుప్రభుస్వాగతం చేయుదు, పక్షి-యిగి. వీపు చెక్కుక పోయినది. రెండురోజులవరకు బయటకు రాలేరు. (అ. ప్రె)

పశువుల నిర్బంధటీకాల బిల్లు

చెన్నపురి, డిశంబరు 5:—

పశువులను గోమారివ్యాధినుండి తప్పించుటకుగాను నిర్బంధముగ టీకాలు వేయవలయునని ఒకశాసనము చేయనున్నారని కు,ఇంగుపసంబంధించినబిల్లు త్వరలోనే ప్రచురి పనున్నారని యు తెలియుచున్నది.

మహాత్ముని పర్ణశాలకు టెలిఫోను అమర్చుట

నాగపూరు, డిసంబరు 5:—

శివగానుగ్రామంలో గతమాసం తిపాలాఫీసు ఏర్పడెను. ఇప్పుడక్కడ గాంధిమహాత్ముని పర్ణశాలకు టెలిఫోను అమర్చబడినది. ప్రపంచమాసులందరు టెలిఫోనుద్వారా సంభాషించవచ్చును. (అ. ప్రె.)

విద్యార్థిపరీక్షలో గెల్చును

కర్నూలికి సుఖప్రసవము! కోల్కె లీడేర్సు రామాయణసుందర కాండకథల "ఆశోకవనము" (పూపులలో! 8 అ) గానము చేయుచుండుడు. (యు. చంద్ర కవితా కుటీరము, బ్రాడీపేట, గుంటూరు

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్

ఈ దిగువ వడ్డీ రేట్లకు ఫిక్సెడ్ డిపాజిట్లు అంగీకరించబడును.

ఒక సంవత్సరము 2½% సం॥ 1-కి

రెండు సం॥లకు 3% సం॥ 1-కి

సంవత్సరమునకు లోబడిన కాల పరిమితికి కూడ డిపాజిట్లు అంగీకరించబడును. వడ్డీరేట్ల విషయమై వ్రాసి తెలిసికొనగలరు.

శ్రేష్ఠమైన గడియారము



క్రొత్త ఫ్యాన్సీలఆకారము రు 3/8

మారని గడియారమును మంచి మూడుకాలము. రు 9/- విలువగలిగి ప్రస్తుతము మాత్రమే రు 3/8 కు మాత్రమే అమ్మబడుచున్నది. చేలకొలది మంచి ఈ గడియారమును మెచ్చుకొనిరి. 3 సం॥ల వ్యారంటీ. 3 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజీ ఉచితము.

MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane.
Calcutta 23.

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, డిసంబరు 4:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో భారతీయ కొనుగోలు ఆర్డర్లు వ్యాపారముయొక్క ముఖ్యలక్షణమై యుండెను. అన్నిచోటాల ధరలు అభివృద్ధిగాంచెను. కాని విదేశ ప్రభుత్వముల బాండ్లు కొంచెము పడిపోయెను. నాన్ స్ట్రీలు వ్యాపారము అస్థిరముగా ప్రారంభమయ్యెను.

విదేశధరలు

(యూటగు ప్రత్యేకసర్వీస్)

లండను, డిసంబరు 4

	కడపటి ధర	నేటిధర
లండను హాజరు	23-1/2	23-1/2
[illegible]	23-5/8	23-11/16
[illegible] బాన్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, డిసంబరు 4

		కడపటిధర	నేటిధర
యూనియుపత్రములు	8½%	పా 63⅞	63½
కాన్సోల్సు	2½%	పా 67⅞	67⅞
కన్వర్షనులోను	3½%	1961 92¾	93/-
యుద్ధపత్రములు	3½	1952 పా 92¾	92⅞
ఫండింగులోన్	4%	1960/90 105½	105⅞
విక్టరీ బాండ్లు	4%	పా 105½	105¼
చార్టర్డు బ్యాంకు ఐ. ఎ. అండ్ సి.		8/-	8/-
ఈస్టరన్ బ్యాంకు		పా 4/-	4/-
హాంగ్ కాంగ్ ష్యాంగేబ్యాంకు		పా 83/-	81½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా		పా 29/-	28½

లండను మారకము

లండను, డిసంబరు 4

		కడపటిధర	నేటిధర
కంతిమీద			
లండను- న్యూయార్కు		4.02/4.04	4.02/4.04
లండను - ప్యారిసుకు		176/177	176/177
,, బెర్లినుకు		—	—
,, మాడ్రిడ్		38.50	38.50
,, మాంట్రియల్		4.43/4.47	4.43/4.47
,, ఆమ్స్టర్డామ్		7.52/7.58	7.52/7.58
బ్రుస్సెల్సుకు		24.15/24.40	24.15/24.40
,, మిలాన్		76.75	76.75
,, బరకాకు		17.80/17.95	17.80/17.95
,, బొంబాయి (బా)		1/6.31/32	1/6.31/32
బొంబాయి (బి)		1/6-1/32	1/6-1/32

Unofficial Sellers

(రూటరు) లండను, డిసంబరు 4

తోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
కేరుసెనగ టన్ను 1-కి		
పా	14-10-0 డిసంబరు	14-10-0
	Quoted	Quoted
	14-10-0 జనవరి	14-10-0
	Quoted	Quoted

న్యూయార్కుదూది

న్యూయార్కు, డిసంబరు 4

		కడపటిధర	నేటిధర
డిసంబరు		10.09	10.12
జనవరి	1940	10.04	10.08
మార్చి	,,	9.84	9.87
నాణ్యతరకము మార్చి		10.28	10.31

అపసెనగానె

లండను, డిసంబరు 4

	కడపటిధర	నేటిధర
కొట్టుతీసినది లండన్-సూండ్రెడ్ సైటు		
అపసెనగానె	36/6	36/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, డిసంబరు 4

టన్ను, తోరణం	కడపటి	నేటిధర
చెప్పసీడు ట	17-5-0 నవం-డిసం	17-5-0
	Quoted	Quoted
అనుదపుగింజలు బొంబాయి టన్ను		
	19-1-0 నవం-డిసం	22-0-0
	నామకము	నామకము
ప్రత్తిగింజలు		
ఈజిప్టునల్లనివి	7-2-6 నవం-డిసం	7-7-6
	నిశ్రేతలు	నిశ్రేతలు

కలకత్తా పేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, డిసంబరు 4:—

వారమరంభ నిలకడగా నుండి వ్యాపారము కొంత బాగా జరిగెను. గోనె ధరలు ఎక్కువతో నుండి చేరకు బాగా జరిగెను. దూదిధరలు మార్పు లేకుండెను. నేతకు వ్యాపారము మరుగుగా నుండెను. నిల్వమరులందు స్థిరత్వ లేదివు యిప్పుడు చలలు ఎక్కువగా నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలకడతో నుండెను.

హిందూమహాసభాధ్యక్షుని యెన్నిక

కలకత్తా, డిశంబరు 4:—

16 రాష్ట్రాలలోను 13 రాష్ట్రాలలో హిందూ మహాసభలవారు అధ్యక్షపదవికి మల్లి వి. డి. సావర్కరుగారి పేరునే సూచించారు. రేపు సన్మానసంఘసభ జరుగుతుంది. అప్పుడు సావర్కరుగారినే అధ్యక్షునిగా యెన్నుకుంటారు. ఈ సంవత్సరం హిందూమహాసభ వార్షికసమావేశం కలకత్తాలో జరుగుతుంది. (అ. ప్రె.)

బొంబయిషేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసంబరు 4.—

స్టాక్ ఎక్స్ఛేంజ్ వ్యాపారము మొదట మందముగా ప్రారంభమై, తరువాత కొనుగోలు ఎక్కువైనందున ధరలు హెచ్చెను. స్టీల్సు టెక్సుటైల్సు షేలు పెరిగెను. బ్యాంకులు షేలు పూర్సు షేలు కూడా హెచ్చెను. 3½% జి. పి. నిలుకడతో నుండెను.

మారకము

లండన్ బ్యాంకర్లు (తయారు)		పి 1/5-31/32
డిమాండు డ్రాఫ్టులు		పి 1/5-31/32
న్యూయార్కు టి. టి.		1/6-7/32
నిలుకడ		383

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 3%

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, డిసంబరు 4:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ (ఏప్రిల్-మే 1940) ప్రత్తిధర రు లతోను ప్రారంభమైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

బ్రోచ్	ఏప్రిల్-మే (1940)	298-0-0
ఉమ్రా	డిసం-జనవరి 1940	261-8-0
,,	మార్చి ,,	264-0-0
బెంగాల్	డిసం-జనవరి 1940	212-0-0
,,	మార్చి	214-8-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	301-0-0
,,	అత్యల్పధర	291-0-0

వేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 5 —

తోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి	
,, క్రొత్తది మెషిన్	32-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పాండుచ్చేరి	
అండు కడలూరు	
కడప, పొద్దుటూరు రెడి	73-8-0
ఎక్సుపూరు రెడి రు.	73-8-0
వెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలంబో	95-0-0
నువ్వులనూనె (తిళ్ళ పౌనులు తూకం గల డబ్బా సరంగల్ రకము)	7-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	100-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, డిసంబరు 5.

చక్కెర (2 పౌండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
స్వదేశి కృష్ణట్ పంచదార	
జావా రెడి	40 8 9
ప్యారిస్ "యస్" షుగర్ బస్తా	40-4 9
మాండేయా ఇండియన్ షుగర్	40-8-9
రిఫైండు (బిటిష్ చక్కెర	40-8 9

బొంబాయిపంటలు

బొంబాయి, డిసంబరు 4:—

[illegible]	(జన)	రూ. 4 12-0
[illegible]	(మా)	9 13 0
[illegible]	(ఫిబ్ర)	47 11 6
		నామకము

(అ. ప్రె.)

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, డిసంబరు 5:—

పవరను 1-కి (టోకుధర)	26 14 0
పవరను 1-కి (చిల్లరధర)	26-14 6
మింటుబార్ గోల్డుపుల్లలు 1-కి (రెడి)	41-14 0
,, ,, (వా)	42-2 6
గోల్డుమూసాలు 1-కి	41-6 0
సీసపంచి తూము 100-కి (రెడి)	65 8 0
[illegible] (వాయిదా)	65-4-0
[illegible]	0 10 6

చెన్నరాజధానిలోని రేవులు

1938-39 సం॥ పరిపాలనానివేదిక విమర్శ

మదరాసు రాజధానిలో గల రేవులు గత నాలుగేండ్లలో ఏ విధముగ పరిపాలింపబడ్డ విషయము యీ దిగువ తెలుపబడిన వివరముల మూలమున విదితమగుచున్నది. పెద్దరేవు లను విశాఖపట్నం, కొచ్చిను, మదరాసు రేవులు కేంద్రప్రభుత్వము పాలనముక్రింద మార్చివేయబడినందున వాటికి సంబంధించిన విషయములందు చేరలేదు. ఈ రేవులలో జరిగిన ఎగుమతి దిగుమతులు, రాకపోకలు సలిపిన ప్రయాణికుల వివరములు యీ క్రింది సంఖ్యల మూలమున తెలియుచున్నది.

రేవులకు వచ్చిన స్టీమర్లు కోట్లలో సముద్ర రవాణా (A)

వ్యాపార మొత్తము

సం.	లక్షలలో టన్నుల బరువు		ఎగుమతులు	దిగుమతులు	ప్రయాణికుల రాకపోకలసంఖ్య	లక్షలలో రేవు సుంకములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1935-36	14406	70.87	8.73	12.93	379820	5.24
1936-37	13129	69.90	8.42	17.92	367512	4.58
1937-38	13457	66.62	9.52	15.55	430548	4.12
1938-39	13321	62.72	7.90	17.32	405284½	4.28

సంఖ్యలు సహజమైనకొద్దిహెచ్చులే సూచించుచున్నవి. రేవుసుంకములరేటు తక్కువైనప్పటికిని రేవుసుంకముల ఆదాయము కొంత అభివృద్ధి అయ్యెను. ఎక్కువ టన్నులబరువుస్టీమర్లు రేవులకు వచ్చుటే యిందుకు కారణము. పెద్దరేవులను విశాఖపట్నం, కొచ్చిను రేవుల ఆరోగ్యకాపరిపాలనా బాధ్యత 1938 ఏప్రిలు 1 వ తేదీని కేంద్రప్రభుత్వమునకు మార్చబడెను. కాని చిన్న రేవులలో యీ కార్యము నిర్వహించుటకు రాష్ట్రీయప్రభుత్వము కేంద్రప్రభుత్వమువారి ఏజెంటుగా నియమింపబడినది. రేవుల వాణిజ్యశాఖ వ్యవహారముల పాలనాధికారము కూడా 1939 ఏప్రిలు 17 తేదీనుండి కేంద్రప్రభుత్వమునకు మార్చబడి మెర్కంటైలు మెరైను డిపార్టుమెంటు ప్రధాన ఉద్యోగికి ఒప్పగింపబడెను. అందువలన రాజధానిలోని చిన్నరేవుల వ్యవహారములు చూచుకొనుటకై ప్రత్యేక రాష్ట్రీయపోర్టు ఆఫీసరు 1939 జూను 27 వ తేదీనుండి నియమింపబడెను.

మద్రాసు రేడియో

(6-12-1939)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీటరులు 30.35 మీటర్లు) ఉదయం: 7-30గం. నుండి 9-0 గం. వరకు వార్తలు, సంగీతం.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ టి. యస్. గోపాలకృష్ణయ్యరు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. (ఫిడేలు వాద్యం) 1-45గం. శ్రీటి.ఎస్.గోపాలకృష్ణయ్యరు (గాత్రం) 2-0 గం. హైస్కూలు విద్యావిషయిక ప్రసారము. 4-0 గం. బడిపిల్లల విద్యావిషయిక ప్రసారము. 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం., కర్నాటక అర్చెస్ట్రా; 5-10 గం. తెలుగువార్తలు 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీమతి అలమేలు గోవిందరాజన్ (గాత్రం) 5-50 గం. మురళీవాద్యం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. తెలుగు నాటకము. 6-25 గం. శ్రీ వి. యస్. పార్థసారథి అయ్యంగారు (గోటువాద్యం) రాత్రి: 7-0 గం. వార్తాపత్రికలగూర్చి తమిళ ప్రసంగం. 7-15 గం. మార్కెటురేట్లు ప్రకటనలు. 7-20 గం. తెలుగు వార్తలు 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీ కే. వెంకట్రామయ్యర్ (గాత్రం) 8-30గం. శ్రీ వి. యస్. పార్థసారథి అయ్యంగారు (గోటువాద్యం) 9-0 గం. న్యాయవాదిగూర్చి ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లవార్తలు. 9-45 గం. నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతము 10-30 గం. కడపటివార్తలు ముగింపు.

(60 98 మీటర్లు ఉదయం: 7-30 గం. నుండి 9-0 గం. వరకు మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లోవలె. సాయం: 4-0 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లోవలె. 9-30 గం. శ్రీ కే. వెంకట్రామయ్యరు (గాత్రం) 10-15 గం. నుండి 10-30 గం. వరకు ఇంగ్లీషు నాటకం. 10-30గం. కడపటివార్తలు ముగింపు

కలకత్తా వెండి మార్కెటు

కలకత్తా, డిశంబరు 4:—

వెండి మార్కెటులో కొలదిరోజులనుండి అసామాన్యపరిస్థితులు ఏర్పడి ధరలు చాలా అస్థిరముగా నుండినందున, కలకత్తా బులియన్ అసోసియేషను కార్యవర్గమువారు నేడు సభజేసి డిసెంబరు 8-వ తేదీ వరకు 100 తులములకొత్తి కొండిరకము రూ 70-4-0 మాంగ్సన్ రకము రూ 71-0-0 కంటె ఎక్కువధరనొసగి చేరము చేయకుండుటకు తీర్మానించిరి.

బొంబాయి వెండిమార్కెటు తెరచినమీదట యీ లోపుగా తిరిగి యీ విషయమై ఆలోచించుటకు మిటి సమావేశము కావచ్చును. సభ్యు లప్పటివరకు క్రొత్తకంట్రాక్టులు చేయరాదు.

కొత్తికవాయిదా వెండి నేటి మధ్యాహ్నము 1 గంటకు రూ 70 వెల ప్రారంభమై ముగింపు సమయమున రూ 67-10-0 వెలయుండెను.

లండనులో ఆర్డర్లు అమలుజరుపబడుట

బొంబాయి, డిశంబరు 4:—

లండనునుండి వెండి ఆర్డర్లు అమలు జరుపబడే విషయమయి యేలాటి నిర్ధారణమైన వార్త రానందున, నేడు వెండి మార్కెటులో వ్యాపారంజరుగలేదు. తరువాత ఆర్డర్లన్నియు అమలు జరుపబడినట్టు తెలియవచ్చెను. కాని, వ్యాపారము జరుగుటకు వ్యవధిలేకపోయెను. నేటి వెండిధర రూ 65 (నామకము) అయియుండెను. (అ. ప్రె.)

ద॥ భా॥ బ్రహ్మసమాజం

డిసెంబరు 16 వ తేదీన సమాజంహాలులో 5 గం. మొదలు సంఘ ఎన్నికలు జరుగును.

శ్రీమన్మహాభారతకథా కాలక్షేపము

తణుకుతాలూకా కాకులయిల్లిందలపర్రు గ్రామమున సుమారు ముప్పదిరోజులనుండి శ్రీ భారతమహాకథ జయప్రదముగా జరుగుచున్నది. ప్రతిదినమును యీ గ్రామపౌరులేగాక సమీప గ్రామములనుండికూడ ప్రజలువిరివిగావిచ్చేయుట చేత సభ క్రిక్కిరిసియుండెడిది. హరిదాసుగారు తణుకుతాలూకా సిద్ధాంతం సీవారు దొంగరావిపాలెం సెట్టిపలిజయరు శ్రీయుత చిట్టూరి నాగభూషణభాగవతార్, బి॥ ఆంగ్ల విద్యయందు స్కూల్ ఫయినల్ చదివి ఆంధ్రగ్రంథానుభవము గలవారగుటచే విషయముల నతిచక్కటిక్రమముగ నుపన్యసించుచు నృత్యగానాభినయములచే ప్రేక్షకుల కెక్కుడుగా నానందింపజేసిరి.

కథాధారురోజున పురజనులెల్లరు యథోచిత సత్కారములచే శ్రీదాసుగారినితృప్తిపరచుచు, పురజనులెల్ల కేకిభరించి దాసుగారికి ఒక సువర్ణ ఘంటాకంకణము బహూకరించిరి-అని ఒకవిలేఖరి డిసంబరు 1వతేదీని వ్రాయుచున్నారు.

హాజియాత్రికుల సౌకర్యములు

బొంబాయి, డిశంబరు 2:—

హాజియాత్రికులకొరకు టర్నరు మాలిజను కంపెనీవారు రిజవాని యను స్టీమరు బొంబాయిలో బయలుదేరి కరాచిమీదుగా జెడ్డాకు డిశంబరు 9 వ తేదీలోగా బయలుదేరును.

యాత్రికులు హైదరాబాదునందు ఇండియా దేశపు నాణెములను 15% తక్కువ రిబేటుతో ఆదేశపు నాణెములకు మార్చుకొనవచ్చును. స్టీమరులో డెక్కుపై ప్రయాణంచేయువారు రూ 450 విలువ గల బంగారు సవరనులను, కాబినులో ప్రయాణం చేసేవారు రూ 1210/- విలువగల బంగారు సవరనులను వెంట తీసికొనిపోవచ్చునని ప్రభుత్వం వారు ప్రకటించిరి. (అ. ప్రె.)

నరేంద్రమండలి సభ

ఢిల్లీ, డిసంబరు 4:—

1940 మార్చినెల 11 వ తేదీని ఢిల్లీలో నరేంద్రమండలిసభ ప్రారంభమవుతుంది. (అ. ప్రె.)



ఈ దేశమునందు జనులకు నోటిదుర్గంధ మున్నదని ఋజువుచేయబడినది. తెలియకుండానే సంఘవ్యవహారమునందు బంధు, మిత్రులకు కష్టము కలిగించి మీరు నష్టపడుచున్నసంగతిని మీరు గుర్తించియున్నారా?

నోటిదుర్గంధమును మీరు పోగొట్టుకొనవచ్చును. కోల్ గేట్స్ నందు—దానిలో చేరిన నోటిని శుభ్రపరచు వస్తువులు—పండ్లసందులలోనికి పోయి దంతములను శుభ్రపరచి, నోటిదుర్గంధమును పోగొట్టి చిగుళ్లకు ఆరోగ్యమును కలిగించుచున్నది.

ట్యూబుమీదను, డబ్బామీదను కోల్ గేట్ పద్ధతి సలహాలను చదివి మీ దంతములను శుభ్రపరచుకొనుడు.

కోల్ గేట్ టూత్ పౌడరు అ 8/-
కోల్ గేట్స్ రిబ్బన్ డెంటల్ క్రీం-
రెండింతలసైజు అ. 14/-
మామూలుసైజు అ 8/-
మీడియంసైజు అ 4/-

DOUBLE SIZE As 14
REGULAR SIZE As. 8
MEDIUM SIZE As. 4



Advertise in Andhra Patrika, The Premier Telugu Daily, & increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ డిశంబరు 5 తేది మంగళవారము

ఆంధ్రపత్రికలో మీ ప్రకటనలను ప్రచురించి వ్యాపారమును వెంపొందింపుడు.

ఢిల్లీలో జాతీయ ముస్లిముల సభ

ఎస్. వి. బ్రెల్వీగారి ప్రకటన

బొంబాయి, డిసెంబరు 4:—

"ఈ నెలాఖరులోగా ఢిల్లీలో జాతీయ ముస్లిముల సభ జరుగనుందని నాకు తెలిసింది. దీనిని గురించి నేను మౌలానా అబుల్ కలాం ఆజాదుగారి నడిగితే దీనిగురించి నాతో ఎవరూ యేమీ చెప్పలేదు. మాకేమీ తెలియదు. ప్రస్తుతపరిస్థితులలో యీ సభను జరుపవలసిన ప్రయోజనం మరింత అధికం కూడా అవుతాయి. "అనే మౌలానా అబుల్ కలాం ఆజాదుగారన్నారు. దేశంలో మరి పెక్కుమంది ముస్లిం నాయకుల అభిప్రాయం కూడా యీలాగే వుంది. మౌలానా నూరుద్దీను. జెహూరీగారు యీ సభను యేర్పాటు చేశారు. "కాంగ్రెసువారు యే అల్పసంఖ్యాక సంఘంతోనూ ముస్లిమేతర ముస్లిం అల్పసంఖ్యాక సంఘంతోనూ సమానాంతరపడకూడదు. 1918 లో జరిగిన పారదాటులు యిప్పుడు నిల్లి జరగకూడదు." అని మౌలానా నూరుద్దీనుగారు ప్రకటించారు. 1916 లో జరిగిన హిందూ ముస్లిం పటంబడికలో యున్నిలోపాలు వున్నప్పటికీ 1920-22 లో అసహాయోద్యమంలో హిందువులు ముస్లిములు కలసి పనిచేసారు. దానికి 1916 పటంబడికయే ముఖ్య కారణమయింది. అప్పుడుకూడా యీరీతులో యిప్పటి లాగనే యుద్ధం జరుగుతూనే వుంది. కాంగ్రెసువారున్నూ ముస్లిం లీగువారున్నూ కూడా పూర్ణస్వరాజ్యాన్ని కోరుతున్నారు. హిందూ ముస్లిం సఖ్యతి కలిగితేగాని స్వరాజ్యం రాదు. కాబట్టి మనదేశ ప్రయోజనాలకంతకు ముఖ్యకారణం హిందూ ముస్లిం సఖ్యతను కలిగించడమే. ఇది మొట్టమొదట జరుగవలసినపని. ఇది రెండు మతాలవారికీ గౌరవప్రదంగాను, స్థిరమయినదిగాను వుండాలి. జిన్నా జవహర్ లాలుగారు ముస్లీస్వరలో నే కలిసి సంభాషిస్తారు. ఈసంభాషణలు హిందూ ముస్లిం సఖ్యతకలగడానికి తోడ్పడతాయేగాని దానిని నిరోధించవని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు జాతీయ ముస్లిముల సభను జరుపకూడదు. మౌలానా అబుల్ కలాంఆజదుగారు ముఖ్యులయిన ముస్లిం నాయకులు చాలామంది తెలుపుతున్నారు. గనుక యీసభను జరపడం మానేయ్యవలసిన పరిస్థితి వచ్చింది. మౌలానా నూరుద్దీనుగారు మొదలయిన జాతీయ ముస్లిం నాయకులను నేను కోరుతున్నాను" అని బొంబాయి క్రానికలు పత్రిక సంపాదకుడు ఎస్. వి. బ్రెల్వీగారు ప్రకటించారు. (అ. ప్రె.)

ఇర్విన్ సోదాచేయుట అరెస్టుచేయుట

ఢాకా, డిసెంబరు 4:—

బెంగాలులో నారాయణగంజి సబ్‌డివిజనులో యీనెల మొదటి తేదీని నారాయణగంజి బిహింబాదు రైతుసంఘ కార్యదర్శి డాక్టరు నుహేంద్రరాయిగారి యింటిని పోలీసువారు జిల్లాకలెక్టరు చట్టంక్రింద సోదాచేశారు. అతనిని అరెస్టుచేశారు. అతనిని రిమాండులో వుంచారు. (అ. ప్రె.)

ప్రతిచోటనూ దొరుకుతుంది.

మూడు సైజులలో దొరకును.

క్రొత్త ప్రిన్సిపాలు



డా॥ పి. వి. కృష్ణరావుగారు

మదరాసు ప్రభుత్వ దేశీయవైద్య పాఠశాల ప్రిన్సిపాలుగా, నియమింపబడిరి

సర్ స్టాఫర్డు క్రిప్సుగారి కార్యక్రమం

అలహాబాదు, డిశంబరు 4:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు యీనెల 8 వ తేదీ అలహాబాదు చేరుతారు. వీరిక్కడ రెండురోజులుంటారు. వీరు ఆనందభవనంలో బస చేస్తారు. తరువాత క్రిప్సుగారు అలహాబాదునుంచి ఢిల్లీ లాహోరు వార్ధా మొదలైన పట్టణాలకు వెళతారు. చివరకు కలకత్తా వెళతారు. యీనెల 26 వ తేదీని క్రిప్సుగారు కలకత్తా నుంచి స్టీమరులో బర్మా వెళతారు. బర్మా నుంచి చీనా వెళతారు.

క్రిప్సుగారి గౌరవార్థం ఆనందభవనంలో 9 వ తేదీని విందు జరుగనున్నది. ఆ విందుకు కాంగ్రెసువాయకులు చాలామంది వస్తారు. డాక్టరు కట్జూగారు తన గృహంలో క్రిప్సుగారి గౌరవార్థం వుపాహారాల విందు జరుపుతారు. క్రిప్సుగారు అలహాబాదుకు చేరవున్నప్పుడు ఆదివారం అయినందున కొన్ని గ్రామాలు కూడా వెళ్లి గ్రామాల స్థితిగతులను తెలుసుకుంటారు. అలహాబాదులో ప్రెసువర్కరులున్నూ, రైల్వేవర్కరులున్నూ క్రిప్సుగారికి సన్మానపత్రం యిస్తారు. ఇందుకు ఒక బహిరంగసభ జరుగనున్నది. రైతుసంఘం మొదలైన యితర సంఘాలవారు కూడా దీనిలో పాల్గొంటారు. భారతకాంగ్రెసు కార్యవర్గసభ వార్ధాలో యీనెలలోనే జరుగనున్నది. అప్పటికి క్రిప్సుగారు కూడా వార్ధాలో వుంటారని తెలుస్తున్నది. సర్ స్టాఫర్డు క్రిప్సుగారితో కలిసి జాఫరీ విలియమ్సు ఎలక్ట్రోక్యూషన్సుగార్లుకూడా వస్తున్నారు. (అ. ప్రె.)

కర్నాటక రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ

హుబ్లీ, డిసెంబరు 4:—

నిన్నటి వార్తాగుళ్లో కర్నాటక రాష్ట్రీయ కాంగ్రెసు కార్యవర్గసంఘసభ జరిగింది. కాంగ్రెసు వర్కరులు రాష్ట్రంలో అన్ని జిల్లాలలోను సంచారంచేసి కాంగ్రెసు మంత్రివర్గాల రాజీనామాలు, భారత కాంగ్రెసు కార్యసంఘంవారి తీర్మానాలు మొదలైన అన్ని విషయాలను గురించిన్నీ ప్రజలకు బాగా తెలపవలెను. 1940 మార్చి నెలాఖరులోగా కర్నాటక రాష్ట్రంలో కనీసపక్షం 50 వేల రూపాయలవరకుగల ఖద్దరు పట్టలనైనా కాంగ్రెసు వర్కరులు అమ్మవలెను. అని సభవారు తీర్మానించిరి.



ఢిల్లీలో గురునానకు జన్మదినోత్సవం శిక్కుమతస్థులు గ్రంథసాహేబును మోటారుపైనుంచి ఊరేగించుట

ఉస్మానియా కాలేజి



1. ఉస్మానియా విశ్వవిద్యాలయము ఆర్టుసు కాలేజి నూతనభవనములు.



2. కాలేజికి చెందిన విద్యార్థివసతిగృహములలో కొన్ని. వీటి గృహప్రవేశ మహోత్సవం 4 వ తేదీన జరుగును.



హామ్రు హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ దుర్వారి సూర్యనారాయణ బి. ఏ. యల్. టి. గారు ఉద్యోగమునుండి విరమించు సందర్భమున తీయబడిన ఛాయాపటము. (స్వ. వి)

అస్సాముకు ఆడమంత్రి

మరిముగ్గురు మంత్రులు

షిల్లాంగు, డిసెంబరు 4:—

అస్సాం మంత్రివర్గములో మావిస్‌డాక్‌కన్య ఉండునని తెలిసినది. ఆమెది మంత్రిగా ఉండుట అస్సాములో ఇదే ప్రథమం.

ఇదివరకు నిర్ణయించినవారు గాక, క్రొత్తగా మంత్రులుగా నిర్ణయింపబడినవారు మావిస్‌డాక్‌కన్యగాక మరియిద్దరు. ఖానుబహదూర్ సయిదూరహ్మాన్, మౌల్వీ అబ్దుల్ మాటినుచౌదరీ గార్లు. (యు. ప్రె.)

హిందూముస్లిం సామరస్యం

ఉస్మానియా విశ్వవిద్యాలయాదర్శము

నైజాంపుగారి హితవు

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు దక్కను, డిసెంబరు 4:—

ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి నూతన కళాశాలలు ప్రారంభోత్సవము జరుపుచు నైజాము గారిట్లుపన్యసించిరి:—

"ఉస్మానియా విశ్వవిద్యాలయాభివృద్ధి పరిపాలనయొక్క ముఖ్యవిశేషముగ పరిణమించినందున ఇటి కొలపు పద్ధతిని, శిల్పనైపుణి సుందుతరులవారికి బోధపడుచుట్టగా, ఈ కళాశాలాభవన నిర్మాణములు

హిందూ ముస్లిం సామరస్యము మూలముగా వృద్ధిగొనుటయు, దేశములో అందరికి తెలియునట్టియు సులభమైన ఉర్దూ భాషలో సకల శాస్త్రములను బోధించుట ఈ విశ్వవిద్యాలయము యొక్క ప్రత్యేకమైన ఘనత. పాశ్చాత్యశాస్త్రములన్నియు బోధించుటకు వీలగునట్టి విధముగా ఉర్దూభాషను ఈ విశ్వవిద్యాలయము అభివృద్ధి పరచవలిగినది.

నూతన కళాశాలయొక్క భవననిర్మాణములో హిందువుల ముస్లిముల శిల్పధోరణులు ప్రత్యక్షమగుచున్నవి. కాబట్టి హిందూ ముస్లిం సఖ్యతకు ఈ భవనము ప్రశంసనీయమగు చిహ్నము. సఖ్యభావమును హిందువులు ముస్లిములు పెంపొందించుకొనవలెను. వివిధ మతస్థులమధ్య సామరస్యము పెంపొందించుట తమ ముఖ్యకర్తవ్యముగా విశ్వవిద్యాలయాధ్యాపకులు గుర్తెరుగవలెను.

పరీక్షలలో ఉత్తీర్ణులై పట్టములు పొందుట మాత్రమే విద్యార్థుల ధర్మము కాదు. పరమత సహనము, పరస్పర స్నేహాభివృద్ధి, విశాలదృష్టి అలవరుచుకొనుట పట్టములు పొందుటకన్న ఎక్కువ ముఖ్యము. ఈ గుణములుంజకలేని కేవల గ్రంథపాండిత్యము నిరుపయోగము."

కళాశాలా నిర్మాణమునకు 20 లక్షలు పట్టినది.

మైసూరు సెటిల్‌మెంటు కాంగ్రెసు

న్యాయవాదులకు జిల్లామేజస్ట్రేటు నోటీసు పంపుట

న్యాయవాదుల జవాబు

బెంగుళూరు, డిశంబరు 4:—

ఆజ్ఞోల్లంఘనంచేసిన న్యాయవాదులు న్యాయవాదవృత్తిని కొనసాగించడానికి వీల్లేదు అని కోలారు జిల్లా మేజస్ట్రేటు స్టేటుకాంగ్రెసుకు చెందిన 9 మంది న్యాయవాదులకు నోటీసులు పంపాడు. "న్యాయవాదులు శాసనోల్లంఘనం చెయ్యడం క్షమింతగినదైనదేగాని కాదు. మైసూరు సంస్థానంలో ప్రజాపరిపాలనం యేర్పడేటందుకు ప్రయత్నించి ప్రజలస్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు భంగం కలగకుండా వుండడానికన్నీ అహింసా సిద్ధాంతానికి భంగంకలగకుండా శాంతిగా శాసనోల్లంఘనం జరపడానికి ప్రజలకు తాకుతుంది" అని స్టేటుకాంగ్రెసు అధ్యక్షుడు కోలారు జిల్లా మేజస్ట్రేటుకు వ్రాశాడు. (అ. ప్రె.)

సం॥రాష్ట్ర ప్రభుత్వంవారు పెరకుగడలధర నిర్ణయించి దాని ననుసరించి చక్కెరధర గూడా స్థిరముగ నిర్ణయించుచు యిదివరకు గావించిన ఉత్తరవులు చెల్లరాదని నిశ్చయించిరి. అనేక సంఘముల రాయబారములను, విన్నపములను ఆలకించి వాటిని అంగీకరింపజాల మనిరి. (అ. ప్రె.)



యాంత్రికేటింగ్ మౌలెలో ఆదాయపరమునకు ఎన్నటికో ప్రయత్నంచేయకు. అది చెడ్డపద్ధతి. ప్రపంచంలో ఎక్కువగా అమ్మబడే గార్గాయిల్ మోబిల్ ఆయిల్ ప్రత్యేక లియర్బ్రికేటింగ్ పద్ధతిని ఉపయోగించి ఒకటి, రెండు అణాలు ఖర్చు ఎక్కువ కావచ్చును. కాని సమ్మకముగా పని చేయుటవలన వృథాగా మనమ్మకం ఖర్చులక్రింద డబ్బును చెలవేయకుండా జేయును.

ఈ సురక్షిత మార్గ మనుకరింపుడు

క్రాంకుకేస్టేను, గియరుబాక్సును, బ్యాక్ ఆక్సిల్‌ను పూర్తిగా కాళీ జేసి, రెండవాత స్టాండర్డు వాక్యుయం పెట్రోలు దుకాణముల లోను, ఇతర నమ్మక మగు వ్యాపారస్థుల వద్దను ఉండేగి గార్గాయిల్ మోబిల్ ఆయిల్ పట్టీలలో తెలుపబడిన ప్రకారము రకంవారి నూనెలతో నింపుడు.

నమ్మి మోసపోకుడు

మోటారులు "గార్గాయిల్, మోబిల్ ఆయిల్" వలన సరకముగ నడవగలవు.



స్టాండర్డు-వాక్యుయం ఆయిల్ కం॥
(మెంబర్లు ఆఫ్ ఇండియా సభవారు)

ఆర్థరైటిసు, వాతనొప్పులు, ముక్కాల ఆయుర్వేదౌషధములు మనలయినవి.

కర్

ఇదివరకు దక్షిణ యిండియాలో "ఆంధ్ర" అను పేరుతో అమ్మబడుచున్నది.

కోల్డ్ స్టార్టింగ్ క్రూడాయిల్ ఇంజను-8 నుండి 40 హార్సు పవరు వరకు



ఈ ఇంజనులో వాష్‌పంపు, వాష్ ఆటోమైజరు, మెకానికల్ లూబ్రికేటరు, విలాయితీ స్టీలు క్రాంక్ షాఫ్టు మొదలైన పరికరములు అమర్చబడియున్నవి. నూనెఖర్చు చాల తక్కువ పట్టును. సులభముగా, సాఫీగా, చక్కగా పనిచేయును.

మాన్యుఫాక్చరర్లు:— The ORIENTAL ENGINEERING, WORKS, LTD.
Railway Road, Lahore.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras.